# PARADISE LOST
# and
# REGAINED


By

ALBERT GARDNER

Translator

NEHEMIAH GOOTAM



Copies can be had from

KAKINADA SCHOOL OF PREACHING

P. O. Box 57

KAKINADA, A.P. 533 001

# పరిచయము

పరలోకములో ప్రవేశించుటకు ప్రతివారును అత్యాసక్తి పరులై యుండవలెను. ఎవడైనను పరలోకమునకు వెళ్ళ లేక పోయినచో, అతని జీవితము వృధా యగును. ఏలయనగా పరలోకములో ప్రవేశించు నిమిత్తము మనమీ భూమిపై జీవించు చున్నాము.

ఈ గ్రంథ మందలి పాఠములు ఇండియా దేశములో అనేక పర్యాయములు బోధించితిమి. అవి వినిన వారు వానిని ముద్రించమని కోరిరి. అట్లు ముద్రించుట వలన యీ పాఠ ములు వినని అనేకులు కూడా వీనిని చదివి ప్రయోజనము పొంద వీలగును.

మానవులు పాపము చేసినది మొదలు తిరిగి పరదైసు పొందు వరకు వారి నిమిత్తమై ఉద్దేశించిన దేవుని ప్రణాళికను (Plan of God) యీ గ్రంథము చూపుచున్నది. ఇందలి పాఠములను పఠించి, నేర్చుకొని, బోధించుట జరుగునని నా నిరీక్షణయు, ప్రార్థనయునై యున్నవి. నాకు తెలిసిన దంతయు నేను ఇతరుల నుండి నేర్చుకొంటిని. నీవు నేర్చు కొని సహాయపడిన ప్రకారము యివి ఇతరులకు సహాయ

పడినచో, ఇతరులకున్న నా ఋణమును తీర్చుకొన్నట్లగును. నీవు నేర్చుకొన్నది ఇతరులకు బోధించుట మూలముగా నీ ఋణమును తీర్చుకొందువు.

"పరదైసును కోల్పోవుట – తిరిగి పొందుట" అను యీ చిన్న గ్రంథము కీడును గాక మేలును చేయునను దృఢ నిరీక్షణ, కోరికలతో మీకు అందించబడుచున్నది.

ఈ గ్రంథమును చక్కటి శైలిలో తెలుగు భాష లోనికి అనువదించిన బ్రదర్ నెహెమ్యా గూటం గారికి నా కృతజ్ఞతలు.

– రచయిత.

—o—

# అధ్యాయము 1

## సృష్టి మరియు మానవుని పతనము

## ( The Creation and Fall of Man )

దేవుని ఉనికిని గూర్చి, "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అను సరళమును, శక్తివంతమ్మునైన వివరణతో బైబిలు ప్రారంభ మాయెను. ఇక్కడ "సృజించెను" అని అనువదించిన హెబ్రీ పదము దేవునిని మాత్రమే సూచించుచున్నది. మానవుని విషయములో దానిని వినియోగించుట ఎన్నడు జరుగలేదు. అంతేకాదు, "శూన్యము" (ఏమీ లేదు) నుండి సృష్టిని చేసెనని (Make out of Nothing) కూడా యిది సూచించుచున్నది.

దేవుడు "చేసెనని" ఆదికాండము మొదటి అధ్యాయమందలి చివరి భాగములో తరుచుగా చెప్పుట కనుగొందుము. అనగా ఆయన సృజించిన సృష్టినుండి ఏదయినా ఒకదానిని తీసికొని, దానినుండే మరొక దానిని చేసెనని అర్థము. ఇదివరకే ఉండిన చెట్టునుండి వడ్రంగి బల్లను చేయును. దేవుడు చేసిన వానిని ఆదికాండము 1 : 7, 16, 25 వచనములందు గమనించుము. మొదటి వచనము నందయితే, ఆయన సృజించెను అను పదమును ఉపయోగించెను. ఆయన జలచరములను సృజించెనని ఆది 1 : 21 నందు చదువుదుము.

అయితే మానవుని సృష్టి విధానము వేరుగా ఉన్నది. దేవుడు—"మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము, వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషుని గాను వారిని సృజించెను" (ఆది 1:26, 27). భూమినుండి తీసిన మట్టినుండి దేవుడు మానవుని చేసెనని ఆది 2:7ను బట్టి మనము గమనించుదుము. ఇదివరకే ఉండిన మన్నునుండి శరీరమును చేసెను. "ఇది మన్నునుండి వచ్చినది, తిరిగి మంటికి చేరును" (ప్రసంగి 12 : 7).

అయితే మనలోని ఆత్మ భాగమును చేయుట కాదు గాని సృజించుట జరిగెను. దేవుని పోలికగా చేయబడిన మన యందు గల ఆత్మ భాగమును సృష్టించెను. దేవుడు ఆత్మగా ఉండెను. కాబట్టి దేవుడు మానవునిని ఆయనయొక్క ఆత్మ రూపము చొప్పున చేసెను. ఆది 2:3 వచనము యీ రెండు పదములను ఒకేసారి ఉపయోగించినది. "కాబట్టి దేవుడు ఆ ఏడవ దినమును ఆశీర్వదించి, పరిశుద్ధ పరచెను. ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించినట్టియు తన పనినంతటి నుండియు విశ్రమించెను". ★

3

# జన్మ పాపము

## (Original Sin)

ఆదియందు ఆదాము, హవ్వలు పాపము లేనివారుగా చేయబడిరి. వారు దేవునితో సంపూర్ణ సహవాసమును కలిగి యుండిరి. జీవవృక్షముండిన ఏదేను వనమందు వారుండిరి. ఆ వృక్షఫలమును తినిన మానవుడు నిరంతరము జీవించగలడు. వారికి దేవునితో గల సంబంధము చెడిపోవుటకు ఏమియు అవకాశము లేదు. ఏలయనగా నిజముగా వారు దేవుని పరదైసునందుండిరి.

అదే వనమునందు మంచి చెడ్డల తెలివి నిచ్చు వృక్షము కూడా ఉండెను. ఆ వృక్ష ఫలము తినకూడదని వారికి తెలుపబడెను. సాతాను హవ్వను మోస పరచినందున ఆమె దానిని తిని తన భర్త ఆదామునకు కూడ ఇచ్చెను. అతడు కూడా దానిని తినెను. అదే "జన్మ పాపము". ఆ ప్రకారము పాపము లోకము లోనికి ప్రవేశించెను. వారు ఆ ఫలము మును తినినచో చనిపోవుదురని దేవుడు వారికి తెలిపెను. వారి అతిక్రమమును బట్టి ఏదేను వనమునుండి తరిమి వేయబడిరి. మరియు వారు తిరిగి అందు ప్రవేశించకుండ కట్టుదిట్టము చేయబడెను.

వారి పాపమును బట్టి, వీరు దేవుని నుండి వేరుచేయ

బడిరి. ఆయన సన్నిధి నుండి వారు తరిమి వేయబడిరి. దేవునితో నున్న ఆ మధుర సహవాసమును పోగొట్టుకొని, వారు తమ పరదైసును కోల్పోయిరి.

వంశ పారంపర్యముగా పాపము సంక్రమించుచున్నదను ఒక ప్రఖ్యాత సిద్ధాంతము కలదు. అనగా ఒక శిశువు జన్మించినప్పుడు ఆ శిశువు ఆదాము పాపమును సంక్రమించుకొని పుట్టెనని యర్థము. అయితే, అది అనేక కారణములను బట్టి సత్యముగాదు.

**1. మన ఆత్మను మన తల్లిదండ్రులనుండి గాక దేవుని నుండి పొందుదుము.** ఆయన మన అంతరంగమందు ఆత్మను సృజించెను (జకర్యా 12 : 1). మన తల్లి, దండ్రుల నుండి భౌతికమైన పోలికలను పొందుదుము. మన తల్లి, దండ్రులనుండి శరీరములను సంక్రమించుకొందుము గాని, ఆత్మను దేవుని నుండి పొందుదుము. పాపపు ఆత్మతో మనమీ లోకములోనికి వచ్చినచో ఆ దోషము దేవుని దగును. ఏలయనగా ఆత్మను దేవుడిచ్చెను. మనము దేవుని సంతానమై యున్నామని పౌలు చెప్పెను (అ. కా. 17 : 28).

**2. పాపము సంక్రమింపబడదు.** పాప మనగా నేమో రెండు వాక్యములు మనకు చెప్పుచున్నవి. “పాపము

చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము" (యోహా 3 : 4). పాపమనగా మనము చేయునది. అది మనము జరిగించెడి క్రియయై యున్నది. దేవుడు చెప్పిన దానికి వ్యతిరేకముగా చేయుట పాపమై యున్నది. "కాబట్టి మంచి చేయనెరిగియు ఆలాగు చేయని వానికి పాపము కలుగును" (యాకోబు 4 : 17). దీనినిబట్టి కూడా పాపము మనము జరిగించెడి క్రియ అయియున్నది. మనము మేలైనది చేయనెరిగి ఆలాగు చేయకపోవుటయు మరియు దేవుని యెదుట మన బాధ్యతలను నెరవేర్చకపోవుటయు పాపమగును, ఇది ఒక క్రియఅయి యున్నది. ఏదైన ఒక క్రియను సంక్రమింపజేసికొనడం సాధ్యం కాదు.

**3. పాపఫలితములను మనము సంక్రమింపజేసికొనగలము గాని పాపదోషములను కాదు.** పాపము ఒక క్రియ అయియున్నది. దానిని లేక దాని దోషమును మనము సంక్రమించుకొనలేము. ఒక క్రియ, లేక పనియొక్క ఫలితమును మనము సంక్రమించుకొన వచ్చును. మొదటి పాపమునకు ఫలితముగా వారు ఆత్మీయముగా మరణ మొందిరి. ఆ దినమున వారు దేవుని నుండి వేరు పర్చబడిరి. (మరణము యొక్క మూలార్థము వేరగుట—ఆత్మ నుండి వేరైన శరీరము మరణము అనుభవించునని యాకోబు 2:26 చెప్పుచున్నది). ఈ మొదటి పాపము యొక్క మరొక ఫలిత

మేమనగా శారీరక మరణము, లోకమందలి ప్రతి ఒక్కరు మరణింప బద్ధులైయున్నారు (1 కొరింథి 15 : 22). మన మొదటి తల్లి, దండ్రిలు జీవవృక్షము గల ఏదేను వనము నుండి తరిమి వేయబడిరి. కావున మరణము నొందుటకు వారు నిర్దేశింపబడిరి. మనము అందువలననే మరణ మొందుదుము. ఆ దినముననే వారు శారీరక మరణ మొందలేదు. దౌర్భాగ్యము కొద్ది మనము ఏదేను వనమునకు ఆవల, జీవవృక్షమునకు దూరముగా పుట్టినందువలన చనిపోవుచున్నాము. ఆదాము పాపమువలన మనము పాపులముగా కాలేదుగాని అతని పాప ఫలితమును బట్టి శ్రమనొందుచున్నాము.

ఒకరి పాప ఫలితమును మరొకరు అనుభవించుట అసాధారణ సంగతి కాదు. త్రాగుబోతు డ్రైవరుల వలన అనేక అమాయకులు మరణించిరి. దొంగ తనములు అనేక పర్యాయములు హత్యతో ముగియును. తల్లి, దండ్రిల అవినీతి కరమైన బ్రతుకువలన కొన్ని సార్లు పిల్లలు అంగ వైకల్యముతోగాని వ్యాధితో గాని జన్మింతురు. పాపమునకు, పాప ఫలితమునకు గల భేదములను మన మెల్లప్పుడు గమనించవలెను.

ఆదాము, హవ్వలు వారి పాపదోషము వలన పతనము చెందిరి. నేడు మన పాపముల వలన మనము పతనము చెందు

చున్నాము గాని వారి పాపముల వలన కాదు! "మీ దోషములు మీకును, దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను" (యెషయా 59 : 1, 2).

## ఆత్మయొక్క విలువ (Value of the Soul)

ఆత్మకు గల విలువను ప్రజలకు బోధించుట నాకు ఎన్నడు సాధ్యపడలేదు. సర్వప్రపంచము ప్రక్కను ఆత్మను పెట్టి, దాని విలువను క్రీస్తు వివరించి ఇట్లు చెప్పెను: "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని, తన ప్రాణమును పోగొట్టుకొంటె అతని కేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా ఏమి ఇయ్యగలడు" (మత్తయి 16 : 26). ఒకడు తన ఆత్మను లోకముతోగాని అందలి ఒక భాగముతోగాని బేరము కుదుర్చుకొన్నచో అతడు బాధకరమైన బేరమును కుదుర్చుకొనెను.

ఆత్మకుగల విలువను చూడగల కొన్ని సంగతులు:

1. మనము దేవుని స్వరూపమందు చేయబడితిమి.
2. ఆత్మ నిమిత్తము దేవుడు ఏర్పాటుచేసిన గొప్ప సదుపాయములు (యోహాను 10:10).
3. పాపికి శిక్ష.
4. నీతిపరునికి గల బహుమానము.

5. ఆత్మను రక్షించుటకు చెల్లించబడిన మూల్యము.

6. ఆత్మను రక్షించుటకు సంఘమునకు గల సమస్త బాధ్యత (మార్కు 16 : 15, 16).

7. ఆత్మను నశింపజేయుటకు సాతానుడు, దుష్టులు చేయు సమస్త సంకల్పములు (1 పేతురు 5 : 8, 2 కొరింధి 11 : 13-15).

జగత్తునందు పాపము ప్రవేశింపగానే పాపి విడుదలకు దేవుని ప్రణాళిక ప్రారంభమాయెను. దేవుడు ఒక పద్ధతి ప్రకారము పని చేయును. ఆయన పనులు ప్రయోగ పూర్వకముగా ఉండవు, మరియు అసంతృప్తికరముగాను ఉండవు. మానవుడు పాపము చేసినను దేవుడు తన సృష్టి యెడల ఆయనకు గల ప్రేమను పోగొట్టుకొనడు.

చర్చించుటకు ప్రశ్నలు — అధ్యాయము 1

1. ఆదికాండము మొదటి అధ్యాయమునందు కన్పించు "సృష్టించుట", "చేయుట" అను పదములకు గల భేదములను చర్చించుము.

2. ఆదికాండము 1 : 26-27లో గల మానవుడు "సృజింపబడుట", "చేయబడుట" ఎట్లో వివరించుము.

3. "జన్మ పాపము" అను ప్రముఖ సిద్ధాంతమేమి ?

4. పాపము ఆరంభమెట్లో చర్చించుము.
5. పాపము ఏల సంక్రమింపబడదో కారణములు పేర్కొనుము.
6. పాపమునకును, పాప ఫలితమునకును గల భేదములు చర్చించుము.
7. ఆత్మ విలువైన దనుటకు కారణము నిరూపింపుము.

—o—

## అధ్యాయము 2

## దేవుడు మనతో ఎట్లు మాట్లాడును

### ( How God Speaks to us )

క్రీస్తు అనుచరులమని చెప్పుకొను వారందరు దేవుడు తమ కొరకు ఏదో ఒకరకమైన సందేశమును ఇచ్చెనని నమ్ముదురు. ఆయన చెప్పిన సందేశము, ఆ సందేశమును ఆయన ఎట్లు ఇచ్చెను, దాని గూర్చిన ఆయన భావమేమిటి అను విషయములపై మనము బహుగా విభేదింతుము. ఆయన చెప్పిన సందేశమునకు మనము లోబడవలెనా అను విషయముపై కూడా విబిన్న ధోరణులు గలవు. ఏమైతే గాని దేవుడు మాట్లాడెను. దేవుని నుండి మనకు వచ్చిన సందేశమును కనుగొనుట యీ అధ్యాయము యొక్క ఉద్దేశము.

# దేవుడు మాట్లాడెను

## ( God has Spoken )

"పూర్వ కాలమందు నానా సమయములందు, నానా విధములుగా మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాట్లాడెను" (హెబ్రీ 1 : 1, 2).

దేవుని నుండి సర్వసత్యము వచ్చును. దేవుడు మాట్లాడెను అను విశదమైన మాటను బైబిలు నమ్మువారెవరైనా అంగీకరింతురు. దేవుని నుండి సందేశము లేనిచో మనము గాఢాంధకారములో ఉండిపోయెడి వారము. ప్రతి వారును చీకటిలో మగ్గుచు, దారికొరకు తడుములాడుకొను వారమగుదురు. దేవుడు మనకు ఆ మార్గము గూర్చి తెలుపకున్నచో చీకటిలో నున్న మనకు మార్గమున్నను ప్రయోజనముండక పోవును. కావున దేవుడు ఒక ప్రణాళికను కలిగియుండుట మాత్రమే కాదు ఆయన దానిని బయలు పరచినందున ఆయనకు మనమెంతో కృతజ్ఞులము.

దేవుడు మనకొరకు ఒక ప్రణాళికను కలిగియుండి అది బయలు పరచగా దానిని నేను తెలిసికొనకపోయిన అది నాకు ఎట్లు సరిపడునో ఎరిగి యుండనిచో, ఆ కార్యక్రమము ఉండినను నామట్టుకయితే అది లేనట్లే యగును. దేవుని యొక్క

ఆ సందేశమందు ప్రతి మనుష్యుడు ఆసక్తి కలిగియుండ వలెను. అనగా ఆ సందేశమును అర్థము చేసికొని దానిని ఆచరింపవలెను. అప్పుడతడు దానినుండి ఆశీర్వదింపబడును. అయితే, దేవుడు ఎట్లు మాట్లాడును ? పూర్వకాలమందు నానా విధములుగా మాట్లాడెనని హెబ్రీ 1:1 చెప్పుచున్నది. పాతనిబంధన చదువుటవలన ఇది మనకు వివరముగా బయలు పడును.

1. దేవుడు ఆదాముతో ప్రత్యక్షముగా మాట్లాడెను.
2. దేవుడు అబ్రాహాముతో దేవదూతల ద్వారా మాట్లాడెను.
3. ఆయన తన సందేశమును యోసేపు, ఫరోలకు స్వప్నముల ద్వారా బయలుపరచెను.
4. యెహెజ్కేలు దర్శనముల ద్వారా ఆయన సందేశమును పొందెను.
5. దేవుడు ప్రవక్తల ద్వారా మాటలాడెను.

పూర్వకాలములో యీ పద్ధతులన్నియు ఉపయోగింపబడెను. అయితే, యీ అంత్యకాలమందు ఆయన కుమారుని ద్వారా మాటలాడెను. దాని అర్థమేమన-దేవుని స్వరమును నేడు ప్రత్యక్షముగా వినుటకు ఆశించరాదు. దేవదూతను చూచుటకును అపేక్షించరాదు. దేవుడు దర్శనములతోను,

స్వప్నములతోను ఈనాడు మనతో మాటలాడుటలేదు. పాతనిబంధన ప్రకారము ప్రవక్తలను ఆయన ఈనాడు లేపుట లేదు. అవన్నిటిని ఆయన పాతనిబంధన కాలములో చేసెను, గాని ఇప్పుడైతే తన కుమారుని ద్వారా మాటలాడుచున్నాడు.

మనము దేవుని సందేశమును వినగోరినచో, ఆయన కుమారుని వినవలెను. అందుకని కుమారుని కొరకు యెరూషలేము వీధుల గుండా సంచరించినను ఆయనను కనుగొనలేము. ఏలయనగా ఆయన తండ్రి యొద్దకు ఆరోహణుడై, తండ్రి కుడి పార్శ్వమున కూర్చుండి, రాజుగా పాలన చేయుచున్నాడు. గలిలయ తీరముల గుండా వెళ్ళినను, ఆయన అక్కడనూ లేడు. యాకోబు బావి వద్ద సమరయ స్త్రీ ఆయనతో ముఖాముఖిగా మాటలాడినట్లు నేడు ఆయనతో మనము మాటలాడలేము.

“రక్షించబడుటకు నేనేమి చేయవలెనను” నా ప్రశ్నకు ఇంకను జవాబు దొరకలేదు. నేను ఆయనను ఆ ప్రశ్నను అడుగలేను, ఏలయనగా ఆయన అక్కడలేడు. దానికి జవాబు ఆయన యొద్ద ఉన్నది. ఏలయనగా దేవుడు కుమారుని ద్వారా మాటలాడెను. దేవుని నుండి వచ్చిన మాటలనే కుమారుడు చెప్పెను. వారిరువురును దైవత్వము గల వారు. కావున వారు తప్పులను చేయరు. “ఏలయనగా నా అంతట

నేనే మాటలాడలేదు. నేను ఏమనవలెనో, ఏమి మాటలాడవలెనో దానిని గూర్చి నన్ను పంపిన తండ్రియే నాకు ఆజ్ఞ ఇచ్చియున్నాడు" (యోహా 12 : 49, 50). కావున కుమారుడు ఎట్లు మాట్లాడును? అనునది తదుపరి ప్రశ్న. మనము ఆయన జవాబును పొందితే తండ్రి జవాబును పొందినట్లే వారిరువురును ఒక్కటి. ఆయన పొందిన ఆ సందేశమును ఏమి చేసెను?

## కుమారుడు అపొస్తలుల ద్వారా మాటలాడును

**(The Son Speaks Through the Apostles)**

"నీవు నా కనుగ్రహించిన వన్నియు నీ వలననే కలిగినవని వారిప్పుడు ఎరిగియున్నారు" (యోహా 17 : 8).

క్రీస్తు చంపబడుననియు, ఆయన యీ లోకములో నిరంతరము ఉండడనియు ఆయనకు తెలియును. ఆయన తన శిష్యులనుండి—పండ్రెండు మంది అపొస్తులులను ఎన్నుకొని వారికి దేవుని యొక్క వర్తమానమును చెప్పెను. ఆ వర్తమానము మన ప్రశ్నలన్నిటికి జవాబు నిచ్చును. ఆయన వారికి భిన్నమైన సువార్తను ఇవ్వక తండ్రి ఆయనకు ఇచ్చిన దానినే ఇచ్చెను.

దైవ సందేశము మనకొరకు అపొస్తులులకు ఇవ్వ బడెను. అందును గురించి వారిలో ఒకని కొరకు మనము వెదుక వెళ్లుదము. కాబట్టి యూదా ముఖ్యపట్టణమగు యెరూషలేముకు వెళ్లుదము. ఏలయనగా వారు అధిక కాలము అక్కడ నివాసముండిరి. అక్కడ తీవ్రముగా వెదకి, విచారణ చేయగా అపొస్తులు ఎవరును లేరు. తదుపరి కైసరయకు వెళ్లుదము. ఏలయనగా అక్కడ పేతురు ఎక్కువ కాలము నివసించెను. యోహాను కొరకు పత్మాసు ద్వీపము వెళ్లుదము, అయితే అతడును అక్కడ కనబడలేదు. చివరి ప్రయత్నంగా అపొస్తులులో ఒకనినైనను కనుగొనుటకు మద్రాసు మహానగరము వెళ్లుదము. అపొస్తులులు చెదరి పోయినప్పుడు వారిలో ఒకడైన తోమా ఇండియాకు వెళ్ళి, అక్కడ సువార్త ప్రకటించెనని చెప్పుదురు. అక్కడ "తోమా కొండ" అని పిలువబడు దానిని మనము కనుగొందుము. చివరకు అపొస్తలు లందరు మరణించరను స్పష్టమైన భావముతో మన అన్వేషణ ముగింపగును. అయితే, అపొస్తులుడైన యోహాను తప్ప మిగిలిన వారందరు హతసాక్షులుగా మరణించిరన్న నానుడి గలదు.

అపొస్తలులు మరణించిరను సత్యము మన సమస్య ఎక్కడ మొదలాయెనో, అక్కడనే వదలివేయబడెను. దేవుని వర్తమానము మనము విని రక్షింపబడుటకు ఏమి చేయవలెనని ఎట్లు తెలిసికొనగలము? దానికి సరైన సమాధానము

అపొస్తలుల యొద్ద ఉన్నదని నీకు తెలియును, ఏలయనగా యేసు వారికి దేవుని వర్తమానమును అప్పగించియున్నాడు. వారయితే ఇప్పుడు ఇక్కడ లేరు. మనము వారి యొద్దకు వెళ్ళి, ముఖాముఖిగా మాట్లాడలేము. కావున ఆ వర్తమానమును మనము ఎట్లు విందుము? ఆ సందేశమును వారేమి చేసిరి?

ఆ సందేశము తండ్రిని విడచి, కుమారుని యొద్దకు వెళ్ళగా వారిరువురును దైవమే గావున, ఆ వర్తమానము పవిత్రముగానే ఉండిపోయెను. అయితే, కుమారుడు ఆ సందేశమును అపొస్తులులకు అందించినప్పుడు వారికి పరిశుద్ధాత్మ తోడు ఉంటేనే గాని లేనిచో సందేశములోనికి దోషములు దొర్లిపడ వీలున్నది. దేవుని నుండి వచ్చిన ఆ వర్తమానమును దోషములు లేకుండా కాపాడుట కొరకు అపొస్తులులకు సహాయము చేసెదనని యేసు వారికి వాగ్దానము చేసెను. అవిధముగా అది తండ్రినుండి వచ్చినప్పుడు ఎట్లుండెనో, అట్లే ఉండును. అపొస్తులులు బోధయందు మనమిప్రకారము నమ్మిక యుంచగలము.

## పరిశుద్ధాత్మ అపొస్తులులను నడిపించెను
### (Holy Spirit Guided the Apostles)

"నేను తండ్రిని వేడుకొందును. మీ యొద్ద ఉండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను అనగా సత్య స్వరూపి యగు

ఆత్మను మీకు అనుగ్రహించును" (యోహాను 14 : 16). "వేరొక" అను పదము అదేలాంటిది గాని మరొకటి అని యర్థము ఈ యాదరణ కర్త యేసును, ఆయన తండ్రి వంటి మరొకరు. పరిశుద్ధాత్ముడు దేవుడై యున్నాడు (అ.కా.5:3,4).

"ఆదరణకర్త అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పు సంగతులన్నిటిని జ్ఞాపకము చేయును". (యోహాను 14:26). అపొస్తులులకు పరిశుద్ధాత్ముడు రెండు సంగతులను తెలిపెను.

**1. ఆయన వారికి సమస్తమును బోధించెను.** దేవుడు కొన్ని సంగతులను బయలు పరచవలెనని యుండగా వానిని క్రీస్తు యీ లోకంలో ఉన్నప్పుడు ప్రత్యక్షంగా బోధించలేదు. అయితే వానిని పరిశుద్ధాత్ముడు అపొస్తులులకు బయలు పరచెను.

**2. పరిశుద్ధాత్ముడు వారికి సమస్త సంగతులను జ్ఞాపకము చేసెను.** మనవలె అపొస్తులులకును మరచెడి స్వభావము గలదు. చాలా ప్రాముఖ్యమైన విషయాన్ని నీ వెన్నడైనా మరచినావా ? మరపులేని మనుష్యులు ఎవరున్నారు? మనుష్యు లందరు మరచెడి గుణము గలవారు. రక్షించ శక్తిగల వర్తమానమును, మరచెడు లక్షణమున్న మనుజులకు వారికి సహాయము నీయకుండా దేవుడు అప్పగింపడు.

"ప్రభురాత్రి భోజనము," అందున్న భావమును అపొస్తలులు నేడు మనకొరకు చెప్పుట మరచినచో లోకమునకును, సంఘమునకును అది బహు నష్టమును కలిగించియుండును. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయమందు సంఘ స్థాపనను గూర్చి లూకా చెప్పుట మరచినచో ఏమైయుండును ? క్రైస్తవ జీవితము గూర్చి బైబిలు గ్రంధ కర్తలు చెప్పుట మరచినచో అది మనకు గొప్ప నష్టము కలిగించి యుండును. అట్టి తప్పులు సంభవించకుండా దేవుడు పరిశుద్ధాత్మను సహాయముగా పంపి, ఆ సందేశము యొక్క వ్రాతలను భద్రపరచెను.

బైబిలు నందు వ్రాయవలసిన విషయములను అపొస్తలులు మానవ తలంపునకు వదలలేదు. ఏది ప్రాముఖ్యమో మానవుల కెట్లు తెలియును ? "నా తలంపులు మీ తలంపులు వంటివి కావు, మీ త్రోవలు నా త్రోవలు వంటివి కావు, ఇదే యెహోవా వాక్కు" (యెష 55 : 8).

క్రొత్తనిబంధన గ్రంధకర్త లందరు అపొస్తలులు కారను సంగతిని మనము గమనించవలెను. నిజానికి క్రొత్త నిబంధనను నల్గురు అపొస్తలులు, నల్గురు ప్రవక్తలు వ్రాసిరని మనము సాధారణముగా చెప్పుచుందుము. అపొస్తలు లెవరనగా—మత్తయి, యోహాను, పేతురు మరియు పౌలు. ప్రవక్త లెవరనగా— మార్కు, లూకా, యాకోబు మరియు

యూదా. అపొస్తలుల వ్రాతలవలె ప్రవక్తల వ్రాతలును శక్తివంతమును, అధికార పూర్వకమై యున్నవి. ఏలయన ప్రవక్తలు కూడా పరిశుద్ధాత్మ ప్రేరేపణ గలవారై వ్రాసి యుండిరి.

పౌలు మర్మములను గూర్చి మాట్లాడుచు అవి అతనికి బయలు పరచబడెనని చెప్పెను. "ఎట్లనగా–క్రీస్తు మర్మము దేవ దర్శనము వలన నాకు తెలియ పరచబడినదను సంగతిని గూర్చి మునుపు సంక్షేపముగా వ్రాసితిని. మీరు దానిని చదివిన యెడల దానిని బట్టి ఆ క్రీస్తు మర్మమును గూర్చి నాకు కలిగిన జ్ఞానము గ్రహించుకొనగలరు. ఈ మర్మ మిప్పుడు ఆత్మ మూలముగా దేవుని పరిశుద్ధులగు అపొస్తలు లకును, ప్రవక్తలకును బయలు పరచబడి యున్నట్లుగా పూర్వ కాలమందు మనుష్యులకు తెలియ పరచబడలేదు" (ఎఫెసీ 3 : 3-5). ఈ వర్తమానము "అపొస్తలులకును, ప్రవక్త లకును, ఆత్మ ద్వారా బయలు పరచబడెనని" గమనించుము. పౌలు వ్రాసిన రోమా పత్రిక పరిశుద్ధాత్మ నుండి ఎట్లు కలిగెనో అట్లే, లూకా వ్రాసిన అపొస్తలుల కార్యములు కలిగెను. లూకా అపొస్తలుడు కాడు. అతడు ఆత్మావేశము పొందిన ప్రవక్త. అపొస్తలుల కార్యములో బయలు పరచ బడిన రక్షణను గూర్చిన ఉదాహరణలన్నీ అంగీకరింపవలెను. ఏలయన్నగా అవి ఆత్మావేశము పొందిన ప్రవక్తవలన మనకు ఈయబడెను.

సంఘము యొక్క సర్వ సంపూర్ణతను గూర్చి పౌలు వ్రాయుచు, ఆ సంఘపు పునాదిని గూర్చి ఇట్లు చెప్పెను. "క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపొస్తలులును, ప్రవక్తలును వేసిన పునాది మీద మీరు కట్టబడియున్నారు" (ఎఫెసీ 2 : 20). సంఘమును గూర్చి మనము నేర్చుకొనవలనంటే దానిని అపొస్తలులు లేక ప్రవక్తల నుండి నేర్చుకొనవలెను.

## దేవుడు బైబిలు ద్వారా మాటలాడుచున్నాడు

## (God Speaks Through the Bible)

పాత నిబంధన ఆత్మావేశముతో వ్రాయబడెనని 2 పేతురు 1 : 21 స్థిరపర్చుచున్నది. "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు. గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి." క్రొత్తనిబంధన కూడా అదే ప్రకారము ఆత్మావేశముతో వ్రాయబడెను. 1 కొరింథి 2 :11-13లో ఇట్లు చెప్పబడెను: "ఒక మనుష్యుని సంగతులు అతనిలో నున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి యెవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి యెవనికిని తెలియవు. దేవుని వలన మనకు దయ చేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లోకాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము.

మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక, ఆత్మ సంబంధ మైన సంగతులను ఆత్మసంబంధమైన సంగతులతో సరి చూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము." అనగా అపొస్తలులు దేవుని మనస్సును తెలిసికొను నిమిత్తము పరిశుద్ధాత్మను పొంది, ఆ పరి శుద్ధాత్ముడు వారికి బయలుపరచిన మాటలనే వారు వ్రాసిరి. ఇట్టి కారణము బట్టి ఆత్మీయ సంగతులపై తుది నిర్ణయము బైబిలుకు కలదని మేము గుర్తింతుము. "లేఖనము లందు వ్రాసిన సంగతులను అతిక్రమింప కూడదు" (1 కొరింథి 4:6) అని పౌలు చెప్పెను.

## నా ప్రశ్నలకు జవాబు ఎట్లు ఇవ్వబడెను

### (How my Questions are Answered)

కొందరు చెప్పుకొనుచున్న ప్రకారము ఒకడు దైవ వర్తమానమును ప్రత్యక్షముగా పొందినచో, వాడు క్రీస్తును, పరిశుద్ధాత్మను, అపొస్తలులను, బైబిలును దాటిపోవు చున్నాడు. పరిశుద్ధాత్ముడు ప్రత్యక్షముగా వర్తమానమును ఇచ్చెననిన అది అపొస్తలులు, బైబిలు యొక్క ప్రాము ఖ్యతను కొట్టి వేయుచున్నది. తండ్రి దైవ వర్తమానమును కుమారునికిఇచ్చియుండగా అది బైబిలునందు లిఖించబడినది. కుమారుడు దానిని అపొస్తలులకు ఇచ్చెను. వారు పరి శుద్ధాత్మ వలన నడిపింపబడిరి. ఈ ప్రకారము అపొస్తలులకు

సహాయము ఈయబడగా వారు ఆ దైవచిత్తమును భద్రముగా బైబిలు నందు వ్రాసిరి. (పాత నిబంధనలోని ఆత్మావేశము తెలిసికొనుటకు యిర్మీయా 36వ అధ్యాయమును చదువుము). రక్షణ పొందుటకు ఏమి చేయవలెను ? క్రైస్తవునిగా ఎట్లు జీవించవలెను ? అను సంగతులను మనము బైబిలు నుండి నేర్చుకొనవలెను. ఏలయనగా నేడు బైబిలు ద్వారా దేవుడు మనతో మాట్లాడుచున్నాడు. "ఎవడైనను పలికినచో వాడు దైవోక్తులనే పలుకవలెను" (1 పేతురు 4 : 11).

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 2
## ( Questions for Discussion )

1. దేవుడు మాట్లాడిన పద్ధతులను పేర్కొని, ఐదు ఉదాహరణము లిమ్ము.

2. యోహాను 12 : 49-50 ని బట్టి దేవుడు ఎట్లు క్రీస్తు ద్వారా మాటలాడెనో చర్చించుము.

3. వర్తమానము అపొస్తలులకు ఈయబడుచుండగా యోహా 17 : 8 ని గమనించుము.

4. పరిశుద్ధాత్ముడు అపొస్తలులకు చేయు రెండు సంగతులను పేర్కొనుము (యోహాను 14 : 26.)

5. ఎఫెసీ 3 : 3-5, 2 : 20లో గల అపొస్తలులను ప్రవక్తలను వివరించుము.

6. ఆత్మా వేశ్య మనగా నేమో వివరించుము.

7. దేవుని నుండి మనుష్యునికి లభించిన "వర్తమానమును" గుర్తించుము: దేవుడు - క్రీస్తు - పరిశుద్ధాత్మ సహాయము వలన నడిపింపబడిన అపొస్తలులు — ప్రవక్తలు — మరియు బైబిలు.

## అధ్యాయము 3

# దేవుడు అబ్రాహాము కిచ్చిన వాగ్దానములు ఎట్లు నెరవేర్చెను ?

## (How God Fulfills His Promises to Abraham)

దేవుడు వాగ్దానములను నిలుపుకొను దేవుడై యున్నాడు. మనము వాగ్దానములను నిలుపుకొనగలమను దృఢ నమ్మకముతో కొన్ని సార్లు వాగ్దానములు చేయుదుము. అయితే, మన శక్తికి మించినవి అడ్డు పడుచుండును. అస్వస్థతకు గురియగుట, బలహీనత, అలసట లేదా ఆ వాగ్దానముల విషయమై పూర్తిగా మరచుట జరుగవచ్చును. మనము సంపూర్ణ నమ్మకముతో వాగ్దానమును చేసితిమి. అయినను మానవ బలహీనత దానిని నిలుపుకొనకుండా అడ్డు పడినది. దేవుని వాగ్దానముల విషయమైతే ఇలాంటివి ఏమియు సంభవింపవు. ఆయనకు ఎట్టి పరిస్థితులు లేక సంఘటనలు ఎన్నడును అడ్డు పడవు. ఆయన మరచుట యనునది ఉండదు. వాగ్దానము చేసినవాడు నమ్మదగినవాడు" (హెబ్రి 10:23).

పాపము లోకములో ప్రవేశించిన తరువాత ఆది3:15లో "స్త్రీ సంతానము" ఉదహరించబడెను. అది పాపులను విమోచించుటకు దేవుడిచ్చిన మొదటి వాగ్దానము. ఆ తదుపరి ఇరువది తరముల తర్వాత చరిత్ర మనల్ననూ అబ్రాహాము

నొద్దకు తీసుకు రావడంతో సంగతులు మరెక్కువగా తేట బడెను. అబ్రాహాము తండ్రి యగు తెరహు విగ్రహారాధికుడు (యెహోషువ 24 : 2). దేవుడు అబ్రాహామును పిలిచి, తన ప్రజలను విడచి అతనికి ఈయబోవు దేశములోనికి వెళ్ళు మని చెప్పెను.

"యెహోవా—నీవు లేచి నీ దేశము నుండియు, నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి ఇంటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్ళుము. నిన్ను గొప్ప జనముగా చేసి ఆశీర్వదించి, నీ నామమును గొప్ప చేయుదును. నీ వాశీర్వాదముగా నుండెదవు. నిన్ను ఆశీర్వదించు వారిని ఆశీర్వదించెదను. నిన్ను దూషించు వాని శపించెదను. భూమి యొక్క సమస్త వంశములు నీ యందు ఆశీర్వదింపబడును" (ఆది 12 : 1-3).

అబ్రాహాము పిలుపునందు మూడు ముఖ్య వాగ్దానములున్నవి.

1. జనాంగము (Nation)

2. స్వాస్థ్యము (Land)

3. సంతతి (Seed)

ఈ వాగ్దానములను ఒక్కొక్క దానిని గమనించి అవి ఎట్లు నెరవేరెనో తెలిసికొందము. ఏలయన, అవి ఎప్పుడు, ఎట్లు నెరవేరెనో తెలిసికొనుట ముఖ్యము. నెరవేరిన వాగ్దానమును తీసికొని, దాని విషయమై దేవుడు ఎన్నడు పట్టించుకొనలేదన్నట్టు ప్రవర్తించుట పూర్తిగా అనంగీకారమైనది. మరియు అది భవిష్యత్తులో నెరవేరునని భావించుట పొరబాటు. ఆయన ఒక వాగ్దానమును చేసి దానిని నెరవేర్చిన పిమ్మట, తిరిగి ఆయన దానిని పదే, పదే నెరవేర్చవలెనని ఎదురు చూడ కూడదు. ఒక స్నేహితుడు ఒక ప్రత్యేక సమయమందు, ఒక ప్రత్యేక స్థలములో మనలను కలిసికొనుటకు వాగ్దానము చేసి, దానిని నెరవేర్చినప్పుడు అదే వాగ్దానమును అతడు మరల మరల జరిగించాలని మనము ఎదురు చూడము. అదే ప్రకారము దేవుడు తన వాగ్దానమును నెరవేర్చిన తదుపరి దానినే ప్రతి శతాబ్దమునందు నెరవేర్చవలెనని మనము ఎదురు చూచుట అసమంజసము. భూమిని నాశనము గావించుటకు ఇంకెన్నడు జలప్రళయ ముంపదు అనుటకు దేవుడు నోవహుతోను, మానవాళితోను చేసిన నిబంధనకు సూచనగా ఇంద్రధనస్సును ఇచ్చెను. ఆ వాగ్దానము మనకు జ్ఞాపకముగా ఉండుట కొరకు ప్రతి శతాబ్దమందును ఇంద్రధనస్సు కనబడుచున్నది.

## 1. జనాంగ వాగ్దానము (The Nation Promise)

"ఒక పురుషుడు, ఒక స్త్రీ నుండి గొప్ప జనాంగమును "చేయుదునని" దేవుడు వాగ్దానము చేసెను. కొన్ని సార్లు పెద్ద కుటుంబములనియు లేక జాతులనియు మనము వినుచుందుము. ఈ ప్రత్యేక జనాంగమును దేవుడు ఉత్పత్తి చేసి, దానిని కాపాడుటలో ఒక ప్రత్యేక ఉద్దేశ్యము ఆయనకు కలదు. పాత నిబంధనలోని చరిత్ర, పద్య కావ్యములు, ప్రవచనములు అధిక భాగము యీ జాతికి సంబంధించినవి. వారు ఇతర జనాంగములతో కలిసి పోక ఒక ప్రత్యేక జనాంగముగా ఉండవలసి వచ్చినది. చరిత్రలో ఒక సందర్భమున వారు, "అష్డోదు, అమ్మోను, మోయాబు సంబంధులైన స్త్రీలను వివాహము చేసికొనిరి. వారి కుమారులలో సగము మంది అష్డోదు భాషను మాటలాడు వారు. వారు ఆయా భాషలను మాటలాడుదురు గాని, యూదుల భాష వారిలో ఎవరికిని రాదు." (నెహెమ్యా 13 : 23-24). వారు ఒక ప్రత్యేక జనాంగముగా ఉండుటకు వీరిని వదలి వేయవలసి వచ్చెను.

వారికి దేవునితో గల ప్రత్యేక స్థానమును గూర్చి మోషే చెప్పుచు, విగ్రహారాధనను నిషేధించెను. "నీవు నీ దేవుడైన యెహోవాకు ప్రతిష్ఠిత జనము, నీ దేవుడైన యెహోవా భూమి మీద నున్న సమస్త జనముల కంటె

నిన్ను ఎక్కువగా యెంచి నిన్ను తనకు స్వకీయ జనముగా ఏర్పరచు కొనెను. మీరు సర్వ జనముల కంటె విస్తార జనముగనుక యెహోవా మిమ్మును ప్రేమించి మిమ్మును ఏర్పరచుకొనలేదు. సమస్త జనముల కంటె మీరు లెక్కకు తక్కువే గదా. అయితే, యెహోవా మిమ్మును ప్రేమించు వాడు గనుకను తాను మీ తండ్రులకు చేసిన ప్రమాణమును నెరవేర్చు వాడు గనుకను యెహోవా బాహు బలము చేత మిమ్మును రక్షించి దాసుల గృహములో నుండియు ఐగుప్తు రాజైన ఫరో చేతిలో నుండియు మిమ్మును విడిపించెను" (ద్వితీ 7 : 6-8).

వారు ఒక జనాంగముగా ఏర్పడిన విధము యీ వచనములు చెప్పబడినవి. అయితే, వారెప్పుడు గొప్ప జనాంగముగా ఏర్పడిరో మనమేమయినా ఊహించ గలమా ? అబ్రాహాము, శారాలతో దేవుడు ఆ గొప్ప జనాంగమును ఆరంభించెనని మనకు తెలియును, వారికి వాగ్దానము చేయునప్పటికి అబ్రాహాము, శారాలకు పిల్లలు లేరు. అప్పటికి అబ్రాహాము డెబ్బది అయిదేండ్లు నిండినవాడు. ఆది కాండము చివరి భాగములో మోషే కొన్ని ఆసక్తి కరమైన విషయములను దెలిపి అబ్రాహాము వంశీయులందరు ఐగుప్తునకు ఏల వెళ్ళిరో చెప్పినాడు. ఐగుప్తునకు వెళ్ళిన వారి సంఖ్యను పరికించుట ద్వారా ఆ జాతి అభివృద్ధిని మనము గమనించ గలము.

"యాకోబు గర్భమున పుట్టిన డెబ్బది మంది అందరు అప్పటికి ఐగుప్తులో ఉండిరి." (నిర్గమ 1:5). అంత చిన్న దేశము అంతలోనే గతించి పోవునని మనమయితే భావింతుము. వారయితే ఐగుప్తులో అనేక సంవత్సరములు నివాసముండిన తరువాత విస్తరించిరి. మోషే మండుచున్న పొదను చూచెను. అతడు దేవుని ప్రజలను బానిసత్వము నుండి విడిపించుటకును, ఇతర వాగ్దానములు నెరవేర్చు కొరకును దేవునిచే పిలువబడెను. ఆ సమయ మందు జనులు లెక్కింపబడిరి. "ఇశ్రాయేలీయుల వంశముల చొప్పున వారి, వారి పితరుల కుటుంబమును బట్టి వారి వారి పెద్దల చొప్పున మగ వారినందరిని లెక్కించి సర్వసమాన సంఖ్యను వ్రాయించుము. ఇశ్రాయేలీయులలో సైన్యముగా వెళ్ళగా వారిని అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పై ప్రాయము గల వారిని తమ తమ సేనలను బట్టి నీవును, అహరోనును లెక్కింపవలెను" (సంఖ్యా 1:23). "వీరు ఇశ్రాయేలీయులలో తమ తమ పితరుల కుటుంబముల ప్రకారము లెక్కింపబడిన వారు. తమ తమ సేనల చొప్పున తమ తమ పాళెములలో లెక్కింపబడిన వారందరు ఆరు లక్షల మూడువేల ఐదు వందల ఏబది మంది. అయితే యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు లేవీయులు, ఇశ్రాయేలీయులు తమ్మును లెక్కించు కొనలేదు" (సంఖ్యా 2: 32-33).

ఈ వచనముల నుండి మనమనేక సంగతులను తెలిసి కొందుము :

1. ఇరువది సంవత్సరములు, ఆపై బడిన వారు మాత్రమే లెక్కింప బడిరి.
2. పిల్లలు లెక్కింప బడలేదు.
3. స్త్రీలును లెక్కింపబడలేదు.
4. లేవీ వంశమునుండి ఏవరును లెక్కింపబడలేదు.
5. లెక్కింపబడినవారి మొత్తము సంఖ్య 6,03,550.

ఆ మొత్తము సంఖ్యకు కనీసం పురుషులు ఎందరు గలరో అందరు స్త్రీలను, లేవీ వంశీయులందరిని మరియు ప్రతి కుటుంబములోని పిల్లలను కూడ చేర్చి ఒకడు లెక్కించినచో అబ్రాహాము నుండి గొప్ప జనాంగము చేయుదునని దేవుడిచ్చిన వాగ్దానమును ఆయన నిలుపుకొనెనని విశదమగును.

## 2 దేశము లేక స్వాస్థ్యమిత్తునని వాగ్దానము

### (The Land Promise)

స్వాస్థ్యమిత్తునని చేసిన వాగ్దానము ఇంకను నెరవేర వలసి యున్నదని వెయ్యేండ్ల పరిపాలనా ( Premillennial ) సిద్ధాంత భావము. ఇశ్రాయేలు సంతానము బబులోను

నందుండగా స్వాస్థ్యమునుగూర్చి చేయబడిన వాగ్దానములను ఎత్తుకొని అవి ఇంకను రాబోవు కాలములో నెరవేరవలసి యున్నవని చెప్పుదురు. రాబోవు రాజ్యమును గూర్చిన వాగ్దానమును తీసికొని అదింకను భవిష్యత్తులో నెరవేరవలసి యున్నదని ఎట్లు చెప్పుదురో, అట్లే స్వాస్థ్యమును గూర్చిన వాగ్దానముకూడా రాబోవు కాలములో నెరవేరవలసి యున్నదని చెప్పుదురు. అట్లు చెప్పుట లేఖనములకు అన్యాయము చేయుట, మరియు దేవుని వాక్యమును చిన్నాభిన్నము చేయుటయు అగును.

దేవుడు తన వాగ్దానమును నెరవేర్చెనా? ఆయన వారికి స్వాస్థ్యమును ఇచ్చెనా? ఇవ్వనిచో, ఆయన దానిని తప్పక వారికి ఇచ్చుననను సంగతి మనకు తెలియును. ఏలయనగా, ఆయన ఎన్నడును మాట తప్పడు, అయితే, ఆయన వారికి స్వాస్థ్యమును ఇచ్చి యుండినచో, ఆ వాగ్దానము విషయంలో దేవుడు తన మాటను నిలుపుకోలేదన్నట్టు అదింకను భవిష్యత్తులో నెరవేర వలసి యున్నదని చెప్ప కూడదు.

అబ్రాహాముకు స్వాస్థ్యమిత్తునని చేసిన వాగ్దానమును ఆదికాండము 12: 1 నందు మనము చూడగలము. అతడు స్వాస్థ్యమును పొందెనా? స్వాస్థ్యమునకు అతనికిగల సంబంధము ఎట్లు వర్ణించబడెనో గమనించుము. "అబ్రాహాము

పిలువ బడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి తాను స్వాస్థ్యముగా పొందనై యున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను. మరియు ఎక్కడికి వెళ్ళవలెనో ఎరుగక బయలు వెళ్ళెను. విశ్వాసమును బట్టి అతడును అతనితో ఆ వాగ్దానమునకు సమాన వారసులైన ఇస్సాకు, యాకోబు అను వారును గుడారములో నివసించుచు అన్యుల దేశములో ఉన్నట్టుగా వాగ్దత్త దేశములో పరవాసులైరి. ఏలయనగా దేవుడు దేనికి శిల్పియు, నిర్మాణకుడునై యున్నాడో, పునాదులు గల ఆ పట్టణము కొరకు అబ్రాహాము ఎదురు చూచుచుండెను" (హెబ్రి 11 : 8-10). అబ్రాహాము ఆ దేశమందు నివాసముండెను కాని అది అతనిది కాదు. ఇతరులు కూడా అందు నివసించుచుండిరి. అతడు దానిని స్వాయముగా కలిగి యుండక ఒక చోటు నుండి మరొక చోటుకు సంచారము చేసి యుండెను. ఇశ్రాయేలు సంతానము ఐగుప్తునందు నివాస ముండినప్పుడు దేవుడిచ్చిన వాగ్దానము గూర్చి యోసేపు తన సోదరులకు జ్ఞప్తి చేసెను. "యోసేపు తన సహోదరులను చూసి నేను చనిపోవుచున్నాను. దేవుడు నిశ్చయముగా మిమ్మును చూడ వచ్చి ఈ దేశములో నుండి తాను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో ప్రమాణము చేసి ఇచ్చిన దేశమునకు మిమ్మును తీసికొని పోవునని" (ఆది 50 : 24) చెప్పెను.

తన ప్రజలను బానిసత్వము నుండి విడిపించుమని మండుచున్న పొద యొద్ద మోషేతో మాట్లాడుచు, దేవుడు అతనితో ఇట్లు చెప్పెను. "కాబట్టి ఐగుప్తీయుల చేతిలో నుండి వారిని విడిపించుటకును ఆ దేశములో నుండి విశాలమైన మంచి దేశమునకు అనగా పాలు, తేనెలు ప్రవహించు దేశమునకు వారిని నడిపించుటకును దిగి వచ్చి యున్నాను" (నిర్గమ 3:8). ఎన్ని సంవత్సరములు ఇశ్రాయేలీయులు ఐగుప్తు నందుండినను దేవుడు స్వాస్థ్యమును గూర్చిన తన వాగ్దానమును ఒక్క క్షణమైనను మరచిపోలేదు.

ప్రజలను బానిసత్వము నుండి మోషే బయటికి నడిపించెను. అయితే అతడు తన పాపమును బట్టి స్వాస్థ్యములోనికి ప్రవేశింప అనుమతి పొందక దానిని కంటితో మాత్రమే చూడగల్గెను. దేవుని ప్రజలకు నలుబది యేండ్లపాటు గొప్ప నాయకునిగా ఉన్న వాని స్థానమందు యెహోషువా వారసునిగా ఎన్నికాయెను. యెహోషువా ప్రజలను యోర్దాను నదికి అడ్డముగా తూర్పు దిశను నడిపించి, అక్కడ నివాసముండిన ప్రజలతో పోరాడి వారిని బయటికి తరిమెను. అది ఇశ్రాయేలు సంతానమునకు స్వాస్థ్యమాయెను. ఈ ప్రదేశమందే అబ్రాహాము నివాసముండెను: గాని అది నేడు అతని సంతానమునకు చెందియుండిన ప్రకారము నాడు అతనికి స్వయముగా చెందియుండలేదు, స్వంతఇంటికి అద్దెఇంటికి భేదము ఏట్లుండునో

అది అట్లుండును. దేవుడు వారికి స్వాస్థ్యమును ఇచ్చెనని బైబిలు చెప్పెనా? అవును, చెప్పుచున్నది. గోత్రములవారీగా సరిహద్దులు ఏర్పరచినపుడు లేవీయులు పొందిన పట్టణముల పేర్లు పేర్కొనబడెను. దానిని బట్టి ఈ వాగ్దానము సంపూర్తి ఆయెనని మనకు తెలిసెను. "యెహోవా ప్రమాణము చేసి వారి పితరుల కిచ్చెదనని చెప్పిన దేశమంతయు ఆయన ఇశ్రాయేలీయుల కప్పగించెను. వారు దానిని స్వాధీనపరచుకొని దానిలో నివసించిరి" (యెహోషువ 21 : 43).

స్వాస్థ్యమును ఇచ్చెదనని దేవుడుచేసిన తన వాగ్దానములను నిలుపుకొనెనా? అవును, నిలుపుకొనెను. దానిలో ఎన్నవ భాగమును ఆయన నెరవేర్చెను? మొత్తము స్వాస్థ్యము నంతటిని ఆయన ఇచ్చెను. అబ్రాహాముకు చెందినట్టిదిగా గాక అదంతయు వారి స్వంతమైనది.

యెహోషువా 21 : 45 కూడా గమనించుము. "యెహోవా ఇశ్రాయేలీయులకు సెలవిచ్చిన మాటలన్నింటిలో ఏదియు తప్పియుండలేదు. అంతయు నెరవేర్చెను".

అంతయు నెరవేర్చెను. స్వాస్థ్యమును గూర్చి దేవుడు చేసిన వాగ్దానమును ఆయన నెరవేర్చియుండగా కొందరు దానిని తీసికొని ఇంకను నెరవేరవలసి యున్నదని యేల చెప్పుదురు? యూదులు అక్కడికి నేడు ఎందుకు తిరిగి వెళ్ళు

చున్నారు? ఇది కేవలము ఐక్యరాజ్యసమితి (United Nations) చేసిన రాజకీయపరమైన ఏర్పాటు మాత్రమే గాని అబ్రాహాముకు స్వాస్థ్యమును ఇచ్చెదనని దేవుడు చేసిన వాగ్దానమునకిది సంబంధించినది కాదు.

వారు స్వాస్థ్యమును పొందిరి గాని వారికి కొన్ని షరతులు విధించబడినవి. వారు దేవునికి నమ్మకముగా ఉండవలెననునది షరతులలో ఒకటి. అదియుగాక వారు విగ్రహారాధికులయినచో, స్వాస్థ్యమును పోగొట్టుకొందురు మరియు చెదరిపోవుదురు.

"మీరు పిల్లలను, పిల్లల పిల్లలను కని ఆ దేశమందు బహుకాలము నివసించిన తరువాత మిమ్మును మీరు పాడు చేసికొని, యే స్వరూపము కలిగిన విగ్రహమునైనను చేసి నీ దేవుడైన యెహోవాకు కోపము పుట్టించి ఆయన కన్నుల యెదుట కీడు చేసినయెడల మీరు ఈ యొర్దాను దాటి స్వాధీనపరచుకొనబోవు దేశములో ఉండకుండ త్వరలోనే బొత్తిగా నశించిపోవుదురని భూమ్యాకాశములను మీమీద సాక్షులుగా ఉంచుచున్నాను. ఆ దేశమందు బహు దినములుండక మీరు బొత్తిగా నశించి పోవుదురు. మరియు యెహోవా జనములలో మిమ్మును చెదరగొట్టును. యెహోవా ఎక్కడికి మిమ్మును తోలివేయునో అక్కడి జనములలో మీరు కొద్దిమందే మిగులుదురు" (ద్వితీ 4 : 25-27, 28 : 64, 1 రాజులు 9 : 6-9).

నేడు ఆ దేశమునకు ఏమి జరిగినను అది ఐక్యరాజ్య సమితికి సంబంధించినదై యుండును. అది రాజకీయ పరమైన ఏర్పాటు. ఆ దేశమును యెహోషువా ఇశ్రాయేలు గోత్రీకులకు పంచి ఇచ్చినప్పుడతడు దేవుని ఆత్మీయ వాగ్దానమును నెరవేర్చెను. అతడు వారికి దేశమునంతను ఇచ్చెను. వాగ్దానమంతయు నెరవేర్చెను.

## 3. సంతతి వాగ్దానము (The Seed Promise)

అబ్రాహాము సంతానము ద్వారా దేవుడు లోకమును ఆశీర్వదింతునని వాగ్దానము చేయునప్పటికి అబ్రాహామునకు సంతానము లేదు. కాలము గడచు కొలది అతడు దేవునిని ఎన్నడు సందేహించలేదు గాని ఆ వాగ్దానము ఎట్లు నెరవేరును అని ఆశ్చర్యపడుచుండువాడు. అబ్రాహాము గురించి పౌలు ఇట్లు చెప్పెను, "అవిశ్వాసమువలన వాగ్దానము గూర్చి సందేహింపక దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢిగా విశ్వసించి విశ్వాసము వలన బలము నొందెను" (రోమా 4:20,21).

సంతానము లేకుండా అతడు ఎట్లు గొప్ప జనాంగముగా నగును ? అతనికి పిల్లలు లేకుండా దేవుడతని సంతానము ద్వారా లోకమును ఎట్లు ఆశీర్వదించును ? మున్నగు ప్రశ్నలు అబ్రాహామునకు తప్పక కలిగియుండ వచ్చును.

"అందుకు అబ్రాహాము—ప్రభువైన యెహోవా నాకేమి యిచ్చిన నేమి ? నేను సంతానము లేనివాడనై పోవు చున్నానే, దమస్కు ఎలియేజరే నా యింటి ఆస్తికి కర్త యగును గదా, మరియు అబ్రాహాము—ఇదిగో నీవు నాకు సంతానము ఇయ్యలేదు గనుక నా పరివారములో ఒకడు నాకు వారసుడగునని చెప్పగా" (ఆది 15 : 2,3). దేవుడు ఇట్టి ప్రకారమైన పరిష్కారమును త్రోసివుచ్చెను.

ఆదికాండము 16వ అధ్యాయమందు శారయి సలహా ప్రకారము ఐగుప్తురాలైన దాసియగు హాగరును అబ్రాము తీసికొనెను. అతని వలన ఆమె ఇష్మాయేలును కనెను. అప్పటికి అబ్రాముకు ఎనుబది ఆరు ఏండ్లుండెను. ఈ ప్రకారము దేవుడు అబ్రాహాము కిచ్చిన వాగ్దానమును నెరవేర్చె నని వారు తలంచిరి. అయితే, అబ్రాముకు తొంబది తొమ్మిది యేండ్లప్పుడు దేవుడు అగుపడి అతని పేరును అబ్రాహాముగా మార్చెను. మరియు దేవుడతని కిచ్చిన వాగ్దానమును తిరిగి స్థిరపర్చుచు, రాబోవు సంవత్సరములో అతనికిని, శారయి కును తగిన సమయమందు ఇస్సాకు అను పేరుగల ఒక కుమారుడు కలుగునని చెప్పెను. ఇస్సాకు వాగ్దాన మూలముగా పుట్టిన కుమారుడు. అనగా, శారయి పిల్లలను కను వయస్సు దాటి పోయినను, దేవుడు ఆమె ఒక కుమారుని కనునట్లుగా చేసెను.

ఇది మన కెందుకు ప్రాముఖ్యముగా ఉన్నది? దేవుని ప్రణాళికలో (Plan of God) మన స్థానము ఎక్కడ? అబ్రాహాము సంతానము ద్వారా దేవుడు లోకమును ఎట్లు ఆశీర్వదించెను? ఇట్టి వాటన్నిటిని గూర్చి క్రొత్త నిబంధనలో అధికముగా తెలుపబడెను.

"అబ్రాహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను. ఆయన అనేకులనుగూర్చి అన్నట్టు— సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే— నీ సంతానమునకును అనెను. ఆ సంతానము క్రీస్తు" (గలతి 3:16). కావున నీ సంతానము ద్వారా లోకమును ఆశీర్వదింతునని దేవుడు అబ్రాహాముతో చెప్పుటను బట్టి, ఆయన క్రీస్తును సూచించుచున్నాడు. లోకం మీద యేసు యొక్క ప్రభావం గంభీరముగా ఉన్నది. ఆయనే లేకుండినచో యీ ప్రపంచం సంపూర్తిగ అంధకార మయమై యుండును.

అయితే అది వ్యక్తిగతంగా నాకెట్లు అన్వయించును? అబ్రాహాము కీయబడిన ఆశీర్వాదములందు నేనెట్లు పాలు పంచుకోగలను? వానినుండి ప్రయోజనం పొందుటకు నేను యెరూష లేముకు పోవలెనా?

"మీరు క్రీస్తు సంబంధులయితే ఆ పక్షమందు అబ్రాహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము

వారసులైయున్నారు" (గలతి 3 : 27). మనము క్రీస్తుకు చెందియుండుట ద్వారా ఏక ఆయనను యందుండుట వలనను ఆయనను సేవించుట వలనను అబ్రాహాము యొక్క ఆత్మీయ సంతానమునకు, వాగ్దానమునకు వారసులుమైయుందుము.

ఇట్టి ఆశీర్వాదములు అందరికి ఒకేలాగున ఉండును. అన్యులకు లేని మార్గము యూదులకు తెరువ బడలేదు. గలతి 3:28 నందు యీ భావము మనకు కనబడును. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు పురుషుడని స్త్రీ అని లేదు. ఏసుక్రీస్తు నందు మీరందరు ఏకముగా ఉన్నారు". యూదుల రక్షణకు ఒక మార్గము, అన్యుల రక్షణకు మరొక మార్గములేదు. దాసుల రక్షణకు ఒక మార్గము, వారి యజమానుల రక్షణకు వేరొక మార్గమును లేదు. స్త్రీలకు ఒక రక్షణ మార్గము, పురుషులకు మరొక రక్షణ మార్గమనియు లేదు. అందరివలె కాకుండా యూదులకు ప్రత్యేక ఆత్మీయ ఆశీర్వాదములు లేవు. ఏల యనగా సమస్త ఆశీర్వాదములు క్రీస్తునందున్నవి (ఎఫెసీ 1 : 3).

క్రీస్తులోనికి కూడా మనమందరము ఒకే పద్ధతి ప్రకారము ప్రవేశింతుము. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతి 3:27). ఈ దైవ పద్ధతిని విడిచి వెయ్యేండ్ల పాలనా సిద్ధాంతమును నిరూ

బించువారు యూదులకు ప్రత్యేక ఆశీర్వాదములను ఏదో లాగున అంటగట్టుచున్నారు. ఆకాశమునుండి దుప్పటి క్రిందికి దిగి వచ్చినప్పుడు ఏ మనుష్యుని అపవిత్రుడని పిలువకూడదని పేతురు నేర్చుకొనెను. అంతకు మునుపు అతడు యూదులకు అన్యులకు మధ్య భేదమును పాటించువాడు. ఇప్పుడయితే అతడు మేలైన దానిని నేర్చుకొనెను. "అందుకు పేతురు నోరు తెరచి ఇట్లనెను, దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును" (అ. కా. 10 : 34, 35).

ఏ దేశమందైనను, ఎవరైనను దేవునికి భయపడి, ఆయనను ప్రేమించుచు, సేవింతురో వారిని ఆయన రక్షించును. ఇది అందరికి లభ్యమగు గొప్ప ఆశీర్వాదము!

* * *

### చర్చించుటకు ప్రశ్నలు—అధ్యాయము 3

1. ఆదికాండము 3:15 క్రీస్తును ఎట్లు సూచించుచున్నది తెల్పుము.
2. దేవుడు అబ్రాహామును పిలిచినపుడు ఆయన అతనికిచ్చిన మూడు వాగ్దానములను పేర్కొనుము.

3. జనాంగముగా చేయుదునను వాగ్దానము (Nation Promise) మరియు దాని నెరవేర్పును చర్చించుము.

4. దేశము లేక స్వాస్థ్యమిచ్చెదనను వాగ్దానమును (Land Promise) దేవుడు ఎప్పుడు నెరవేర్చెను? యెహోషువ 21 : 43, 45 చర్చించుము.

5. వారు స్వాస్థ్యమును ఎట్టి షరతులపై పొందిరి ?

6. సంతానము ఎవరు ?

7. మనము అబ్రాహాము సంతానమైయుండి, వాగ్దానములకు ఎట్లు వారసులమో వివరించుము ?

8. "క్రీస్తులోనికి" మనమెట్లు ప్రవేశింతుము ?

—o—

# అధ్యాయము 4

## దావీదు సింహాసనపు ఆరంభము

## ( The Origin of David's Throne )

ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి బయటకు వచ్చి వాగ్దాన దేశములోనికి ప్రవేశించిన తరువాత, వారిని 15 మంది న్యాయాధిపతులు 355 సం॥ల పాటు పరిపాలించిరి. న్యాయాధిపతి అనగా రక్షించువాడని ఆరంభములో దీని అర్థము. "ఆ కాలమున యెహోవా వారికొరకు న్యాయాధిపతులను పుట్టించెను. వీరు దోచుకొనువారి చేతిలో నుండి ఇశ్రాయేలీయులను రక్షించిరి" (న్యాయా 2 : 16). ఇశ్రాయేలీయుల పాపములను బట్టి దేవుడు వారిని శత్రువులకు అప్పగించెను. తగిన గుణపాఠమును నేర్చుకొనిన తరువాత న్యాయాధిపతి వారిని రక్షించెడివాడు.

ఆఖరు న్యాయాధిపతియైన సమూయేలు కాలములో అతడు వారికి ప్రముఖ న్యాయాధిపతిగా వ్యవహరించెను. అతడు సంవత్సరమంతయు బేతేలు, గిల్గాలు, మిస్పాలను దర్శించుచు ఆ స్థలములలో గల ఇశ్రాయేలీయులకు న్యాయము తీర్చుచుండెడివాడు. ఇతడు రామాలో గల తన గృహములో నివసించుచు ఇశ్రాయేలీయులకు న్యాయము తీర్చుచు అక్కడ దేవునికి ఒక బలిపీఠమును కట్టెను. (1 సమూ. 7 : 16, 17).

సమూయేలు వృద్ధుడైనప్పుడు తన కుమారులను ఇశ్రాయేలీయుల మీద న్యాయాధిపతులనుగా నియమించగా, "వారు అతని ప్రవర్తనను అనుసరింపక ధనాపేక్షకులై లంచములు పుచ్చుకొని న్యాయమును త్రిప్పివేసిరి. ఇశ్రాయేలీయుల పెద్దలందరు కూడి రామాలో సమూయేలు నొద్దకు వచ్చి - "చిత్తగించుము, నీవు వృద్ధుడవు, నీ కుమారులు నీ ప్రవర్తన వంటి ప్రవర్తన గలవారు కారు గనుక, సకల జనుల మర్యాద చొప్పున మాకు ఒక రాజును నియమింపుమని" (1 సమూ 8 : 5) మనవి చేసిరి.

వారి అభియోగము త్రోసివేయరానిది... (1) సమూయేలు వృద్ధుడు (2) అతని కుమారులు అతని ప్రవర్తనను అనుసరింపలేదు. అయితే వీరి విన్నపమేమి? మాకు ఒక రాజు కావలెను. ఎందుకు? అన్ని దేశములకు రాజు ఉన్నందున మేము కూడ వారివలె నుండవలెనని కోరిరి.

వృద్ధుడైన సమూయేలును ఈవార్త కదల్చివేసెను. సమస్యలలో చిక్కుకొనిన దేవుని పిల్లలు చేయునట్లుగనే అతడు కూడా చేసెను. అనగా దేవుని ప్రార్థించెను. "వారు నిన్ను విసర్జింపలేదుగాని తమ్మును ఏలకుండా నన్నే విసర్జించియున్నారను" మాటలతో దేవుడు సమూయేలును ఓదార్చెను (1 సమూ 8 : 7).

## మన కొరకు పాఠము

### ( Lesson for us )

దీనినుండి గొప్ప సత్యమును నేర్చుకొనగలము. న్యాయ స్థాన విధానమును దేవుడు ఏర్పాటు చేసెను. మాకు దుష్టులగు న్యాయాధిపతులు వద్దు అని ప్రజలు కోరుటలేదు. ఎవరు వారిని నిందింపగలరు ? న్యాయాధిపతులు మాకు అక్కర లేదని వారు చెప్పుచున్నారు. దేవుడు న్యాయాధిపతులను నియమించి నందువలన ఆయనే వారిని తిరస్కరింపవలసి యున్నది. 1 సమూ 12 : 17 చదివి ఈ సంగతి ఎంత తీవ్రమైనదో గమనించుము. "గోధుమ కాలము ఇదే గదా? మీరు రాజును నిర్ణయింపుమని అడిగినందుచేత యెహోవా దృష్టికి మీరు చేసిన కీడు గొప్పదని మీరు గ్రహించి తెలిసికొనుటకై యెహోవా ఉరుములను వర్షమును పంపునట్లుగా నేను ఆయనను వేడుకొనుచున్నాను" (1 సమూ 12 : 17). దేవుని ఏర్పాటును తృణీకరించుట నాడు కీడు కొరకే నేడు కూడ కీడు కొరకే !

ఆరాధనలో పాటలు పాడుట అను స్పష్టమైన ఆజ్ఞను గైకొనక వాయిద్య సంగీతమును చేర్చువారు దేవుని ఆజ్ఞను తృణీకరించుచున్నారు. గనుక అదియు కీడుకొరకే.

రక్షణను గూర్చి బాప్తిస్మపు ఆవశ్యకతను దేవుని

వాక్యమునుండి బోధించుటచేత అలసిపోయిన మానవులు అబద్ధ బోధకులు విశ్వాసమువలన మాత్రమే రక్షణ కలుగు నని బోధించినపుడు యూదులు వలె వారు కూడ దేవుని విసర్జించిన వారగుదురు. అది కూడ దుష్టత్వమే.

ప్రతిస్థానిక సంఘములో పెద్దలు పరిచారకులు నియమింపబడవలెనను దేవుని ప్రణాళికను మానవులు మార్చి వేసినచో వారు కూడ యూదులవలె ఆయనను విసర్జించిన వారగుదురు. అదియును దుష్టత్వమే.

అందరివలె యుండవలెనను అనేకుల యొక్క ప్రేరణ వారిని దేవునికి దూరముగ నాశనమునకు నడిపెను. ఇతరులలో తమ అంతస్తును కాపాడుకొనవలెనను బలమైన కోరిక కొన్ని సందర్భములలో కుటుంబములను కూడ ముక్కలు చేయును. సంఘము లోకానుసారముగా ప్రాముఖ్యతను సంపాదించుకొనుటకు ఆరంభించినప్పుడు దేవుని నుండి దూరమగుటకు మొదటి ప్రయత్నము చేసినట్లగును. పదేపదే ఇట్లు జరుగుట గ్రహింపగలము. "ప్రతివాడు ఇది చేయుచున్నాడని" యావనస్థులు తమ ప్రవర్తనను సమర్ధించుకున్నపుడు అందరి వలె తమకు రాజు కావలెనని కోరిన యూదులు మొదటి తప్పటడుగు వేసినట్లు వీరును చేయుచున్నారు.

ఇతరులు చేయునది మన జీవితములకు ప్రామాణిక ముగా నుండరాదు. దేవుని వాక్యము మాత్రము మనకు కొలబద్దగా నుండవలెను. యూదులు అట్టి ప్రామాణికమును విసర్జించి ఇతరుల క్రియలను తమకు ప్రమాణముగా నెంచు కొందురు. అదే వారిని దేవునికి దూరము చేయును. మనలను కూడ అట్లే నడుపును. ఈ గొప్ప పాఠమును నేర్చుకోవలసిన ఆవశ్యకత మనకు గలదు.

## మొదటి రాజైన సౌలు

### (Saul The First King)

ప్రజలు తనను ఆరాధింపవలెనని దేవుడు నిర్బంధించడు గనుకనే ఇశ్రాయేలీయులకు రాజును అనుగ్రహించినాడు. వారు కోరుకొను రాజు ఎట్టివాడుగా నుండునో సమూయేలుకు ఆయన వివరించెను.

"సమూయేలు తనను, రాజును అడిగిన జనులకు యెహోవా మాటలన్ని వినిపించి ఈలాగున చెప్పెను. మిమ్మును ఏలబోవు రాజు ఎట్టివాడగుననగా, అతడు మీ కుమారులను పట్టుకొని, తన రథములను తోలుటకును తన గుఱ్ఱములను కాపాడుటకును వారిని ఉంచుకొనును, కొందరు అతని రథముల ముందర పరుగెత్తుదురు. మరియు అతడు వారిని తన సైన్యములో సహస్రాధి పతులుగాను పంచదశాధిపతులుగాను నియమించును. తన

భూములను దున్నుటకును వాటి పంట కోయుట్రకును తన యుద్ధాయుధములను తన రథముల సామానులను చేయుటకును వారిని ఏర్పరచుకొనును. మీ కుమార్తెలను భక్ష్యకారి ణులుగాను బోనకత్తెలుగాను రొట్టెలు కాల్చు వానిగాను పెట్టుకొనును. మీ పొలములలోను మీ ద్రాక్ష తోటల లోను ఒలీవ తోటలలోను శ్రేష్టమైన వాటిని తీసికొని తన సేవకుల కిచ్చును. మీ ధాన్యములోను ద్రాక్షపండ్లలోను పదియవ భాగము తీసి తన పరివార జనమునకును సేవకు లకును యిచ్చును. మీ దాసులను మీ పనికత్తెలను మీ పశువులలోను గార్ధభములలోను శ్రేష్టమైన వాటిని పట్టుకొని తన పనికొరకు ఉంచుకొనును. మీ మందలో పదియవ భాగము పట్టుకొనును మీ మట్టుకు మీరు అతనికి దాసులగు దురు" (1 సమూ 8 : 10-17).

రాజు ఎట్టివాడుగా నుండునో వివిధ రకములుగా వివ రించినప్పటికి రాజు కావలెననెడి వారి నిశ్చయము మారకపోయెను. "అయినను జనులు సమూయేలుయొక్క మాటలను చెవిని బెట్టనొల్లక-ఆలాగునకాదు, జనములు చేయు రీతిని మేమును చేయునట్లు మాకు రాజు కావలెననిరి". (1 సమూ 8 : 19, 20).

సౌలు రాజుగానున్నపుడు జరిగిన రెండు సంఘటనలు అతనియొక్క నిజ స్వభావమును మనకు తెల్పుచున్నవి.

అతడు బలి యర్పించుట మొదటి సంఘటన. సమూయేలు వచ్చి బలి అర్పించునని సౌలు నిరీక్షించెను. అయితే ఏదో కారణముచేత సమూయేలు ఆలస్యము చేసినాడు. జనులు చెదరిపోవుట ఫిలిష్తీయులు గుమిగూడుట చూచి సౌలు తానే బలి అర్పించెను. బలి అర్పించు హక్కు కేవలము లేవి గోత్రికులకే గలదనియు సౌలు బెన్యామీను గోత్రికుడనియు గ్రహించుకొనుము. రాజుకూడ దేవుని చట్టమును త్రోసి వేయజాలడు. అట్లు అతడు దేవునికి వ్యతిరేకముగా పాపము చేసెను.

సమూయేలు వచ్చి జరిగిన సంగతిని విన్నపుడు సౌలుకు అతడు దేవుని వాక్కును యిట్లు సెలవిచ్చెను. "నీ దేవుడైన యెహోవా నీకిచ్చిన ఆజ్ఞను గైకొనక నీవు అవివేకపు పని చేసితివి, నీ రాజ్యమును ఇశ్రాయేలీయులమీద సదాకాలము స్థిరపరచుటకు యెహోవా తలచియుండెను. అయితే నీ రాజ్యము నిలువదు. యెహోవా తన చిత్తానుసారమైన యొకని కనుగొని యున్నాడు. నీకు ఆజ్ఞాపించిన దానిని నీవు గైకొనకపోతివి గనుక యెహోవా తన జనులమీద అతనిని అధిపతినిగా నియమించును" (1 సమూ 13:13-14).

అమాలేకీయులను హతము చేయుటకు సంబంధించిన, సౌలు జీవితములో జరిగిన రెండవ సంఘటన దేవుడు అతని రాజ్యమును అంతము చేయుటకు కారణమైనది. దేవుడు

సౌలుతో నీవు వెళ్ళి అమాలేకీయులను సమూలముగా నాశనము చేసి వాటిలో నుండి దేనిని తిరిగి తీసుకొని రావలదని చెప్పెను. ఏలయనగా అట్లు చేయుట యుద్ధ నియమమై యున్నది. సౌలును జనులును కూడి అగగును, గొర్రెలలోను ఎడ్లలోను క్రొవ్విన గొర్రె పిల్లలు మొదలైన వాటిలోను మంచి వాటిని నిర్మూలము చేయక కడగా నుంచి పనికిరాని నీచ పశువు లన్నిటిని నిర్మూలము చేసిరి (1 సమూ. 15:9). సౌలు దేవుని ఆజ్ఞను త్రోసివుచ్చెను. దేవుని ఆజ్ఞ ఎట్టిదైనప్పటికి సౌలు తన యిష్టప్రకారము సమస్తమును జరిగించెను.

"అందుకు సమూయేలు - తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుట వలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను, బలులను అర్పించుట వలన ఆయన సంతోషించునా? ఆలోచించుము. బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము. తిరుగుబాటు చేయుట సోదె చెప్పుటయును పాపముతో సమానము. మూర్ఖతను అగపరచుట మాయా విగ్రహము గృహ దేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జించితివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెనని చెప్పెను" (1 సమూ. 15 : 22, 23).

మానవుని బలహీనతతో చేసిన ఏదో యొక పొరబాటు కాదిది. అతడు స్వేచ్ఛానుసారుడు, లోబడనివాడు, మూర్ఖుడు. అతడు తొట్రుపడుట మాత్రమే గాక తాను చేయు క్రియలను బహిరంగ పర్చెను. అతడు దేవుని విసర్జించెను గనుక రాజుగా నుండకుండ దేవుడతని విసర్జించెను.

## రెండవ రాజు దావీదు

### (David is Second King)

సమూయేలు మరల ఇశ్రాయేలీయుల కొరకు రాజును వెదకబోయెను. "అయితే యెహోవా సమూయేలుతో ఈలాగు సెలవిచ్చెను. అతని రూపమును అతని యెత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టు వాటిని యెహోవా లక్ష్యపెట్టడు; నేను అతని త్రోసివేసి యున్నాను. మనుష్యులు పై రూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టుదురు" (1 సమూ 16:7).

అతడు దేవుని హృదయానుసారుడై యుండవలెను. అతడు సౌలువంటి మూర్ఖుడు గాక తాను పాపి అని గ్రహించినపుడు తన్ను తాను దిద్దుకొనగలవాడై యుండాలి. దావీదు తన పాపమునుగూర్చి దుఃఖముతో దేవునికి మొఱ్ఱపెట్టుట కీర్తన 51 అధ్యాయములో చూడగలము. "నా పాపము ఎల్లప్పుడు నా యెదుటనే యున్నదని" అతడు చెప్పెను. "నీ రక్షణా

నందము నాకు మరల పుట్టించుము. సమ్మతి గల మనసు కలుగజేసి నన్ను దృఢపరుచుము" (12 వచ). సౌలు ఎన్నడు ఇట్టి ప్రార్థన చేయలేదు. అతడు హృదయమందు గర్వించి బహిరంగముగా దేవునికి ఎదురు తిరిగెను. దావీదు మానవ బలహీనతతో పాపము చేసి పవిత్రతకు దూరముగా నుండినను అతడు దేవుని అధికముగా ప్రేమించి ఆయనను సేవింపగోరెను.

ఇట్టి మనుష్యునితో దేవుడు తన సింహాసనమును స్థిరపరచెను. దావీదునుగూర్చి రెండు వచనములు ఈ సంగతిని తెల్పుచున్నవి. "నీ దినములు సంపూర్ణమగునపుడు నీవు పితరులతో కూడ నిద్రించిన తరువాత నీ గర్భములో నుండి వచ్చిన నీ సంతతిని హెచ్చించి, రాజ్యమును అతనికి స్థిరపరచెదను. అతడు నా నామ ఘనత కొరకు ఒక మందిరమును కట్టించును అతని రాజ్య సింహాసనమును నేను నిత్యముగా స్థిరపరచెదను" (II సమూ॥ 7:12, 13).

దావీదుతో సింహాసనము స్థిరపరచబడెను. దావీదును అనుసరించువారందరు అతని సింహాసనముపై కూర్చుండెదురు. సొలొమోను మరణానంతరము రాజ్యము విభజించబడిన తరువాత కూడ యూదా రాజులు దావీదు సింహాసనముపై కూర్చుండిరి. సొలొమోను కుమారుడు రెహబాము అతని వంశములో నుండి వచ్చిన వారు దావీదు సింహాసనమును అధిష్టించిరి. సౌలు పాపము చేయనిచో దేవుడు సింహాసన

మును అతనితోనే స్థిరపరచెడివాడు. గనుక సౌలును వెంబడించువారు అతని సింహాసనముపై కూర్చుందురు.

రెండు నిబంధనలలోను దావీదు సింహాసనమును గూర్చి పేర్కొనబడెను. నేడు యేసు దావీదు సింహాసనాశీనుడై రాజుల రాజుగ తన రాజ్యమును పరిపాలించుచున్నాడు.

## చర్చించుటకు ప్రశ్నలు—అధ్యాయము 4

1. ఆరంభములో న్యాయాధిపతుల పాత్ర ఎట్టిది ?
2. రాజు కావలెనను మనవిని వారి కోరికను గూర్చి చర్చించుము ?
3. నేటి దుష్టత్వమును గూర్చి కొన్ని ఉదాహరణ లిమ్ము ?
4. సౌలు పాపములు, అతడు విసర్జింపబడుటను గూర్చి చర్చించుము ?
5. II సమూ 7:12, 13 ప్రకారము దావీదుతో సింహాసనము స్థిరపరచబడునని చూపుము. ఈ వాక్యము యూదా జనాంగమునకు ఎట్టి అర్థము నిచ్చును ? ఇందు నేడు మనకు ఎట్టి భావము గలదు ?

—o—

## అధ్యాయము 5

# కొన్యా, యెకోన్యా, యెహోయాకీను

## ( Coniah, Jeconiah and Jehoiachin )

ఈ మూడు పేర్లు ఒక వ్యక్తికి చెందినవే. అయితే కొన్యా అను నామముతో ఈతనిని గూర్చి దైవ గ్రంథము ఏమి చెప్పుచున్నదో ప్రత్యేకముగా గమనింతము.

1. యెకొన్యా, కొన్యాగా కుదించి చెప్పబడినది.
   ఎ) కొన్యా యెహోయాకీము కుమారుడు. (యిర్మీయా 22 : 24).
   బి) యెకొన్యా యెహోయాకీము కుమారుడు. (యిర్మీయా 24 : 1).
2. కొన్యా - యెహోయాకీను (II రాజు 24 : 6).

దావీదుతో సింహాసనము స్థిరపరచబడిన తరువాత సొలొమోను రాజాయెను. సొలొమోను దేవుని ఆజ్ఞను మీరి కొనక పరస్త్రీలను వివాహము చేసుకొనుటవలన పాపము చేసినట్లు 1 రాజులు 11 అధ్యాయములో చూడగలము. దేవుడు చెప్పినట్లుగానే ఈ పరస్త్రీలు సొలొమోను హృదయమును యెహోవా నుండి త్రిప్పివేసిరి. సొలొమోను అన్యులైన తన భార్యలు విగ్రహములకు బలులు అర్పించు నిమి

త్తము అనేక ఉన్నత స్థలములను కట్టించెను. ఈ సంగతిని గూర్చి దేవుడు రెండుమార్లు ప్రత్యక్షమై హెచ్చరించి నప్పటికి అతడు ప్రభువు ఆజ్ఞను గైకొనలేదు.

"యెహోవా సెలవిచ్చిన దేమనగా - నేను నీతో చేసిన నా నిబంధనను కట్టడలను నీవు ఆచరింపక పోవుట నేను కనుగొనుచున్నాను గనుక యీ రాజ్యము నీకుండ కుండ నిశ్చయముగా తీసివేసి నీ దాసుని కిచ్చెదను. అయినను నీ తండ్రియైన దావీదు నిమిత్తము నీ దినముల యందు నేను ఆలాగున చేయక నీ కుమారుని చేతిలో నుండి దాని తీసి వేసెదను, రాజ్యమంతయు తీసివేయను; నా దాసుడైన దావీదు నిమిత్తమును నేను కోరుకొనిన యెరూషలేము నిమిత్తమును ఒక గోత్రము నీ కుమారుని కిచ్చెదను" (1 రాజు 11 : 11-13).

దేవుని వాగ్దానమును బట్టి అయన పది గోత్రములను తీసివేసెను దావీదు సింహాసనమందు కూర్చుండు వానికొరకు ఒక గోత్రమును మిగిల్చెను. ఇశ్రాయేలీయుల - రాజు లెవ రును దావీదు సింహాసనముపై కూర్చుండలేదు. రెహాబాము నుండి కొన్యా వరకు 19 మంది రాజులు గలరు. వారిలో కొందరు మంచివారు మరి కొందరు చెడ్డవారు. అయినను వారందరు దావీదు సింహాసనముపై కూర్చుండిరి.

## యిర్మీయా 22 : 24-30.

( Jeremiah 22 : 24-30 )

"యెహోవా సెలవిచ్చునదేమనగా - యూదా రాజైన యెహోయాకీము కుమారుడగు కొన్యా నా కుడి చేతికి శిఖా ఉంగరముగా ఉండినను దాని మీదనుండియు నిన్ను ఊడదీసి వేసెదనని నా తోడని ప్రమాణము చేయుచున్నాను. నీ ప్రాణమును ఎవరు తీయ జూచుచున్నారో నీ వెవరికి భయపడుచున్నావో వారి చేతికి, అనగా బబులోను రాజైన నెబుకద్నెజరు చేతికిని కల్దీయుల చేతికిని నిన్ను అప్పగించుచున్నాను. నిన్నును నిన్ను కనిన నీ తల్లిని మీ జన్మభూమి కాని పరదేశములోనికి విసరివేసెదను, మీరు అక్కడనే చచ్చెదరు. వారు తిరిగి రావలెనని బహుగా ఆశపడు దేశమునకు వారు తిరిగి రారు. కొన్యా అను ఇతడు హేయమైన ఓటికుండ వంటివాడా? పనికి మాలిన ఘటమా? అతడును అతని సంతానమును విసరివేయబడి, తామెరుగని దేశములోనికి ఏల త్రోయబడిరి? దేశమా, దేశమా, దేశమా యెహోవా మాట వినుము. యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - సంతానహీనుడనియు, తన దినములలో వర్ధిల్లని వాడనియు ఈమనుష్యుని గూర్చి వ్రాయబడి; అతని సంతానములో ఎవడును వర్ధిల్లడు, వారిలో ఎవడును దావీదు సింహాసనమందు కూర్చుండడు; ఇక మీదట ఎవడును యూదాలో రాజుగా నుండడు".

దావీదు సింహాసనముపై ఆఖరుగా కూర్చొనిన వ్యక్తి కొన్యా అని ఈ క్రింది వచనములను జాగ్రత్తగా పరిశీలించుట వలన తెలియుచున్నది. దావీదు సింహాసనమును నిత్యముగా స్థిరపరచెదనని దేవుడు వాగ్దానము చేసెను ఈ సంగతి ప్రాముఖ్యమైనది.

కొన్యా అతని తల్లి అతని సంతానము బబులోనుకు నెబుకద్నెజరుచే చెరగొని పోబడుదురనియు అక్కడనే మర ణింతురని వ్రాయబడినది. "సంతాన హీనుడని" ఈ మను ష్యుని గూర్చి వ్రాయుమని 30 వచనము తెల్పుచున్నది. అతనికి సంతానము లేదని ఈవాక్య భావము కాదు ఏల యనగా కొన్యా సంతానమును గూర్చి 29 వచనములో పేర్కొనబడినది. దావీదు సింహాసనముపై అతని సంతానము వారు కూర్చుండరని దీని భావము. దావీదు వంశమునుండి చివరగా రాజైన వ్యక్తి కొన్యా.

## యెహెజ్కేలు 21 : 25-27.

**( Ezekiel 21:25-27 )**

"గాయ పడినవాడా, దుష్టుడా, ఇశ్రాయేలీయులకు అధిపతీ, దోష సమాప్తి కాలమున నీకు తీర్పు వచ్చియున్నది. ప్రభువైన యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు: "తలా టమును తీసివేయుము కిరీటమును ఎత్తుము" ఇది యికను

ఇట్లుండదు. ఇక మీదట నీచుని ఘనునిగాను ఘనుని నీచును గాను చేయుము, నేను దానిని పడద్రోయుదును పడద్రోయుదును పడద్రోయుదును; దాని స్వాస్థ్యకర్త వచ్చువరకు అదియు నిలువదు, అప్పుడు నేను దానిని అతని కిచ్చెదను".

"తలాటమును తీసి వేయుము కిరీటమును ఎత్తుము" అని దేవుడు చెప్పుచున్నాడు. ఈ పదములు బలము, అధికారము లకు సాదృశ్యములుగా నున్నవి. కోన్యాగాని అతని కుమారులు గాని రాజుగా నుండరు. దాని స్వాస్థ్యకర్త వచ్చువరకు కిరీటము తీసివేయబడును. అతడు వచ్చునపుడు నేను దానిని అతని కిచ్చెదను. తుదకు స్వాస్థ్యకర్త మాత్రము దావీదు సింహాసనమును అధిష్టించును.

## హోషేయ 3 : 4-5.

## ( Hosea 3:4-5 )

"నిశ్చయముగా ఇశ్రాయేలీయులు చాలా దినములు రాజు లేకయు అధిపతి లేకయు బలి నర్పింపకయు నుందురు. దేవతా స్తంభమునుగాని ఏఫోదునుగాని గృహ దేవతలను గాని యుంచుకొనకుందురు. తరువాత ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చి తమ దేవుడైన యెహోవా యొద్దను తమ రాజైన దావీదు నొద్దను విచారణ చేయుదురు. ఈ దినముల అంత మందువారు భయభక్తులు కలిగి యెహోవా అనుగ్రహము నొందుటకై ఆయన యొద్దకు వత్తురు".

ఇశ్రాయేలీయులు బబులోను నుండి వచ్చినప్పుడు వారికి రాజు లేడు. యూదులు రోమీయుల నుండి యేసు తట్టు తిరుగుటకు ఇదొక కారణము. వారికి రాజు లేనందున మరణ శిక్షను విధించు అధికారమును రోమీయుల చేతిలో నుంచుకొనిరి. "చాలా దినములు" వారు రాజు లేకయుందురు. కొన్నాళ్ళ ఆఖరు రాజైనప్పటికి "స్వాస్థ్యకర్త" వచ్చి కిరీటమును పొందును.

## యెహెజ్కేలు 37:23-24.

### ( Ezekiel 37:23-24 )

"వారిని ఏక జనముగా చేసి, వారికందరికి ఒక రాజునే నియమించెదను. తమ విగ్రహముల వలనగాని తాము చేసి యున్న హేయ క్రియల వలనగాని యే అతిక్రమ క్రియల వలనగాని వారిక మీదట తమ్మును అపవిత్రపరచుకొనరు; తాము నివసించిన చోట్లన్నిటిలో వారు మానక పాపములు ఇక చేయకుండ వారిని రక్షించి వారిని పవిత్ర పరచెదను, అప్పుడు వారు నా జనులగుదురు, నేను వారి దేవుడనై యుందును. నా సేవకుడైన దావీదు వారికి రాజవును, వారి కందరికి కాపరి యొక్కడే యుండును, వారు నీ విధులను అనుసరింతురు, నీ కట్టడలను గైకొని ఆచరింతురు."

యూదులు బబులోను చెరలో ఉండగా ఇక మీదట ఎన్నడు విగ్రహారాధన చేయరాదను పాఠమును నేర్చుకొనిరి. నేటివరకు వారు విగ్రహములను పూజింపరు. అయితే దావీదు వారికి రాజవునను మాటలో అర్థమేమి ? సింహాసనమును గూర్చి దేవుడు వాగ్దానము చేసిన దావీదు కాదితడు ఏలయనగా ఇతడు అనేక సంవత్సరములకు పూర్వమే మరణించెను. "అతడే స్వాస్థ్యకర్త," అతడే వారికి రాజుగా నుండునని ఈవాక్య భావమైయున్నది.

## యేసు నేడు దావీదు సింహాసనాసీనుడై యున్నాడు

### (Jesus is Now on David's Throne)

యేసు ఆకస్మికముగా రాజు కాలేదు గాని ఆ సంగతి ప్రణాళిక ప్రకారము ముందుగా తెల్పిన రీతిగనే సంభవించెను.

"దూత - మరియా, భయపడకుము; దేవుని వలన నీవు కృప పొందితివి. ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అని పేరు పెట్టుదువు; ఆయన గొప్ప వాడై సర్వోన్నతుని కుమారుడన బడును; ప్రభువైన దేవుడు తన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును; ఆయన రాజ్యము అంతములేనిదై యుండునని ఆమెతో చెప్పెను" (లూకా 1:30-33).

ఈ లేఖనమును బట్టి కిరీటమును పొందు హక్కు క్రీస్తుకు గలదని మనకు ఖచ్చితముగా తెలియును. ఈ విధముగా దావీదు వారికి రాజుగా నుండగలడు. కొన్యా చెరగొనిపోబడి నప్పటినుండి యేసు దావీదు సింహాసన మధిష్టించు వరకు యూదులకు రాజు లేకపోయెను.

దావీదు సింహాసన మధిష్టించుటకు యేసు మృతులలో నుండి లేచెననియు నేడు ఆయన దేవుని కుడిపార్శ్వమున ఆసీనుడాయెనని మొదటి సువార్త ప్రసంగము తెల్పుచున్నది. భూమ్యాకాశములలో ఆయనే సర్వాధికారముగల రాజు. పేతురు దావీదు మాటలను పేర్కొనుచు అతడు (దావీదు) తనను గూర్చి తాను చెప్పుకొనక క్రీస్తును గూర్చి యీ మాటలాడెను. "సహోదరులారా, మూలపురుషుడగు దావీదును గూర్చి మీతో నేను ధారాళముగా మాటలాడవచ్చును. అతడు చనిపోయి సమాధి చేయబడెను; అతని సమాధి నేటివరకు మన మధ్య నున్నది. అతడు ప్రవక్తయై యుండెను గనుక అతని గర్భఫలములో నుండి అతని సింహాసనము మీద ఒకని కూర్చుండబెట్టుదును అని దేవుడు ప్రమాణపూర్వకముగా ఒట్టు పెట్టుకొనిన సంగతిని అతడెరిగెను" (అ.కా. 2:29. 30).

యేసు రాజగుటకు రాబోవుట లేదు. నేడు ఆయన దావీదు సింహాసనాశీనుడై యున్నాడు. అంతము వచ్చి

నప్పుడు "ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును" (1 కొరింధి 15:24). అంతములో అధికారము, బలము ఆధిపత్యములు చేపట్టు నిమిత్తము యేసు రావడములేదు. సమస్తమైన ఆధిపత్యమును బలమును, అధికారమును కొట్టివేయుటకు ఆయన వచ్చునని పౌలు చెప్పుచున్నాడు.

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 5

1. మూడు పేర్లు ఒకే వ్యక్తికి చెందునని నిరూపించుము ?
2. యిర్మియా 22 : 24-30 భాగమును చర్చించి దావీదు సింహాసనముపై గల ఆఖరు రాజు యెకొన్యా అని గ్రహించుము.
3. యెహెజ్కేలు 21:25-27ను చర్చించుము.
4. హోషేయ 3 : 4-5 ను యూదులకు వర్తింపజేసి క్రీస్తు కాలములో వారిపై గల పరిమితులను గూర్చి చర్చించుము.
5. బబులోను చెరవలన చివరకు ఎట్టి పాఠమును యూదాలు నేర్చుకొనిరి ?
6. లూకా 1 : 30-33, అ.కా. 2:29-30 నుండి ఎవరు నేడు కిరీటమును పొంది దావీదు సింహాసనాశీనులుగా నుండిరో చూడుము ?

## అధ్యాయము 6

# నీ రాజ్యము వచ్చుగాక

### ( Thy Kingdom Come )

"యోహాను తన శిష్యులకు ప్రార్థన చేయుట నేర్పినట్లే అపొస్తలులు కూడ యేసును ప్రార్థించుట నేర్పుమని కోరిరి. ఆయన వారి మనవిని బట్టి మాదిరి ప్రార్థనను వారికి నేర్పెను. అదియొక నమూనా ప్రార్థన. ఈ ప్రార్థన చేయుమని యేసు వారికి చెప్పలేదుగాని ఈలాగున ప్రార్థించుమని చెప్పెను.

పరిధి, లోతు, భావము, చొరవలకు ఈ ప్రార్థన మాదిరి వంటిదని చెప్పవచ్చును. ముప్పది సెకనులలో ఈప్రార్థన చదువగలిగినను మన ప్రతి అవసరమును గూర్చి ఇందుగలదు. మన జీవితము యొక్క ప్రాముఖ్యత ఎచ్చట గలదో దానిని గూర్చి ఈప్రార్థన మనకు తెల్పుచున్నది.

"పరలోక మందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడుగాక; నీ రాజ్యము వచ్చుగాక; నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా ఋణస్థులను మేము క్షమించి యున్న ప్రకారము మా

ఋణములను క్షమించుము, మమ్మును శోధనలోనికి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుము. ఎందుకనగా రాజ్యము, బలము, మహిమ నిరంతరము నీవై యున్నావు, ఆమెన్" (మత్తయి 6 : 9-13).

రాబోవుచున్న రాజ్యమును గూర్చి అపొస్తలులు నిశ్చయముగా ప్రార్థింప వలసి వచ్చెను. II తిమో 4:1 లో పౌలు చెప్పిన భావము మనలో వుంటేనే తప్ప అట్లు చేయుట మనకు తగదు. రాజ్యము అపొస్తలులకు భవిష్యత్ లోనే గలదుగాని మనకు అట్లులేదు. రాజ్యము వచ్చియుండగా మనమెట్లు అది రావలెనని ప్రార్థింతుము? రాజ్యమును గూర్చి అనేక రీతులుగా మనము ప్రార్థింప వచ్చునుగాని ఈ సందర్భములో యేసు భావించిన రీతిలో మనము ప్రార్థించుట తగదు. రాజ్యము వచ్చియున్నందున దాని యెదుగుదల, పరిశుద్ధత, పరిపూర్ణత కొరకు మాత్రమే ప్రార్థించవలెను.

1) రాజ్యము భవిష్యత్తులో గలదని బాప్తిస్మ మిచ్చు యోహాను ప్రకటించెను (మత్త 3 : 1-2).

2) రాజ్యము సమీపముగా నున్నదని యేసు గూడ బోధించెను. (మత్త 4 : 17).

3) అపొస్తలులుగూడ రాజ్యము సమీపములో గలదని బోధించిరి (మత్త 10 : 5-6).

4) డెబ్బది మంది శిష్యులు కూడ రాజ్యము సమీపములో గలదని బోధించిరి (లూకా 10 : 9).

రాజ్యము భవిష్యత్తులో గలదని ఈ లేఖనము లన్నియు బోధించుచున్నవి. ఆ రాజ్యము వచ్చిన తరువాత కూడ అది భవిష్యత్తులో గలదని బోధించుట అక్రమము.

రాజ్యస్థాపన వాయిదా వేయబడినది, ఎందువలననో యేసు తాను వాగ్దానము చేసిన రాజ్యమును స్థాపింప లేకపోయెను అనునది వెయ్యేండ్ల పరిపాలనా వాదుల ప్రధానాంశము. రాజ్యము ఎప్పుడు స్థాపించబడినదో ఖచ్చితముగా చూపుట ద్వారా ఈ బోధ అసత్యమని నిరూపింప వచ్చును. రాజ్యస్థాపనను గూర్చి సాక్ష్యం చెప్పుచున్న మూడు ప్రధానాంశములు ఈ క్రింద పేర్కొనబడినవి.

## 1. రాజ్యము బలముతో వచ్చును (మార్కు 9:1)

**(The Kingdom will Come with Power. MK 9 : 1)**

"మరియు ఆయన - ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు మరణము రుచి చూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానను."

క్రీ. శ. 32 లో యేసు తన యొద్ద నిలిచి యున్న వారితో దేవుని రాజ్యము బలముతో వచ్చుట చూచువరకు

మీలో కొందరు మరణింపరని చెప్పెను. ఆయన రాజ్యమును గూర్చి సత్యము చెప్పెను? లేదా క్రీ॥ శ॥ 32లో యేసుతో మాటలాడిన ప్రజలు నేటికి సజీవులుగా నున్నారా? బైబిలు మతిహీన గ్రంథముగాక సంపూర్ణ వివరణ నిచ్చు గ్రంథమై యున్నది. రాజ్యమును గూర్చి యేసు సత్యము చెప్పినందున ఆ మనుష్యులు జీవించి యున్నపుడే రాజ్యము వచ్చినది. సుమారు రెండువేల సం॥ములు వయస్సుగల మనుష్యులు మనమధ్య లేరు.

ఇంకను రాజ్యము రాకున్నను లేదా రాజ్యము వచ్చుటను గూర్చి యేసు చెప్పకున్నను ఆనాటి ప్రజలు నేటికిని సజీవులుగా నుందురు. విశ్వాసులు ఈ రెండు అంశములలో దేనిని అంగీకరించుటకు సిద్ధముగా లేరు.

రాజ్యము బలముతో వచ్చునని యేసు చెప్పిన సంగతిని గమనించుము. సూక్ష్మముగా చెప్పవలెననిన "బలము" ఎప్పుడు వచ్చెనో తెలిసికొన్నచో రాజ్యము ఎప్పుడు వచ్చెనో గ్రహింపగలము.

## 2. పరిశుద్ధాత్మతో బలము (శక్తి) వచ్చును (అ.కా. 1 : 8)

(The power will come with the Holy Spirit (Acts 1: 8)

"అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి పొందెదరు గనుక మీరు యెరుషలేములోను,

యూదయ సమరయ దేశము లందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని వారితో చెప్పెను".

రాజ్యము బలముతో వచ్చును గనుక ఎప్పుడు బలము వచ్చెనో తెలిసికొనవలసి యున్నది. ఏలయనగా రాజ్య స్థాపన దీనితో ముడి పడియున్నది. పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందెదరని ఈ వాక్యము తెల్పుచున్నది. పరిశుద్ధాత్మ ఎప్పుడు వచ్చెనో తెలుసుకొనినచో రాజ్యము బలముతో ఎప్పుడు వచ్చెనో గ్రహించగలము. ఏలయనగా ఈ మూడును ఒకేసారి రావలసియున్నది.

పోస్టాఫీసువద్ద ముగ్గురు స్నేహితులను కలిసికొని, డేనియల్ నీవు పోస్టాఫీసుకు ఎప్పుడు వచ్చావు అని అడిగావని అనుకుందాము. డేవిడ్ వచ్చినప్పుడే నేను వచ్చానని అతడు జవాబు చెప్పాడు. డేవిడ్ నీవెప్పుడు వచ్చావు అని అడిగినచో పాల్ వచ్చినపుడే వచ్చానని జవాబు యిచ్చెను. కావున వారిలో ఏ ఇరువురు వచ్చిన సమయమునైనా కనుగొనినచో అందరు వచ్చిన సమయాన్ని తెలుసుకొనవచ్చు.

రాజ్యము, పరిశుద్ధాత్మ, బలము (శక్తి) ఒకేసారి వచ్చునని మార్కు 9:1, అ.కా. 1:8 ని బట్టి తెలియుచున్నది. గనుక పై మూడు అంశముల రెండింటియొక్క రాకడ సమయాన్ని కనుగొనినచో మూడు అంశముల రాకడ సమయాన్ని తేలికగా గ్రహించు కొనగలము.

# 3. పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ వచ్చెను (అ. కా. 2 : 1-4)

**(The Holy Spirit came on Pentecost (Acts 2 : 1-4)**

"పెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండి యున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వాలగ అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడ సాగిరి!

అది ఏ దినమో నీవు గమనించితివా ? పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ వచ్చెను. రాజ్యము పెంతెకోస్తు దినమున వచ్చెనని దీని భావము.

1) రాజ్యము బలముతో వచ్చును.
2) పరిశుద్ధాత్మ వచ్చినప్పుడు శక్తినొందెదరు.
3) పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ వచ్చెను.

క్రీ॥శ॥ 33 సం॥రం॥ పెంతెకోస్తు దినమున పరిశుద్ధాత్మ వచ్చెననునది నిర్వివాదాంశము. మీలో కొందరు మరణింపక

మునుపే రాజ్యము బలముతో వచ్చునని యేసు తనయొద్ద నిలిచియున్నవారితో చెప్పిన ఒక సంవత్సరము తరువాత ఈ సంఘటన జరిగెను.

4) మీరు జీవించి యుండగానే రాజ్యము బలముతో వచ్చునని యేసు చెప్పిన సంగతి సత్యమైయున్నది. ఏలయనగా రాజ్యము వచ్చెను.

అ. కా. 2 అధ్యాయములోని పెంతెకొస్తు పండుగకు మునుపు రాజ్యమును గూర్చి వ్రాయబడిన ప్రతివాక్యము భవిష్యత్తును సూచించుచుండగా తదుపరి పేర్కొనిన వాక్యములు రాజ్యము యొక్క ఉనికిని గూర్చి తెల్పుచున్నవి. యేసు, యోహాను, పండ్రెండు మంది అపొస్తలులు మరియు 70 మంది శిష్యులు గూడ రాజ్యము భవిష్యత్తులో గలదని బోధించిరి. అది భవిష్యత్తులో గలదని పెంతెకొస్తు నాటి నుండి ఎవరును బోధింపలేదు.

సుమారు క్రీ॥ శ॥ 64 లో పౌలు రాజ్యమును గూర్చి కొలస్స సంఘమునకు వ్రాసెను. "ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారము నుండి విడుదలచేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను" (కొలస్స 1 : 13). పౌలు పొరబడెనని నీవనుకొనుచున్నావా ? వారు రాజ్యములో ఉన్నారా? లేదా ? ఇంకను

రాజ్యము రాకడ భవిష్యత్తులో యున్నచో పౌలు పొర బడెనని చెప్పవచ్చును. అంతేగాక పౌలు దైవావేశము వలన అనగా పరిశుద్ధాత్మ పూర్ణుడై వ్రాసినందున పరిశుద్ధాత్ముడు కూడ పొరబడెనని చెప్పవలసివచ్చును (ఎఫెసి 3 : 3-5). అట్టి సంగతిని ఎవరు నమ్మగలరు ?

కావున అపొ. కార్యములు 2వ అధ్యాయములో పెంతెకొస్తు నాడు రాజ్యము స్థాపింపబడెను. క్రీ॥ శ॥ 64లో కొలస్స సంఘమునకు పౌలు వ్రాసినట్లుగ, కొలస్స సంఘము పౌలుతో సహా ఆ రాజ్యములో సభ్యులుగా నుండిరి.

క్రీ॥ శ॥ 70 లో యెరుషలేము దేవాలయ నాశనము నకు స్వల్పవ్యవధి ముందు హెబ్రీ గ్రంథము వ్రాయబడె నని నమ్ముదురు. ఈ సంగతి సత్యమేనని ఆ గ్రంథమూల పాఠమును బట్టి గ్రహించగలము. గ్రంథకర్త పండ్రెండవ అధ్యాయములో "ఆ ప్రజలు కొండను తాకుటకు వచ్చి యుండలేదు" అని సీనాయి పర్వతము మీద సంఘటనను గూర్చి వివరించుచు "ఇప్పుడైతే మీరు సీయోనను కొండ కును పరలోకపు యెరుషలేము నొద్దకును వచ్చియున్నారని" తెల్పుచు పిమ్మట క్రైస్తవ యుగమును గూర్చి వివరించి నాడు.

"అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవకృప కలిగియుందము; ఆ కృప కలిగి వినయ భయభక్తు

లతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము" (హెబ్రీ12:28). క్రీ॥ శ॥ 70 సం॥నకు మునుపే మనము రాజ్యమును పొంది యున్నామని గ్రంథకర్త చెప్పుచున్నాడు. రాజ్యము రాకుండ రాజ్యము వచ్చెనని ఒక దైవావేశపు గ్రంథకర్త యిచ్చు వివరణ సరియైనది కాదని ఏల సందేహింపవలెను? పరిశుద్ధాత్ముడు గ్రంథకర్తను హెబ్రీయులకు అసత్యమును తెల్పుటకు ప్రేరేపించెనా. నిశ్చయముగా కాదు, క్రీ॥ శ॥ 33 వ సం॥లో అనగా క్రీ॥ శ॥ 70 సం॥నకు ముందే పెంతెకోస్తు నాడు రాజ్యము స్థాపింపబడెను. ఆ రాజ్యమును హెబ్రీ క్రైస్తవులు పొంది దానిలో యుండిరి. దీనిలో వింత ఏమిలేదు.

మొదటి శతాబ్దాంతమునకు ముందే ప్రకటన గ్రంథము వ్రాయబడెను. క్రీ॥ శ॥ 96 సం॥లో ఈ గ్రంథము వ్రాయబడెనని అంగీకరించబడెను; క్రీ॥ శ॥ 70లో యెరుషలేము నాశనమునకు మునుపు ఈ గ్రంథము వ్రాయబడెనని చివరగా అనేకులు అంగీకరించుచున్నారు. ఏది ఏమైనప్పటికి అపొస్తలుడైన యోహాను ఆసియాలోని ఏడు సంఘములకు వ్రాయుచు తాను వారితోబాటు రాజ్యములోయున్నానని స్పష్టీకరించెను.

"మీ సహోదరుడను, యేసును బట్టి కలుగు శ్రమలోను రాజ్యములోను సహనములోను పాలివాడనైన యోహానను

నేను దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు ద్వీపమున పరవాసినైతిని" (ప్రక 1 : 9). "రాజ్యములో ఉన్నానని" అతడు చెప్పెను. అతడు ఉండెనా ? అతడు పొరబడెనా ? పరిశుద్ధాత్ముడు పొరబడెనా ? రాజ్యము యింకను రాకపోయినచో అతడెట్లు అందులో యుండెను ? అతడు రాజ్యములో ఉండెననునది సత్యము. ఏలయనగా రాజ్యము క్రీ॥శ॥ 33 సం॥లో పెంతెకోస్తు దినమున స్థాపించబడెను.

రాజ్యము రాకపోయినచో ఎవరికి ప్రభురాత్రి భోజనములో పాలు పొందు హక్కు లేదను సత్యమును ఎన్నడైనా యోచించితివా? ప్రభురాత్రి భోజనమును ఆయన ఎక్కడ యుంచెనో గమనింపుము.

"గనుక నా తండ్రి నాకు రాజ్యమును నియమించినట్టుగా రాజ్యములో నా బల్లయొద్ద అన్నపానములు పుచ్చుకొని, సింహాసనములమీద కూర్చుండి ఇశ్రాయేలు పండ్రెండు గోత్రములవారికి మీరు తీర్పు తీర్చుటకై, నేనును మీకు రాజ్యమును నియమించుచున్నాను" (లూకా 22 : 29, 30). సంఘ సభ్యులు కానివారు ప్రభురాత్రి భోజనములో పాలు పొందవచ్చునా? అనేకులు ఈ ప్రశ్నను అడుగుదురు ? తప్పకుండ వారు పాలు పొందవచ్చును. అయితే అట్లు పాలు పొందుటద్వారా క్రైస్తవులకు వచ్చు దీవెన అన్యులకు

రాదు. కావున వారు తప్పిపోయినవారును రక్షణ లేనివారును అగుదురు. నిజానికి అన్యులు ఈ విందులో పాలు పొందరాదు. ప్రభురాత్రి భోజనము రాజ్యములో యున్నందున అందులో లేనివారు దానిలో పాలు పొందరాదు.

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 6

1. మాదిరి ప్రార్థనను మనమేల చేయరాదు ?
2. యోహాను, యేసు, పండ్రెండుగురు అపొస్తలులు మరియు 70 మంది శిష్యులు రాజ్యము భవిష్యత్తులో గలదని బోధించుట ఎట్లు సరియైనది? అదే బోధ నేడు మనము చేసినచో అదెట్లు తప్పుగా నుండగలదు ?
3. రాజ్యపు రాకడ వాయిదా వేయబడినదను సిద్ధాంతము వలన ఏర్పడు పరిణామము లెట్టివి ?
4. రాజ్యము ఎప్పుడు వచ్చునో సూచించు వచనములను పరిశీలించుము ?
5. రాజ్యము నేడు గలదని నిరూపించుము ? కొలస్స 1:13, హెబ్రీ 12:28, ప్రక 1:9.

—o—

# అధ్యాయము 7

## మత్తయి 24 అధ్యా॥ మరియు దేవాలయము

### ( Matthew 24 and the Temple )

మత్తయి 24వ అధ్యాయము కంటె తరచుగా తప్పుగా వినియోగించు లేఖన భాగ మేదియును లేదు. శిష్యులు యేసుకు దేవాలయపు కట్టడములను చూపుటతో యీ అధ్యాయము ఆరంభమగును. "అందుకాయన - మీరు ఇవన్నియు చూచు చున్నారుగదా; రాతిమీద రాయి యొకటియైనను ఇక్కడ నిలిచియుండకుండ పడద్రోయబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" అన్నప్పుడు వారు బహుగా ఆశ్చర్యపడి యుండవచ్చును. అనగా అది సర్వనాశనమును తెల్పు చున్నది.

అద్భుత సౌందర్యవంతగు దేవాలయమును గూర్చిన ఇట్టి కఠినమగు మాటల యొక్క భావమును శిష్యులు తెలిసికొనగోరిరి. "ఆయన ఒలీవ కొండమీద కూర్చుండి యున్నప్పుడు శిష్యులాయన యొద్దకు ఏకాంతముగా వచ్చి - ఇవి ఎప్పుడు జరుగును? నీ రాకడకును ఈ యుగ సమాప్తికిని సూచన లేవి? మాతో చెప్పుమనిరి" (3 వచ).

మూడు సంగతులను వారు అడిగిరి :

1. ఇవి ఎప్పుడు జరుగును ?

2. నీ రాకడకు సూచన ఏమి ?

3. ఈ యుగ సమాప్తికి సూచన ఏమి ?

వారి మనస్సులో ఈ మూడు సందేహములు ఒకేసారి పుట్టి యుండవచ్చును. వారికి ఏ సందేహము కలిగినదో అదే నిజమై దేవాలయ పతనము చెందినది.

ఈ సందర్భములో యేసు మొదటి ప్రశ్నకు 'జవాబిచ్చుచు దేవాలయమును గూర్చి దాని నాశనమును గూర్చి తెల్పినాడు. వచ 5-15 లలో నాశనమునకు ముందు సంభవించు కొన్ని సూచనలను వివరించినాడు. అయితే అవి క్రీ॥ శ॥ 70 సం॥లో సంభవించినవి. ఈ వచనములు ప్రదివి ఈ క్రింది సంగతులు గమనించుము.

1. అనేకులు నేనే క్రీస్తునని చెప్పుకొందురు.
2. యుద్ధములను గూర్చియు యుద్ధ సమాచారములను గూర్చియు విందురు.
3. రాజ్యము మీదికి రాజ్యము లేచును
4. కరువులును
5. వేదనలు
6. భూకంపములను గూర్చియు విందురు.
7. జనులు మిమ్మును శ్రమల పాలుచేసి చంపెదరు. నా నామము నిమిత్తము మీరు ద్వేషింపబడుదురు.

8. ఒకని నొకడు అప్పగించి యొకని నొకడు ద్వేషింతురు.

9. అబద్ధ ప్రవక్తలుందురు.

10. అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును.

11. సకల జనములకు సువార్త ప్రకటింపబడును.

12. దానియేలు ద్వారా పలుకబడిన నాశనకరమగు హేయ వస్తువును మీరు చూచెదరు.

ఈ సూచనలలో కొన్నిటిని గూర్చి ఖచ్చితముగా చెప్పలేము. ఉదాహరణకు కరువు ఎంత మట్టుకు విస్తరించును? ఎన్ని భూకంపములు సంభవించును? ఇట్టి సూచనలను కొందరు అపార్థము చేసికొన వచ్చును. యేసు చెప్పిన ఈ సంగతులు నెరవేరుటకు మునుపు ఎంత బలముగ యుద్ధములను గూర్చిన వదంతులను విందుము? ఈ సంగతులను అపార్థము చేసుకొన వీలుగలదు. ఇవి జరుగవలసి యున్నదిగాని అంతము వెంటనే రాదని యేసు చెప్పెను (6 వచ).

ఈ సూచనలు మెరుపలేము నాశనమును సూచించుచున్నవి. పైన పేర్కొనిన సూచనలన్నియు ప్రాముఖ్యమైనవైనను దానియేలు పలికిన నాశనకరమగు హేయ వస్తువును గూర్చి పొరబాటు పడము. ఈ సూచన దేనిని సూచించుచున్నది? వారేమి చూతురు?

# దానియేలు 9:24-27 మరియు డెబ్బది వారములు

## ( Daniel 9:24-27 and Seventy weeks )

"నీ జనమునకును పరిశుద్ధ పట్టణమునకును డెబ్బది వారములు విధింపబడెను" (24వ) ఇందు ఆరు సంగతులు పేర్కొనబడినవి.

1. తిరుగుబాటును మాన్పుట
2. పాపమును నివారణ చేయుట
3. దోషము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుట
4. యుగాంతము వరకుండు నీతిని బయలు పరచుట
5. దర్శనమును ప్రవచనమును ముద్రించుట
6. అతి పరిశుద్ధ స్థలమును అభిషేకించుట.

ఈ భూమిపై క్రీస్తుయొక్క పరిచర్యతో ఈ సంగతులు ముడిపడి యున్నవని గ్రహింపగలము. అలంకార రీతిగా వ్రాయ బడిన డెబ్బది వారముల ఆరంభ స్థలమును గూర్చి 25 వచన ములో గలదు. "యెరుషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అభిషిక్తుడగు అధిపతి వచ్చువరకు ఏడు వారములు పట్టునని స్పష్టముగా గ్రహిం చుము. అరువదిరెండు వారములు తొందరగల సమయము లందు పట్టణపు రాజవీధులును కందకములును మరల కట్ట బడును".

యెరూషలేమును తిరిగి కట్టవలెనను ఆజ్ఞ బయలుదేరి నప్పటి నుండి అభిషిక్తుడు వచ్చువరకు అరువది తొమ్మిది వారములు. "ఈ అరువదిరెండు వారములు జరిగిన పిమ్మట ఏమియు లేకుండ అభిషిక్తుడు నిర్మూలము చేయబడును" (26 వచ). తన నిమిత్తము గాక మన కొరకు యేసు మరణించుటను గూర్చి ఈ వచనము తెల్పుచున్నది. ఏలయనగా ఆయన పాపము లేనివాడు (1 పేతురు 2 : 22). గనుక సర్వలోకము కొరకు ఆయన మరణించినాడు (యోహాను 3 : 16).

## ఆఖరు వారము

## ( The Final Week )

"అతడు ఒక వారము వరకు అనేకులకు నిబంధనను స్థిరపరచును, అర్ధ వారమునకు బలిని నైవేద్యమును నిలిపి వేయును. హేయమైనది నిలుచువరకు నాశనము చేయువాడు వచ్చును. నాశనము చేయువానికి రావలెనని నిర్ణయించిన నాశనము ముగించు వరకు ఈలాగున జరుగును" (దాని 9:27).

## 1. అతడు వారము వరకు నిబంధనను స్థిరపరచును

## (He will Confirm the Covenant for One Week)

అతడెట్లు నిబంధనను స్థిరపరచును? అద్భుతములు చేయుటద్వారా ఆయన స్థిరపరచెను. అపొస్తలులును వారి

చేత హస్త నిక్షేపణ పొందినవారును కూడ అద్భుతములు చేయుటద్వారా నిబంధన స్థిరపరచబడెను. "వారు బయలుదేరి వాక్యమంతట ప్రకటించిరి. ప్రభువు వారికి సహకారుడై యుండి, వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియల వలన వాక్యమును స్థిరపరచుచుండెను" ఆమెన్ (మార్కు 16 : 20). నీళ్ళను ద్రాక్షారసముగా మార్చుటతో అలంకార రీతిగా పలుకబడిన 'ఆఖరువారము' ఆరంభింప బడుట ద్వారా సూచక క్రియలన్నిటిచేత వాక్యము స్థిర పరచబడెను. క్రీ॥ శ॥ 30 సం॥లో యేసు నీళ్ళను ద్రాక్షా రసముగా మార్చెను. క్రీ॥ శ॥ 70 సం॥లో యెరుషలేము నాశనమైన తరువాత అపొస్తలులు అద్భుతములు చేసి నట్లుగా ఋజువులులేవు. అనగా మొదటి సూచక క్రియనుండి ఆఖరు సూచక క్రియ నాటికి నలుబది సంవత్సరములుగా చెప్పవచ్చును.

## 2. అర్ధవారమునకు బలిని నైవేద్యమును నిలిపి వేయును.

### (In the Middle of the week He will Cause the Scritures to Cease)

ఆయన బలిని ఎట్లు నిలిపివేయును? ఇది ఎప్పుడు సంభవించెను ? అభిషిక్తుడు ఎప్పుడు జంతుబలులను పూర్తిగా నివారించెనో క్రొత్తనిబంధన స్పష్టపర చెను. "దేవుడు వ్రాత రూపకమైన ఆజ్ఞలవలన మన

మీాద ఋణముగాను మనకు విరోధముగాను నుండిన పత్రి మును మేకులతో సిలువకు కొట్టి, దానిమీాది చేవ్రాతను తుడిచివేసి, మనకు అడ్డము లేకుండ దానిని ఎత్తివేసెను" (కొలస్స 2:14, ఎఫెసీ 2:14-15, హెబ్రీ 10:9).

యేసు సిలువపై మరణించినప్పుడు జంతుబలులు, పండుగలు మొదలగు వాటితో కూడిన ధర్మశాస్త్రమును సిలువకు మేకులతో కొట్టుట ద్వారా దానిని తీసివేసెను. దానియేలు యొక్క డెబ్బది వారముల ప్రకారము ఆఖరు వారపు అర్థ భాగమున ఇది సంభవించెను.

## 3. హేయమైన దానివలన దేవాలయమును నాశనము చేయును:

**(Because of Abomination he will make the Temple Desolate)**

నాశనకరమగు హేయమును గూర్చి వారెట్లు తెలుసుకొందురు? వారు దేనిని చూచి అంతము సమీాపముగా నుందని తెలుసుకొందురు? మత్తయి 24 : 15 తో లూకా 21:20 సారూప్యముగా నున్నది. "యెరుషలేము దండ్ల చేత చుట్టబడుట మీారు చూచునప్పుడు దాని నాశనము సమీాపమైయున్నదని తెలిసికొనుడి". భూకంపములు తక్కిన సూచనలను గూర్చి వారు ఖచ్చితముగా గ్రహింపక పోవ

చ్చెను. అయితే యెరుషలేము దండ్లచేత చుట్టబడుట చూచి నప్పుడు ఖచ్చితముగా గ్రహించెదరు. దానియేలు ద్వారా పలుకబడిన నాశనకరమగు హేయ వస్తువు యొక్క సూచన యిదే.

## 4. ఈ సూచన చూసినప్పుడు వారేమి చేయవలెను?

**(What they are to do when thy see this sign)**

యూదయలో ఉండువారు కొండలకు పారిపోవలెను. మిద్దెమీద ఉండువాడు తన యింటిలోనుండి ఏదైనను తీసికొని పోవుటకు దిగకూడదు; పొలములో ఉండువాడు, తన బట్టలు తీసికొని పోవుటకు ఇంటికి రాకూడదు. అయ్యో, ఆ దినము లలో గర్భిణులకును, పాలిచ్చు వారికిని శ్రమ. అప్పుడు మహా శ్రమ కలుగును గనుక మీరు పారిపోవుట చలికాలమందైనను విశ్రాంతి దినమందైనను సంభవింపకుండవలెనని ప్రార్థించుడి" (మత్త 24:16-20).

ఈ సూచన లన్నియు యేసు రెండవ రాకడను గూర్చి గాక యెరుషలేము నాశనమును మాత్రమే సూచించు చున్నవి. ఏలయనగా క్రీస్తు రెండవ రాకడలో యూదయ వారు కొండలకు పారిపోవుట వారి కెంతవరకు క్షేమము ? రాకడలో ఎవరును దాగుకొనలేరు ఎవరును తప్పించు కొనలేరు.

ఒక స్త్రీ గర్భిణియై యుండినను లేదా శిశువుతో యున్నను క్రీస్తు రాకడతో అది ముడిపడి యుండలేదు. అయినను యెరుషలేము దండ్లచేత చుట్టబడినప్పుడు పట్టణము నుండి వెలుపలికి ప్రయాణించుట కష్టము. ఇది శారీరకమైన ఆటంకము. సబ్బాతు దినము, చలికాలములలో యెరుషలేము నుండి వెలుపలికి వెళ్ళుటకు కష్టముగా నుండును. అయితే అవి క్రీస్తు రెండవ రాకడకు ఆటంకముగా నుండనేరవు.

యెరుషలేము నాశనమునకు మునుపు ఈ సూచనలు సంభవించునని యేసు స్పష్టముగా చెప్పెను. "ఇవన్నియు జరుగువరకు ఈ తరము గతింపదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్త 24:34). ఇవన్నియు అప్పటి తరము వారికే గాని మనకు చెందవు.

రాజ్య సువార్త సకల జనములకు ప్రకటింపబడునను నది ఒక సూచనయై యున్నది. "మరియు ఈ రాజ్య సువార్త సకలజనములకు సాక్ష్యార్థమై లోకమందంతటను ప్రకటింపబడును" (మత్త 24:14). ఇది ఎప్పుడు సంభవించెను. సూచనలలో ఇది ఒక సూచన గనుక ఇదెట్లు సంభవించెనో మనమెట్లు చెప్పగలము ?

క్రీ॥శ॥ 64లో పౌలు కొలస్స క్రైస్తవులకు వ్రాయుచు ఈ సూచన నెరవేరినదని తెల్పినాడు. "పునాది మీాద కట్టబడిన

వారై స్థిరముగా ఉండి మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణనుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచి యుండిన యెడల ఇది మీకు కలుగును. పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని" (కొలస్స 1 : 23).

## రెండు మరియు మూడు ప్రశ్నలు

### ( Questions Two & Three )

దేవాలయము నాశనమగునని ఆయన శిష్యులకు చెప్పిన తరువాత ఈ సంగతులు ఎప్పుడు సంభవించునని ? వారు ప్రశ్నించిరి. దేవాలయము ఎప్పుడు నాశనమగునో దానిని తెలిసికొన గోరిరి. యెరుషలేము నాశనమునకు మునుపు జరుగు అనేక సూచనలను గూర్చి ఆయన వారికి తెలియ జేయుచు పట్టణము దండ్లచే చుట్టబడుట చూచినప్పుడు వారు పారిపోవలెనని వారికి తెల్పెను.

మనుష్య కుమారుని రాకడ, యుగాంతమును గూర్చి చెప్పుచు తండ్రికి తప్ప ఆ సమయమును గూర్చి ఎవరును ఎరుగరని స్పష్టీకరించెను. "అయితే ఆ దినమును గూర్చియు ఆ ఘడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగునుగాని, యే మనుష్యుడైనను పరలోక మందలి దూతలైనను కుమారుడైనను ఎరుగరు" (మత్త 24 : 36).

సమస్తము యథావిధిగా జరుగుచున్నపుడు తెలియని, ఎదురు చూడని సమయములో అనగా రాత్రి సమయములో దొంగవలె ఆయన వచ్చును. యెరుషలేము నాశనమునకు మునుపు సూచనలు సంభవించునట్లుగా ఆయన రాకడకు మునుపు ప్రత్యేకమైన సూచన లేవియు సంభవింపవు ( I థెస్స 5 : 2, II పేతురు 3 : 10).

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 7

1. దేవాలయమును చూపి ఏ యే ప్రశ్నలు శిష్యులు యేసును అడిగిరి ?
2. యెరుషలేము నాశనమునకు మునుపు సంభవించు పండ్రెండు సూచలను పేర్కొనుము ?
3. దానియేలు 9 : 24-27లో పేర్కొనిన డెబ్బది వారములు మరియు నాశనకరమగు హేయ వస్తువును గూర్చి వివరింపుము ?
4. ఆఖరు వారములో ఏ మూడు సంగతులు సంభవించును ?
5. లూకా 21 : 20లో నాశన కరమగు హేయ వస్తువును గూర్చి లూకా ఏమి చెప్పెను ?
6. క్రీస్తు రెండవ రాకడకు మునుపు యివ్వబడిన సూచనలేవి?

—o—

# అధ్యాయము 8

# రెండు నిబంధనలు

## ( The Two Testaments )

బైబిలు నందు, పాత నిబంధన క్రొత్త నిబంధన అను రెండు నిబంధనలు కలవని చెప్పుట చాలా తేలికగా కనిపించును. అయినను ఈ సత్యము యెడల సరియైన అవగాహన లేనందు వలన అనేక యితర అంశములలో కూడా మనము అసత్యములో నున్నట్లు కనుగొనగలము. జంతు బలులను ఆచరించుమని చెప్పుచున్న నిబంధన శిలువ యొద్ద తీసివేయబడినది. గనుక నేడు మనము దానిని ఆచరించుట లేదు. అయితే దశమ భాగము నర్పించుట, ధూపము వేయుట, వాద్య సంగీతము విశ్రాంతి దినము మరియు సున్నతిని ఆచరించుట మొ॥లగు వాని సంగతి యేమిటి ? ఈ ప్రశ్నలకు యీ అధ్యాయము జవాబు నిచ్చును.

## హెబ్రీయులకు 10 : 9 ( Hebrews 10 : 9 )

"ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు" (హెబ్రీ 10:9). రెండవది స్థిరపరచబడు నిమిత్తము మొదటిది తీసివేయ బడవలెనను వాస్తవమును మనము తెలుసుకొనవలెనని ఈ వచనము నొక్కి చెప్పుచున్నది. ఒకడు "పట్టణము వెళ్ళుటకు బస్సు ఎక్కును" అని అనుచుందుము. అతడు పట్టణము చేరవలెనన్న తప్పనిసరిగా

బస్సు ఎక్కవలసిన అవసరము ఉన్నది. ఆ విధముగానే రెండవ దానిని స్థిరపరచు నిమిత్తము మొదటి దానిని తీసివేయ వలసిన అవుసరము ఉన్నది.

## ఇది ఒక మరణ శాసనము (వీలునామా) వంటిది

## ( It is like A Will )

దైవావేశ పూరితుడైన లేఖకుడు మరణ శాసనముతో దీనిని పోల్చి ఈ ప్రకారము చెప్పుచున్నాడు. "మరణ శాసన మెక్కడ ఉండునో అక్కడ మరణ శాసనము వ్రాసినవాని మరణము అవశ్యము. ఆ శాసనమును వ్రాసినవాడు మరణము పొందితేనే అది చెల్లును. అది వ్రాసినవాడు జీవించుచుండగా అది ఎప్పుడైనా చెల్లునా?" (హెబ్రీ 9 : 16-17). ఒకే వ్యక్తి ఒకే సమయమున అమలులో ఉన్న రెండు వీలునామాలు కలిగి యుండనేరడు. అతడు ఒక వీలునామాను వ్రాయవచ్చును. కొన్ని సం॥లు గడచిన తరువాత రెండవ దానిని వ్రాయ వచ్చును. రెండవ వీలునామా మొదటి దానిని నిరుపయోగము చేయును. మొదటిది మంచిదిగనే కావచ్చును. అయినను రెండవది లేదా చివర వీలునామా అమలులోనికి వచ్చును.

రెండవ వీలునామాను సిద్ధముచేయునప్పుడు ఒక వ్యక్తి మొదటిదానిలోని కొన్ని సంగతులను రెండవ దానికి చేర్చ వచ్చును. అయితే కొన్ని సంగతులను వదిలివేసి కొన్నింటిని మార్పు చేయును.

బైబిలునందు గల మొదటి నిబంధన పాత వీలునామా; క్రొత్తనిబంధన రెండవ వీలునామా. ఆయన రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని తీసివేసెను. దేవుడు రెండవ వీలునామా తయారు చేసినప్పుడు మొదటి దానిలోని కొన్ని సంగతులను విడిచిపెట్టెను. క్రొత్త దానిలో కొన్నింటిని కలిపెను. కొన్నింటిని మార్పు చేసెను. అయితే ఇప్పటి దినమున చివరి నిబంధన ప్రకారము మనము నడచుకొన వలెను. పాత నిబంధనలో మనము నేర్చుకొనుటకు చాలా చరిత్ర కలదు. మనము చరిత్రకు గాక చట్టములకు విధేయత చూపుదుము. చరిత్ర మారదు. దానిని తిరిగి వ్రాయ లేము. అయితే పాత నిబంధనలోని ఆజ్ఞలు శిలువ యొద్ద తీసి వేయబడినవి. పాత నిబంధనలో ఈయబడిన ఏ ఒక్క చిన్న ఆజ్ఞకు మనము విధేయులము కాము. క్రొత్త నిబంధనలోని ప్రతీ ఆజ్ఞకు మనము విధేయులగుదుము.

"కేవలము పది ఆజ్ఞలను పాటించి నీవు రక్షింపబడుదువు" అని కొందరు బోధింతురు. ఇది ఖచ్చితముగా సత్యము కాదు. మనము పది ఆజ్ఞలు ఎన్నడు ఆచరించ పని లేదు. అయితే నరహత్య చేయుట, పొరుగువానిది ఆశించుట, వ్యభిచ రించుట తప్పుకాదా అని కొందరు ప్రశ్నింతురు. ఈ పను లను చేయుట తప్పే. అయితే అవి పాత నిబంధనలో గాక క్రొత్త నిబంధనలో ఉండుట వలన. మనమేమి నిశ్చయముగా

చేయవలెనని దేవుడు తలంచెనో వాటిని రెండవ నిబంధనలో ఉంచెను. రెండవ నిబంధనలో మొదటి నిబంధనలోనివి కొన్నింటిని చేర్చెను. నరహత్య, పొరుగు వానిది ఆశించుట, వ్యభిచరించుటను క్రొత్త నిబంధన వ్యతిరేకించుచున్నది. "మన మీద ఋణముగాను, మనకు విరోధముగాను ఉండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి దాని మీద చేవ్రాతను తుడిచివేసెను" (కొలస్స 2 : 14). క్రీస్తు శిలువ అన్నిటిని మార్చివేసినది. మనుష్యులు చనిపోయిన తరువాతనే వీలునామాలు అమలులోనికి వచ్చును. యేసు శిలువపై మరణించగా ఆయన చివరి వీలునామా లేదా నిబంధన అమలులోనికి వచ్చినది. ఈ వీలునామా లేక శాసనము అమలుకు వచ్చుటకు అవసరమగు అన్ని విషయములు క్రీస్తు నుండియు క్రొత్త నిబంధన నుండియు వచ్చినవి.

అవసరమగు ఆ విషయములు ఏవనగా :

1. సిద్ధము చేయువారు — యేసు
2. వీలునామా సిద్ధం చేసినవాని మరణం — శిలువ
3. ఒక బహుమానం — రక్షణ
4. షరతులు — వీలునామాలో పొందుపరచబడెను
5. శాసనమును అమలుపరచినవారు — అపొస్తలులు షరతులను ప్రకటించి శాసనమును అమలుపరచిరి.

ఆరాధనను గూర్చి రక్షణను గూర్చి క్రైస్తవ జీవితమును గూర్చిన విషయములను మనమేమి బోధించినా క్రొత్త నిబంధన నుండియే గ్రహింపవలెను. పాత నిబంధన ద్వారా మనము నీతిమంతులముగా తీర్చబడినచో యేసు శిలువపై మరణించ వలసిన అవసరము ఏమి ఉన్నది ?

## గలతీయులకు 5 : 3-4.

ధర్మ శాస్త్రమును ఆచరించుటకు వెనుకకు వెళ్ళినట్లయిన దాని పర్యవసానములను మూడింటిని పౌలు ఇచ్చుచున్నాడు. "ధర్మ శాస్త్రము యావత్తు ఆచరింప బద్ధుడై యున్నాడని సున్నతి పొందిన మనుష్యునికి నేను మరలా దృఢముగా చెప్పుచున్నాను. మీలో ధర్మ శాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరుచేయబడి యున్నారు, కృపలోనుండి తొలగి పోయి యున్నారు" (గలతి 5 : 3-4).

1. ధర్మ శాస్త్ర మంతటికి ఋణస్థులమై యున్నాము: ఆ ధర్మ శాస్త్రము నందేమి గలదు? దీని అర్ధ మేమనగా - పండుగలను ఆచరించుటకు సంవత్సరమునకు మూడు పర్యాయములు యెరుషలేమునకు వెళ్ళవలసి యుండుట, జంతు బలులను అర్పించుట, సంపూర్ణ క్షమాపణ లేకపోవుట, ధర్మ శాస్త్రమును అతిక్రమించుట ద్వారా బాధలను,

శిక్షలను పొందుట. ధర్మశాస్త్ర మంతటిని ఆచరించుట అనగా దానిలో ఏదో ఒక దానిని ఎన్నుకొని దానిని ఆచరించుమని చెప్పుట కాదు.

2. క్రీస్తు ప్రభావము లేనివాడగును: భూమిమీద ఆయన పరిచర్య అనగా శిలువ మరణము యొక్క ప్రభావము కనిపించదు.

3. కృపలోనుండితొలగిపోవుదుము. దేవుని దయను కోల్పోవుట మానవుని దౌర్భాగ్యము ధర్మశాస్త్రము వైపు తిరిగిన యెడల ఈ మూడు సంగతులు సంభవించును.

## ధర్మశాస్త్రము తాత్కాలికమైనది
### ( The Law was Temporary )

దేవుడు ధర్మశాస్త్రము యెడల గొప్ప ఉద్దేశ్యమును కలిగియున్నాడు. అయినను అది శాశ్వతముగా ఉండుటకు ఉద్దేశింపబడలేదు. సంతానము వచ్చువరకు అది ఇయ్యబడెను (గలతి 3 : 19). ఆ సంతానము క్రీస్తు (గలతి 3 : 16). క్రీస్తువరకు ధర్మశాస్త్రము ఉన్నదని లేఖనము స్పష్టము చేయుచున్నది.

"కాబట్టి మనము విశ్వాసము మూలమున నీతి మంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మశాస్త్రము మనకు బాలశిక్షకుడాయెను. అయితే

విశ్వాసము వెల్లడి ఆయెను గనుక ఇక బాలశిక్షకుని క్రింద ఉండము" (గలతి 3 : 24, 25).

## హెబ్రీయులకు 8:8-12 (Hebrews 8:8-12)

హెబ్రీ 8:8-12 వాక్యభాగము యిర్మీయా 31:31-34 నుండి ఎత్తి చూపబడినది.

"అయితే ఆయన ఆపేక్షించి వారితో ఈలాగు చెప్పుచున్నాడు. ప్రభువు ఇట్లనెను. ఇదిగో ఒక కాలము వచ్చుచున్నది. అప్పటిలో ఇశ్రాయేలు ఇంటివారితోను, యూదా ఇంటివారితోను నేను క్రొత్తనిబంధన చేయుదును. అది నేను ఐగుప్తు దేశములోనుండి వీరి పితరులను వెలుపలికి తప్పించుటకై వారిని చెయ్యి పట్టుకొనిన దినమున వారితో నేను చేసిన నిబంధన వంటిదికాదు. ఏమనగా వారు నా నిబంధనలో నిలువలేదు. గనుక నేను వారిని అలక్ష్యము చేసితినని ప్రభువు చెప్పుచున్నాడు. ఆ దినములైన తరువాత ఇశ్రాయేలు ఇంటి వారితో నేను చేయబోవు నిబంధన యేదనగా వారి మనస్సులో నా ధర్మ విధులను ఉంచెదను. వారి హృదయముల మీద వాటిని వ్రాయుదును. నేను వారికి దేవుడనై యుందును. వారు నాకు ప్రజలై యుందురు. వారిలో ఎవడును ప్రభువును తెలిసికొనుడని తన పట్టణస్థునికైనను తన సహో

దరుని నైకైనను ఉపదేశము చేయడు. వారిలో చిన్నలు మొదలుకొని పెద్దల వరకు అందరును నన్ను తెలిసికొందురు. నేను వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొననని ప్రభువు సెలవిచ్చుచున్నాడు" (హెబ్రీ 8 : 8-12).

ఈ రెండు నిబంధనలను పోల్చి చూచినచో క్రీస్తు నిబంధన యొక్క శ్రేష్టతను చూడగలము. క్రీస్తు మూడు గొప్ప తేడాలను ఎత్తి చూపుచున్నాడు.

1. అది హృదయముల మీద వ్రాయబడును. మొదటిది రాతి పలకల మీద వ్రాయబడెను.

2. అందరు ఆయనను తెలిసికొందురు :- మొదటి నిబంధన క్రింద ఒకడు పుట్టిన తరువాత బోధింపబడును. కాని రెండవ నిబంధన క్రింద అయితే మొదట ఒకడు బోధింపబడి అప్పుడు తిరిగి జన్మించును.

3. వారి పాపములు క్షమింపబడును: మొదటి నిబంధనయందయితే వారి పాపములు ప్రతి సం॥ము జ్ఞాపకము చేసికొనబడెడివి. (హెబ్రీ 10 : 3). పాపములకు క్షమాపణ ఇవ్వలేని చట్టము వద్దకు వెళ్ళవలెనని ఎవడైనను ఎందుకు ప్రయత్నము చేయును ?

## ఎఫెసీయులకు 2: 14-15 (Ephesians 2:14-15)

"ఆయన మన సమాధానమై యుండి మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రమును తన శరీరమందు కొట్టివేయుట చేత మధ్యగోడను పడగొట్టి మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధిచేయుచు ఈ యిద్దరిని తన యందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించెను" (ఎఫెసీ 2 : 14-15).

యూదులను అన్యులను వేరుచేయు ఒక మధ్య గోడ ఉన్నదని పౌలు చూపించు చున్నాడు. మధ్య గోడను బట్టి ప్రజలు రెండు వేరు వేరు గదులలో ఉందురు. ఆమధ్య గోడ తీసివేయబడి నప్పుడు ప్రజలందరు ఒకే గదిలో నుందురు. అట్టిది యూదులకు అన్యులకు సంభవించినది. ధర్మ శాస్త్రమువలన వారు రెండు వేరువేరు గదులలో నివశించిరి. యేసు వచ్చి మధ్య గోడను పడగొట్టి యూదులను అన్యులను ఒకే గదిలో ఉంచి, ఒకే పునాదిపై వారిని దేవుని యెదుట నిలువ బెట్టెను. రక్షింపబడు వారెవరైన అనగా యూదు డేమి అన్యుడేమి క్రీస్తు సిలువ మూలముగా ఒకే శరీరమందుండి రక్షింపబడును (ఎఫెసి 2 : 16).

## మత్తయి 5:17, 18 సంగతి ఏమిటి ?

## ( What about Matthew 5:17-18 )

"ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను

కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు. నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును, భూమియు గతించి పోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరు వరకు దాని నుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్తయి 5:17,18). ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు యేసు రాలేదు. అట్లయినను దానిని తీయవేయనులేదు. దానిని నెరవేర్చుట ద్వారా తీసివేసెను. ఈ వచనమును ఇతర వచనములతో పోల్చి చూచినప్పుడు భిన్నముగా ఉండదు.

ఆకాశము, భూమి నిలిచి యుండగా ధర్మశాస్త్రములో కొంత భాగము గతించి పోవును అని ఈ వచనము చెప్పుట లేదు. మరల చదువుడి, అంతయు నెరవేరువరకు ఎక్కడ ఒక్క చిన్న భాగముకూడా గతించదని ఈ వాక్యము చెప్పుచున్నది. దీని అర్థము అది నెరవేరినప్పుడు అది గతించును. "నేను ఇక్కడ 4 గంటల వరకు ఉంటాను" అని నేను చెప్పినట్లయితే 4 గంటలు దాటిన తరువాత నేను ఇక్కడ ఉండనని మీరు అర్థము చేసికొనగలరు. యేసు సిలువ మీద మరణించినప్పుడు ధర్మశాస్త్రమును నెరవేర్చెను, దానిని కొట్టివేసెను (ఎఫెసీ 2 : 16).

గలతి 3 : 19 వచనములోని "వరకు" అను మాట ఎట్లున్నదో గమనించండి.

"అలాగైతే ధర్మశాస్త్ర మెందుకు, ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతిక్రమములను బట్టి దానికి తరువాత ఇయ్యబడెను. అది మధ్యవర్తి చేత దేవదూతల ద్వారా నియమింపబడెను" (గలతి 3 : 19). సంతానము వచ్చువరకు ధర్మశాస్త్రము ఈయబడెను. ఆ సంతానము ఎవరు? ఆ సంతానము క్రీస్తే (గలతి 3 : 16). క్రీస్తు వచ్చువరకు ధర్మశాస్త్రము నియమింపబడెను. అది ధర్మశాస్త్రము ఉండవలసిన వ్యవధిని తెలుపుచున్నది. ధర్మశాస్త్రము సీనాయి పర్వతము వద్ద మొదలై సిలువ యొద్ద అంతమయ్యెను.

## క్రొత్తనిబంధన వాడుక క్రొత్తనిబంధన నుండియే ప్రారంభమైనది

(The New Testament Practice is frcm New Testament)

1. ఆరాధన: ఆరాధనలో నేడు వాద్య సంగీతము నుపయోగించుటకై బలునందు కలదని చెప్పేచూ పాతనిబంధన వైపుకు పోవుచున్నట్లు నేను గమనించితిని. "దావీదు ఉపయోగించెను" అని చెప్పుటకు కీర్తనలు 150 అధ్యాయమును అనేక సార్లు ఎత్తి చూపుదురు. దావీదు ఆలాగు చేయుటకు అంగీకరింపబడినది. నిజానికి పాతనిబంధన ఆరాధనలో వాద్యములు ఉపయోగించుట అనునది దావీదుపై ఆపాదింపబడినది (ఆమోసు 6:5). అయితే దావీదు మనకు ప్రమాణముకాదు. అతడు

అనేకమంది భార్యలను కలిగియుండెను, ధూపములు వేసెను విశ్రాంతి దినమున ఆరాధించెను.

ఆరాధనలో ఏమి చేయవలెను, ఏ విధముగా చేయవలెను అనునది మనము క్రొత్తనిబంధన నుండి తప్పక తెలిసికొనవలెను (యోహాను 4 : 24). "సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచూ కృపాసహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింప నియ్యుడి" (కొలస్స 3 : 16). ఆరాధనలోని పాడుట అను ఈభాగములో మనము మూడు పనులను చేయుదుము. (1) మనము పాడుదుము (2) బోధించుదుము (3) బుద్ధి చెప్పుదుము. వాద్య సంగీతమువలన ఈ మూడింటిలో ఏ ఒక్కటి కూడా జరుగదు.

2. రక్షణ : "నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు" అని యేసు సిలువపైనున్న దొంగతో చెప్పెను. రక్షణ విషయంలో ఈ దొంగను కొందరు ఉదాహరణగా చూపించెదరు, ఇది సత్యముకాదు. మనుష్యులు చనిపోయిన తరువాతనే శాసనము అమలులోనికి వచ్చునని హెబ్రీ 9 : 16-17 వచనాలను ఇదివరకే చూచితిమి. యేసు చనిపోలేదు. ఆయన సిలువ మీాద ఉండెననునది వాస్తవము.

నోరంగతో సంభాషించుటకు శక్తిగలవాడై జీవించి యుండెను. ఆయన చివరి వీలునామా, నిబంధన ఇంకనూ ఆచరణలోనికి రాలేదు. నీవు ఆసుపత్రిలో ఉండి తీవ్రజ్వరముతో బాధపడు చున్నను నీ చివరి వీలునామాను కోర్టులు ఆచరణలోనికి తీసికొనిరావు, నీవు చనిపోవువరకు నీ వీలునామా అమలు లోనికి రాదు.

నీవు జీవించి యుండగా నీ ఆస్తిని అమ్మివేయుటకు లేక ఇచ్చివేయుటకు నీవే హక్కు గలవాడవు. నీవు షరతులను మార్పు చేయవచ్చును లేదా దానిని ఇచ్చివేయుటలో కొన్ని షరతులను తీసివేయ వచ్చును. అది పూర్తిగా నీకే వదిలి వేయబడును. అయితే నీవు చనిపోయినప్పుడు నీ వ్రాత రూపకమైన వీలునామా ఆచరణలోనికి వచ్చును. అందుచే క్రొత్తనిబంధన క్రీస్తులోనే ఉన్నది, ఆయన జీవించియుండగా ఆయన కోరిన మేరకు ఏ షరతుమీాదనైనా రక్షణ నివ్వ గలడు. ఆ షరతులు అందరికీ ఒకే విధముగా వర్తింప బడవు. క్రీస్తు చనిపోయినప్పుడు ఆయన వీలునామా అమలు జరుపబడును. ఆయన వీలునామాలో రక్షణ నిమిత్తమై ఏ షరతులు ఉన్నవో ఆషరతులు మీాదనే రక్షణ ప్రతి ఒక్కరికి కలుగును.

౬. నడవడి : మన జీవన విధానము క్రొత్తనిబంధనచే నిర్ణయింపబడును. మన పొరుగు వానిని ఎట్లు చూడవలెనో

మనుష్యుల యెడల, వస్తువుల యెడల మన అభిప్రాయ మెట్లుండవలెనో, మన కుటుంబాన్ని ఎట్లు చూచుకొనవలెనో ఇవన్నియు ధర్మశాస్త్రము చెప్పిన కాక క్రొత్తనిబంధన ప్రకారముండును.

4. వివాహము : ఒకని కంటె ఎక్కువ మంది భార్యలను కలిగియుండుటకు ధర్మశాస్త్రము అంగీకరించినది. "ఆమె యెడల తనకు ఇష్టము లేనియెడల" పరిత్యాగ పత్రిక తీసుకొన వచ్చునని మోషే వ్రాసెను (ద్వితి 24:1). ఇది అంత పెద్ద విషయముగా కనబడినందువల్లనే "ఏ హేతువు చేతనైనను పురుషుడు తన భార్యను విడనాడ వచ్చునా ?" అని వారు యేసును అడిగిరి.

యేసు వారిని ప్రారంభములోనికి తీసుకొని వెళ్ళి మరణం వరకు భార్యాభర్తలు విడరాదని, ఒక పురుషునికి ఒక భార్య ఉద్దేశింపబడినదని బోధించెను. పరిత్యాగ పత్రికలు ధర్మశాస్త్రమునందు ఆమోదింపబడినవి. కాని దేవుని ప్రణాళికలో ఇట్టివి లేవు. "మరియు వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసుకొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు విడనాడ బడిన దానిని పెండ్లి చేసికొనువాడు వ్యభిచారము చేయుచున్నాడనియు మీతో చెప్పుచున్నానని వారితో అనెను" (మత్తయి 19:9). ఏ వ్యక్తియైన ఈ అంశమును గూర్చి

యేసు చేసిన బోధను నిర్లక్ష్యము చేసిన యెడల అతడు దేవుని దయను పొందక శిక్షకు పాత్రుడగును.

## ఏ నిబంధన ద్వారా మనము రక్షింపబడితిమి ?

(By which Testament are we Saved?)

"ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధ పరచబడుచున్నాము" (హెబ్రీ 10 : 9-10).

## పాతనిబంధన వలన ప్రయోజనము

( Value of old Testament to us )

పాత నిబంధనలోని ధర్మశాస్త్రము క్రింద మనము లేనప్పటికిని దానివలన ఏమాత్రము ప్రయోజనము లేదని ఖచ్చితముగా చెప్పలేము. "పాతనిబంధన క్రొత్త నిబంధనలో ఇమిడి యున్నది. క్రొత్త నిబంధన పాత నిబంధన యొక్క బయల్పాటై యున్నది" అని అగస్టీన్ చెప్పెను. పాతనిబంధన యెడల మంచి జ్ఞానము మనకున్న యెడల క్రొత్త నిబంధనను లోతుగా అర్థము చేసికొని దాని ఔన్నత్యమును కొనియాడ గలము. పాతనిబంధన యొక్క ప్రాముఖ్యతను గూర్చి పరిశీలింతము:

1. గొప్ప చారిత్రాత్మక రికార్డును కలిగియున్నది.
2. గుడారము మరియు అసంఖ్యాకమైన ప్రజలనుగూర్చి పాతనిబంధనలో చదువుట ద్వారా క్రొత్తనిబంధనలోని సంగతులు అర్ధమగుచున్నవి.
3. క్రీస్తును గూర్చిన వాగ్దానము, ప్రవచనము, చిహ్నములను గూర్చి పాతనిబంధన తెలియ జేయుచున్నది. (లూకా 24:25-27, లూకా 4:4; యోహాను 5:46-47).
4. మనము నేర్చుకొనునిమిత్తము అనేక మాదిరులను కలిగియున్నది (1 కొరింథి 10 : 1-12; రోమా 15 : 4).
5. పాతనిబంధన దేవునిని (II పేతురు 1 : 2; ద్వితి 4 : 2; 12 : 32; I సమూ 15 : 22), దేవుని శక్తిని (ఆది 17:1; 18 : 14), ఆయన జ్ఞానమును, (కీర్త 147:4-11) ఆయన సన్నిధిని (కీర్త 139:7-10) బయలుపరచుచున్నది.
6. మానవుని స్వభావము, పాపము మరియు అతని అవిధేయతను గూర్చి తెలియజేయు చున్నది.
7. క్రీస్తు పాత నిబంధనను అంగీకరించెను. మనము ఆయనను అంగీకరించి నట్లయితే పాత నిబంధనను కూడా అంగీకరింతుము. సృష్టిని గూర్చి (మత్తయి 19 : 3-9) జల ప్రళయము (మత్త 24 : 37-39) లోతు భార్య వృత్తాంతము (లూకా 17 : 29-32) యోనాయొక్క వృత్తాంతము

(మత్త 12 : 39-41) గూర్చి యేసు ప్రస్తావించిన విషయాలలో కలవు.

8. పాత నిబంధనను చదువుటద్వారా విశ్వాసము వృద్ధి కాగలదు. రోమా 1 : 17.

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 8

1. ఒక వీలునామాకు అవసరమగు విషయములను గుర్తించి వాటిని వివరించుము. వానిని బైబిలునకు అనువర్తింపజేయుము.

2. ధర్మశాస్త్రము తట్టు తిరిగినచో దాని పర్యవసానములు తెల్పుము ?

a.
b.
c.

3. హెబ్రీ 8వ అధ్యాయంలో ఇయ్యబడిన పాత, క్రొత్త నిబంధనల వ్యత్యాసము ముఖ్యమైనవి మూడింటిని చూపించుము.

4. మనకు పాత నిబంధన ఎట్లు ఉపయోగపడుచున్నదో వ్రాయుము.

★

## అధ్యాయము 9

# పునరుద్ధరణ : దిద్దుబాటు (సవరణ) కాదు

## (RESTORE : NOT REFORM)

దిద్దుబాటు ఉద్యమ ఫలితంగా అనేక మతశాఖల సంఘములు స్థాపింపబడెను. వారు కొన్ని సిద్ధాంతములు లేక ఆచారములను మార్పు చేయుటకు ప్రయత్నించిన ఫలితంగా మతశాఖల సంఘములు యేర్పడెను. గాని బైబిలు నందున్న ప్రాథమిక అభిప్రాయము మార్పు లేనిదిగా ఉండి పోయెను.

దేవుని ఆదిమ సంకల్పము నుండి తొలగి పోవుట వలన పునరుద్ధరణ ఆవశ్యకత ఏర్పడెను. ఒకటి లేక రెండు అంశాలలో యీ పునరుద్ధరణ జరిగినంత మాత్రాన సరిపోదు. దేవుని యొక్క సంకల్పము, చిత్తము మరియు అందలి ప్రతీ అంశమువైపు ప్రజలు "తిరిగి వెళ్లుట" అవుసరము. ఈ పద్ధతి ప్రకారము మాత్రమే మనము పునరుద్ధరణను కలిగి యుండగలము.

## తొలగిపోవుటను గూర్చి ముందుగా చెప్పబడెను

## (Departure Foretold)

"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేష

ధారణ వలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు" (1 తిమోతి 4 : 1).

"ఎందుకనగా జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథలవైపునకు తిరుగు కాలము వచ్చును" (II తిమోతి 4 : 3-4).

"మొదట భ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగు పాప పురుషుడు బయలుపడితేనేగాని ఆ దినమురాదు. ఏది దేవుడన బడునో, ఏది పూజింప బడునో, దానినంతటిని ఎది రించుచు, దానికంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించు కొనుచు దేవుని ఆలయములో కూర్చుండును గనుక ఏవిధ ముగా నైనను ఎవడును మిమ్మును మోసపరచ నీయకుడి" (II థెస్స 2 : 3-4).

ఈ గొప్ప భ్రష్టత్వము సంఘము యొక్క నామము, సిద్ధాంతము, ఆరాధన, పరిపాలన, ఆచరణలలో మార్పును తీసికొని వచ్చెను. ఈ మార్పు అంతకంతకు పెరిగి చివరికి మరొక సంఘముగా రూపొందెను. భ్రష్టత్వము ఇప్పటికే పనిచేయు చున్నదని 7వ వచనము చెప్పుచున్నది.

సంఘ పరిపాలనలో మొదట గొప్ప మార్పు కలిగినది. ఆదిలో ప్రతిసంఘమందు పెద్దలు, పరిచారకులు ఉండిరి (ఫిలిప్పి 1 : 1). "పెద్ద" మరియు "అధ్యక్షుడు" అను పదములు ఒకే వ్యక్తిని లేక ఒకే పదవిని సూచించుచున్నవి (1తిమోతి 3 : 1; తీతు 1 : 5). దీని కంటె ఎక్కువ గాని తక్కువగాని ఏదైన ఉండిన యెడల అది భ్రష్టత్వ మగును.

మిలేతునొద్ద పౌలు ఎఫెసు పెద్దలను కలిసికొని భవిష్యత్తులో జరుగబోవు సంగతులు కొన్నింటిని గూర్చి వారికి చెప్పెను. "నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" (అపో. కా. 20:29-30).

సమస్యలు రెండు ప్రదేశముల నుండి ఏర్పడెను. మొదటిది, విభజించి నాశనముచేయు ఉద్దేశ్యముతో కొందరు సంఘములో ప్రవేశించుట. రెండవది, పెద్దలలో కొందరు తమకొరకు అనుచరులను ప్రోగు చేసికొనుటకు తప్పుడు పద్ధతులను అనుసరించుట.

దేవుడు ఉద్దేశించిన ఒకే పదవిని రెండుగా విభజించుటతో మొదటి మార్పు సంభవించెను. "పెద్ద" అనునది ఒక

విగాను, "అధ్యక్షుడు" అనునది మరొక పదవిగాను వారు ర్పు చేసిరి. కాని బైబిలు నందయితే ఆ రెండును ఒకే పదవిని సూచించు చున్నవి. ఒక అంశములో తొలగిపోవుట అనుమతింప బడినప్పుడు ఇతర అంశములకు అది తావు నిచ్చును. పెద్దలు, అధ్యక్షులను నియమించిన పిదప వారు ప్రధాన అధ్యక్షులను ఏర్పరచిరి. పేట్రియార్క్స్, వారినుండి కార్డినల్స్‌ని నియమించిరి. కార్డినల్స్ నుండి పోప్‌ను ఎన్నుకొనుట జరిగెను. ఇదంతయు తొలగు బాటై యున్నది. ఇదే అపొస్తలుడైన పౌలు ప్రవచించిన గొప్ప భ్రష్టత్వము.

బోనిఫస్ III సార్వత్రిక సంఘమునకు శిరస్సు నని క్రీ॥శ॥ 606 సం॥లో ప్రకటించు కొనిన పిమ్మట చరిత్రకారులు పిలిచిన "చీకటి యుగము" లోనికి ప్రపంచము ప్రవేశించెను. బైబిలు చదువుట నిషేధింప బడెను. ప్రసంగ వేదికకు బైబిలు సంకెళ్ళతో బంధింపబడెనని అలంకార పూర్వకముగా చెప్ప వచ్చును.

## సవరణ లేక దిద్దుబాటు

### (Reformation)

మార్టిన్ లూథర్ కాలమునాటికి ఇంచుమించు 1500 సం॥ల కాలములో కొంత మార్పు అగుపడెను. లూథర్ బైబిలును గ్రీకు, హెబ్రీ, లేటిన్ భాషలలో చదువ గలిగెను.

అతడు బైబిలును జర్మను భాషలోనికి కూడా తర్జుమా చేసెను. నేటికిని కూడా అతడు అనువదించిన జర్మను బైబిలునే జర్మను ప్రజలు గొప్పగా గౌరవించి ఉపయోగించు చున్నారు. రోమన్ కేథలిక్కులు అనుసరించెడు ఆచారములు బైబిలునందు లేనట్లు లూథర్ కనుగొనెను. ప్రత్యేకముగా "పాపపరిహార పత్రిముల" విక్రియమును అతడు తీవ్రముగా ఎదిరించెను. చివరికిది అతనిని "కేథలిక్ సంఘము" నుండి బహిష్కరించుటకు మూలకారణమైనది. లూథర్ ఒక "కేథలిక్ సన్యాసి." అతడు కేథలిక్ సన్యాసిగా ఉండిపోవుటయే అతని అభిమతము. అయినను కేథలిక్ సంఘమును కొన్ని అంశములలో మార్పు చేయవలెనని అతని ప్రయత్నమై యుండెను.

లూథర్ ఆలోచనా విధానమును అనుసరించినవారు "లూథరన్స్"గా పిలువబడిరి. వారు అతని నామమును ధరించి అతని బోధలను అంగీకరించిరి. ఆ ప్రకారము "లూథరన్ సంఘము" ఆరంభమాయెను. లూథర్ కి ముందు లూథరన్ సంఘము లేదు.

లూథర్ తరువాత కొందరు ఇతర అంశములలో అభ్యంతరములు చెప్ప మొదలిడిరి. ఈ ప్రకారము "ప్రొటెస్టంట్" మతశాఖలు ఏర్పడినవి. 16॥ సం॥ల కాలములో కింగ్ జేమ్స్ వలన బైబిలు ఆంగ్లమునకు అనువదింపబడి ఆంగ్ల భాష

మాట్లాడు-వారికి అందుబాటులో ఉంచబడెను. మత శాఖల సంఘములు అధికముగా స్థాపింప బడినవి. బైబిలు వానిని బోధించి నందున గాక ప్రజలు పునరుద్ధరణ గావించుటకు బదులు దిద్దుబాటు జరిగించు చుండినందున ఆ మత శాఖలు ఏర్పడినవి.

## పునరుద్ధరణ
## (Restoration)

ఇంచుమించు 200 సం॥ క్రితము అమెరికాలోను, ప్రపంచములోను గల వివిధ ప్రాంతముల వారు బైబిలు నొద్దకు "తిరిగి వెళ్ళుట" అను నినాదమును మొదలిడిరి. వారి పిల్లల నయితే ఒకే స్కూలుకు పంపిరిగాని కలిసి ఆరాధన చేసికొన లేకపోయిరి. ఒకే దుకాణము నుండి వారు చిల్లర సరకులు కొనెడి వారు గాని కలిసి ఆరాధన చేసికొనక పోయిరి.

దేవుడు ఒక్కడే, బైబిలు ఒక్కటే అయినచో సంఘములు ఎందువలన అనేకములున్నవి ?

కావున బైబిలు నొద్దకు "తిరిగి వెళ్ళి" మేము "క్రీస్తు సంఘమును" పునరుద్ధరింతు మని వారు చెప్పిరి. "బైబిలు మాట్లాడిన చోట మాట్లాడుట, బైబిలు మౌనముగా ఉన్న చోట మౌన ముగుట" వారి ప్రధాన గురి ఆయెను. బైబిలు పద్ధతులను బైబిలు రీతిగా ఆచరించిరి. బైబిలు సంగతులను బైబిలు పేర్లతో పిలిచిరి. ఇది "పునరుద్ధరణను" సాధించు

మార్గము. సవరణోద్యమ మయితే అపజయ మొందెను. సవరణోద్యమ నాయకులు "పోప్" అధికారమును త్రోసిపుచ్చి జనులు బైబిలు వైపు మరలవలెనని బోధింప గల్గినందున వారి యెడల మనకు అపార గౌరవ భావము లున్నవి.

ఈ సృష్టి ఆరంభములో ప్రతి జాతి తమతమ జాతి ప్రకారము ఉత్పత్తి చేయవలెనను చట్టమును దేవుడు స్థిరపర చెను. మనము గోధుమలను విత్తినచో అవి గోధుమలనే ఉత్పత్తి చేయును. మనము వరిని నాటిన వరిని కోయుటకు ఎదురు చూచుదుము. ఇదే సూత్రము ఆత్మీయ సంగతులకు వర్తించును. ఈ వాస్తవమును పౌలు ఎత్తికొని ఆత్మీయ సంగతులకు వర్తింప జేసెను.

"మోసపోకుడి, దేవుడు వెక్కిరింపబడడు, మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. ఏలాగనగా తన శరీరేచ్ఛ లను బట్టి విత్తువాడు తన శరీరము నుండి క్షయమను పంట కోయును. ఆత్మను బట్టి విత్తువాడు ఆత్మ నుండి నిత్యజీవమను పంట కోయును" (గలతి 6 : 7-8).

మనము ఆదిమ సంఘమును ఎట్లు కలిగి యుండ గలము? అదే విత్తనము విత్తుట వలన. "విత్తనము దేవుని వాక్యము" (లూకా 8 : 11). మీ ప్రాంతములో మొక్క జొన్నను పండించుటకు వాని విత్తనములు తెచ్చి పాతిపెట్టుము అవి

పెరుగుటకు అవసరమగు పరిస్థితులు నీవు కల్పించిన యెడల అవి మొక్కజొన్నను తప్ప మరొక దానిని ఉత్పత్తి చేయవు. బైబిలును తీసికొని మంచిదయిన, యథార్థ మయిన హృదయ మందు నాటుము. బైబిలు బోధింప బడినప్పుడు మొదట అది ఏమి ఉత్పత్తి చేసెనో ఇప్పుడును దానినే ఉత్పత్తి చేయును. అప్పుడది క్రైస్తవులను ఉత్పత్తి చేసెను, ఇప్పుడు కూడా వారినే ఉత్పత్తి చేయును.

క్రీస్తు సంఘము యొక్క ఆరంభమును తెలిసికొనుటకు అపో. కా. 2వ అధ్యాయము చదువుము. సిలువ వేయబడి పునరుత్థానుడైన క్రీస్తును గూర్చి పేతురు వారికి బోధించెను. వారు ఆ బోధయందు విశ్వాసముంచి రక్షింపబడుటకు ఏమి చేయవలెనో తెలిసికొన గోరిరి. పేతురు వారితో ఇట్లు చెప్పెను. "మీరు మారుమనస్సు నొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతీవాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" (అపో. కా. 2 : 38). ఇంచుమించు మూడు వేలమంది బాప్తిస్మము పొందినప్పుడు, ప్రభువు ఏమి చేసెనో గమనింపుము. "ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపో. కా. 2 : 47).

వారు ఏ సంఘమునకు చేర్చబడిరి ? రోమన్ కేథలిక్ సంఘమునకు కాదు, ఎందుకనగా అది అప్పటికి స్థాపింప

బడలేదు. లూథరన్ సంఘమునకు కాదు. ఎందుకనగా 1500 సం॥లో మార్టిన్ లూథర్ వచ్చు వరకు ఇది స్థాపింపబడలేదు. ప్రొటెస్టెంట్ సంఘము లన్నియు ఆ కాలము తర్వాతనే స్థాపింప బడినవి. కనుక ఆ సంఘములలో ఏ సంఘమునకు వారు చేర్చ బడ లేదు. వాస్తవముగా వారు బైబిలు బోధించు ఒకే సంఘమునకు, క్రీస్తు స్థాపింతునని వాగ్ధానము చేసిన సంఘము నకు చేర్చబడిరి (మత్తయి 16 : 18).

## మా విజ్ఞాపన

## (Our Plea)

ప్రొటస్టంటు మతశాఖ తత్వమును "రోమన్ కేథలిక్ తొలగు బాటులను" వదలి బైబిలు యొద్దకు వెళ్ళి క్రీస్తు సంఘముగా ఉండవలెనని ప్రజలను మేము వేడుకొను చున్నాము. బైబిలు నందలి క్రైస్తవులు ఎట్లు బోధించిరో, ఏమి విశ్వసించిరో వాటిని బోధించి, విశ్వసించాలని మేము ప్రజలను కోరు చున్నాము.

అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయంలోని ప్రజల వలె నీవు సువార్తను విని, విశ్వసించి "మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందినిచో" అది నిన్ను ఏ సంఘమునకు సభ్యునిగా చేయును? ఆ ప్రజలు ఏ సంఘములో సభ్యులయితిరో నీవును అదే సంఘములో సభ్యుడ వగుదువు. లేనియెడల నీవు ఒకటి విత్తి మరొక దానిని కోయుట జరుగును.

ఇంత చిన్న సంగతిని అనేక జనులు గ్రహించుకొనలేక పోవుచున్నారు.

ఇంకొక మత శాఖ కంటె మరికొంచెం మంచి మత శాఖగా ఉండుటకు మేము ప్రయత్నించుట లేదు. ఇతరుల కంటె బైబిలుకు మరి కొంచెము దగ్గరలో ఉండుటకు మేము ప్రయత్నించుట లేదు. ఒక క్రొత్త సంఘమును స్థాపించుటకు మా ప్రయత్నము కాదు. క్రీస్తు సంఘమును పునరుద్ధరించుటకు మాత్రమే మేము ప్రయత్నించు చున్నాము. బైబిలు ఎక్కడ మాట్లాడునో అక్కడ మాట్లాడుట ఎక్కడ మౌనముగా ఉండునో అక్కడ మౌనము పాటించుట ద్వారా ఆ పునరుద్ధరణను సాధించాలని మా కోరిక. అపొస్తలుడైన పేతురు ఇట్టి దానిని హెచ్చరించెను. "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్లు బోధించవలెను" (1 పేతురు 4 : 11). దీనినే మేము చేయవలెనని ఉద్దేశించుచు మీ సహాయమును కోరుచున్నాము.

"దేవుని వాక్యము మాత్రము" మనలను "క్రైస్తవులుగా" మాత్రము చేయును. అది గాక నీవు వేరొక విత్తనమును లేక మరొక సంఘమును ఉత్పత్తి చేసినచో నీవు వాడిన విత్తనము అసలైనది కాదని అర్థమగును.

## చర్చించుటకు ప్రశ్నలు — అధ్యాయము 9.

1. సత్యము నుండి తొలగి పోవుటను గూర్చి ముందుగా తెలియ జేసిన కొన్ని వచనములను తెలుపుము?
2. గొప్ప తొలగ బాటు ఎక్కడ ఆరంభ మాయెను ?
3. కేథలిక్ సంఘము సంపూర్ణముగా ఎప్పుడు ఆవిర్భ వించెను ?
4. సవరణ, పునరుద్ధరణకు మధ్య గల తేడాలను చర్చింపుము?
5. విత్తుట, కోయుట అను సూత్రమును చర్చించి దానిని సంఘ పునరుద్ధరణకు వర్తింప జేయుము ?
6. అపో. కా. 2వ అధ్యాయంలో ఏ సంఘము స్థాపింప బడెను ?
7. వారు ఏ సంఘమునకు సభ్యులైరి ? అదే సంఘమునకు మన మెట్లు సభ్యులము కాగలము ?

# అధ్యాయము 10

## సంఘము

## ( The Church )

ఒకటి కంటె ఎక్కువ సంఘములు కలవని ఎవడును బైబిలును బట్టి నిరూపించలేడు. దేవుడు మతశాఖ లన్నిటిని అంగీకరించుననని చెప్పుట జరుగుచున్నది. గాని బైబిలు అట్లు బోధించుట లేదు.

సంఘము అనగా నేమి ?

"మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము, సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణత మైయున్నది" (ఎఫెసీ 1 : 22, 23).

సంఘము అనగా శరీరమైయున్నది. శరీరములు ఎన్ని కలవో మనము తెలిసికొన గల్గినచో సంఘములు ఎన్ని కలవో కనుగొన గలము. ఏలయనగా ఆ రెండును ఒకటే.

"శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే, ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు

పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే (ఎఫెసి 4 : 4-6).

ఏడింటిని గూర్చి పైన చెప్పబడెను. అందులోని ప్రతీది ఒక్కొక్కటి చొప్పున మాత్రమే గలదు. ఆ పట్టికలో అన్నింటికి పైన "ఒక్క శరీరము" అను పదము గలదు. శరీరము ఒక్కటే, ఆ శరీరము సంఘమై యున్నది. కావున సంఘము ఒక్కటే అనుమాట త్రోసి పుచ్చలేనిదని తెలియు చున్నది.

## అనేక సంఘము లున్నట్లు అనేక దేవుండ్లు గలరా ?

"నీ కిష్టమైన దేవునిని సేవించు, ఒక దేవుడు కంటె ఇంకొక దేవుడు గొప్పవాడని" ఎవడైనా చెప్పగా నీవు వింటివా ? లేక నీకు నచ్చిన యేసు క్రీస్తును అంగీకరించుము వారిలో ఒకని కంటె ఇంకొకడు మంచివాడని చెప్పుట విన్నావా ? లోకములో అనేక దేవుండ్లు కలరు, కాని నిజము, సజీవము, సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, ప్రేమ గల దేవుడు ఒక్కడే. ఒకే ఒక నిజమైన క్రీస్తుసంఘము గలదు. అది ఆయన వాక్యము ననుసరించును. అది వాక్యములో నున్న నమూనా ప్రకారము నిర్మింపబడెను.

# సంఘము రాజ్యమై యున్నది.

## ( The Church is the Kingdom )

1. మత్తయి 16 : 18-19 నందు "సంఘము", "రాజ్యము" అను మాటలను ఒకేదాని గురించి వాడబడెను.
2. "ప్రభురాత్రి భోజనమును" శిష్యులకు ఇచ్చుచు అది రాజ్యములో ఉండునని యేసు చెప్పెను (లూకా 22:29;30). పౌలు కొరింథీయులకు పత్రికను వ్రాయుచు సంఘము అని అందు హెచ్చరించెను (1 కొరింథి 11 : 23-30). అనగా సంఘము రాజ్యమై యున్నదని అర్థము.
3. కొలస్స 1 : 13 మరియు 18 వచనములలో ఈ రెండు మాటలు అదే అర్థ మిచ్చునవిగా ఉపయోగించ బడెను.
4. హెబ్రీయులు సంఘములోనికి వచ్చి (హెబ్రీ 12 : 23), నిశ్చలమైన రాజ్యమును పొందిరి (హెబ్రీ 12 : 28) కాని వారు రెండు వేర్వేరు సంస్థలను పొందలేదు.
5. ఆసియాలోని 7 సంఘములకు వ్రాయమని యోహాను ఆజ్ఞాపింప బడెను (ప్రకటన 1 : 4). అయితే తాను కూడా వారితో రాజ్యములో ఉన్నానని తెలిపెను (ప్రకటన 1 : 9). ఒకే విషయమును రెండు కోణముల నుండి చూచునట్లుగా సంఘమును, రాజ్యమును చూచినచో, అవి ఒకే విషయమై యున్నవని మనకు తేట తెల్లమగు చున్నది.

## క్రీస్తు నందుండుట సంఘము నందుండుట యగును.

**( To be in Christ is to be in the Church )**

ఒకడు రక్షింపబడుటకు ఒకపని సంఘములో చేరుటకు ఇంకొక పనిని చేయడు. ఒకడు సువార్తకు లోబడి నప్పుడు అతడు రక్షింపబడును. రక్షింపబడిన వారిని ప్రభువు తన సంఘమునకు చేర్చును. క్రీస్తునందు ఏవి కలవో అవి సంఘము నందు కలవని ఈక్రింది పట్టిక చూపించును.

| క్రీస్తునందు | | సంఘమునందు |
|---|---|---|
| కొలస్స 3 : 17 | దేవునికి మహిమ | ఎఫెసీ 3 : 21 |
| ఎఫెసీ 5 : 23 | శిరస్సు | ఎఫెసీ 1:22, 23 |
| II తిమోతి 2:10 | రక్షింపబడిరి | అపో. కా. 2 : 47 |
| II కొరింధి 5:17 | నూతన సృష్టి | యోహాను 3 : 5 |
| ఎఫెసీ 1 : 7 | రక్తము | అపో. కా. 20:28 |
| గలతి 3 : 27 | బాప్తిస్మము | 1 కొరింధి 12:13. |

## సంఘమునకు వెలుపల ఒకడు రక్షింపబడ గలడా?

**( Can one be Saved out side the Church )**

చాలా సంవత్సరముల క్రితము నాకు ప్రియుడును బైబిలు ఉపదేశకుడను అగు శ్రీ ఫ్రెంక్ లేన్ డైక్ ఈ ప్రశ్నకు సంబంధించి క్లుప్త వివరణను ఇచ్చియున్నాడు. ఆ వివరణను నాటి నుండి నేను వినియోగించు చున్నాను. దాన్నిసే యీాదిగు

వను మీకు కూడా ఇచ్చుచున్నాను. మీరు కూడా యిది అనేక సంవత్సరముల తరబడి వినియోగింప బడునట్లు ఇతరులకు అందింతురని, దాని ద్వారా దేవునికి మహిమ కలుగునని నిరీక్షించుచు మీకు దీనిని అందించు చున్నాను.

## I. ఒకడు "సంఘము వెలుపల" రక్షింపబడినచో అతడు సంఘము వెలుపల ఏమి ఉండునో వానితోనే రక్షింపబడునా ?

(If one can be saved outside the Church, can He be Saved outside of what the Church is)

1. సంఘము శరీరమై యున్నది: మనము శరీరములో ఉండి రక్షింపబడితిమి (ఎఫెసీ 5 : 23, అ.కా. 2 : 47).

2. సంఘము దేవుని కుటుంబము (1 తిమోతి 3 : 15)! గృహము అనగా కుటుంబము (అపో. కా. 10 : 2, గలతి 6 : 10). దేవుని కుటుంబమునకు ఆవల ఆయనకు పిల్లలు ఉండరు. లోకములో రెండు ఆత్మీయ కుటుంబములు మాత్రము కలవు. ఒకడు దేవుని కుటుంబములో నైనా ఉండును లేదా సాతాను కుటుంబములోనైనా ఉండును.

3. సంఘము అనగా "బయటకు పిలువ బడినవారు": ఇది సంఘము అను పదము యొక్క అర్థము. బయుటికి పిలువ బడకుండ మనము రక్షింప బడినచో, ఆ సంఘము మన

లను పిలువకుండానే రక్షింప బడగలము. మనము సువార్త ద్వారా పిలువబడితిమి (II థెస్స 2 : 14), మనము సువార్త ద్వారా రక్షింప బడితిమి (రోమా 1 : 16).

4. సంఘము రాజ్యమై యున్నది: లోకములో రెండు ఆత్మీయ రాజ్యములు మాత్రము ఉన్నవి. ఒకడు క్రీస్తు రాజ్యములో నైనా ఉండును లేదా సాతాను రాజ్యములో నైనా ఉండును. మూడవ రాజ్యము లేదు. మనము క్రొత్త జన్మ ద్వారా దేవుని రాజ్యము లోనికి ప్రవేశింతుము (యోహాను 3 : 5).

## II ఒకడు "సంఘము వెలుపల" రక్షింప బడినచో, అతడు "సంఘము లోపల ఉండునవి" లేకుండానే రక్షింప బడగలడు.

(If one can be saved outside the Church, one can be saved without that which is in the Church)

1. సమస్త ఆత్మీయ ఆశీర్వాదములు సంఘము నందు కలవు (ఎఫెసి 1 : 3):
2. సంఘము నందు సమాధానము కలదు (ఎఫెస్సి 2:15-17): ఒకడు సంఘము వెలపల రక్షింపబడ గల్గినచో అతడు దేవునితో సమాధానము లేకుండానే రక్షింప బడగలడు.
3. క్షమాపణ క్రీస్తు నందు మరియు సంఘము నందు కలదు (ఎఫెస్సి 1 : 7): ఒకడు సంఘము వెలుపల రక్షింపబడ

గలిగినచో సంఘములో గలవి లేకుండానే రక్షింపబడ గలడు. అనగా క్షమాపణ పొందకుండానే అతడు రక్షింపబడ గలడు.

4. ఒకడు క్రీస్తు నందును సంఘ మందును నూతన సృష్టి (II కొరింథి 2 : 17): ఒకడు సంఘమునకు ఆవల రక్షింపబడినచో అతడు నూతన జన్మ ద్వారా కలుగు నూతన సృష్టి కాకుండానే రక్షింపబడ గలిగెను.

5. రక్షింపబడిన వారు సంఘము నందు ఉందురు (అపొ.కా. 2 : 47), (ఎఫెస్సి 5 : 23): ఒకడు రక్షణ పొందకుండానే రక్షింపబడుట సాధ్యమగునని నీవు నమ్మ గలవా ?

క్రీస్తు సిలువలో మరణించి, తన స్వరక్తముతో సంఘమును కొన్నప్పుడు అనేక తరముల వెంబడి వచ్చుచున్న దేవుని ప్రణాళిక అంతిమ దశకు చేరెను (అపొ. కా. 20:28). దేవుని యొక్క ఆశీర్వాదములు క్రీస్తు పేరును ధరించుకొన్న సంఘమునకు మాత్రమే కలుగును. ప్రతి ఒక్కరు సంఘము నందు సభ్యులై తమ జీవితాంతం సంఘమునకు నమ్మకముగా ఉండవలెను. ఇట్టిది ఇక్కడి జీవితమునకు సంతోషము కలిగించును, మరియు పరలోకమందు సంతోషకరమైన జీవితము, నిత్యజీవ నిరీక్షణను కల్గించును.

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 10

1. ఎఫెసి 1 : 22, 23 మరియు 4 : 4-6 వచనాలను పరిశీలించుట ద్వారా బైబిలు ఎన్ని సంఘములను గుర్తించెనో తెలుపుము.

2. సంఘము ఏ అయిదు రీతులుగా రాజ్యమై యున్నదో తెలుపుము.

3. క్రీస్తు నందుండుట సంఘము నందుండుట సమానమను పట్టికను చదువుము.

4. "ఒకడు సంఘము వెలుపల రక్షింపబడ గలడా" అను అంశములోని ప్రతి వివరణను చదువుము.

—o—

# అధ్యాయము 11

# సిలువకు ముందు మరియు సిలువ తరువాత గల రక్షణ

## ( Salvation Before and After the Cross )

ఈనాటి మన జీవనము రేపటి రక్షణార్థమై యున్నది. మనము జన్మించి జీవము పొందకుండుట కంటె పుట్టకుండుటే మేలగును. రక్షణ అను అంశమును లోకములో ప్రతి వ్యక్తి విధిగా తెలిసికొనవలెను. మరియు దానిని మనము తెలిసికొనకుండ ఉండకూడదు. రక్షణ పొందుట కొరకు మనము తప్పుడు ప్రమాణమును ఉపయోగించిన రక్షణనుండి తప్పిపోదుము.

ఎనిమిదవ అధ్యాయములో, సిలువ యొద్ద పాత నిబంధన కొట్టివేయబడినదని అనేక లేఖన భాగములను పరిశీలించితిమి. నేడు మనమేమి ఆచరించిన ఏది ఆజ్ఞాపింప బడిన అది క్రొత్తనిబంధన అధికారమును, లేదా ఆజ్ఞను పొందినదై యుండవలెను.

క్రీస్తు ఈ భూమిపై జీవించినప్పుడు ఆయన కొందరిని రక్షించెను. అట్టి వారిలో కొందరిని గమనించి నేడు మనము రక్షణ పొందుటకు వారు మాదిరి కాదని గ్రహించుకొందము. ఆ కాలమందు యేసు క్రీస్తు జీవించి యుండెను.

అప్పటికి ఆయన యొక్క ఆఖరి వీలునామా యగు క్రొత్త నిబంధన అమలుకు రాలేదు (హెబ్రీ 9 : 16,17). క్రీస్తు మరణము తరువాత రక్షణ షరతులు ప్రకటింపబడి ఆత్మావేశముతో లిఖించబడినవి. మనము వానిని చదివి, అర్థము చేసుకొని, ధ్యానించి, వాటికి విధేయులము కావలెను.

ఒకవ్యక్తి సజీవుడుగా నున్నప్పుడు తన స్వాస్థ్యమును, వస్తువులను తన కిష్టమగు రీతిలో ఇచ్చివేయ గలడు. అతని బహుమతి పొందు వారికి అతడు కొన్ని షరతులను విధింపగలడు. ఆ బహుమతి పొందుటకు వేర్వేరు వ్యక్తులకు వేర్వేరు షరతులను కూడ విధింప వచ్చును. దీనిని వింతగా ఎవరు అనరు.

యేసు కూడా ఈ భూమిపై జీవించి యుండగా రక్షణ యను బహుమానము నొసగుటకు ఖచ్చితముగా అట్లు చేసెను. ఆయన వెర్వేరు వ్యక్తులకు రక్షణ నొసగెను. కాని బహుమతి పొందిన ప్రతి సందర్భములోను షరతులు ఒకే విధముగా లేవు. అయినను నేడు మన వీలునామాలవలె, క్రీస్తు ఆఖరి వీలునామా లేక నిబంధన కూడ ఆయన మరణముతో అమలులోనికి వచ్చినది. అందు సర్వ శరీరులకు ఒకే రకమగు షరతులు విధించబడినవి.

# జక్కయ్య - లూకా 19 : 1-10

## ( Zaccheus - Luke 19 : 1-10 )

ధనవంతుడైన సుంకపు గుత్తదారుడు పొట్టి శరీరాకృతి గలవాడు. అయినను అతడు యేసును చూడగోరెను. జక్కయ్య జన సమూహములు తన ముందు అడ్డముగా ఉన్నందు వలన అతడు యేసును చూడలేక పోయెను. యేసు ఆ దారిన రానైయుండెనని జక్కయ్య తెలిసుకొని ఆయనను చూచుటకు అతడు ఒక మేడిచెట్టు ఎక్కెను.

యేసు ఆ దారిన వచ్చినపుడు చెట్టుపై నున్న జక్కయ్యను చూచి ఆయన అతనితో ఇట్లనెను, "జక్కయ్యా త్వరగా దిగుము. నేడు నేను నీ యింట నుండవలసి యున్నది". అతడు క్రిందికి దిగి ఆయనను చేర్చుకొనెను. ప్రజలు అది చూచి - ఈయన పాపియైన మనుష్యుని యొద్ద బస చేయ వెళ్ళెనని చాలా సణుగుకొనిరి.

"అందుకు యేసు - ఇతడును అబ్రాహాము కుమారుడే; ఎందు కనగా నేడు ఈ యింటికి రక్షణ వచ్చి యున్నది. నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను".

రక్షణ పొందుటకు అతడేమి చేసెను? కేవలము అతడు

ఒక మేడిచెట్టు ఎక్కెనని మాత్రము వ్రాయబడినది. ఇంకను కొన్ని సంగతులు ఇందు ఇమిడి యుండవచ్చును గాని పై సంగతి మాత్రమే వ్రాయబడినది.

## పాపాత్మురాలైన స్త్రీ - లూకా 7 : 36_50

### ( Sinful Woman Luke 7 : 36-50 )

యేసు సీమోను యింట అతిథిగా నున్నపుడు పాపాత్మురాలైన యొక స్త్రీ ఆయన పాదములకు అత్తరు పూసి కన్నీళ్ళతో ఆయన పాదములను కడిగెను.

"యేసు ఆమెతో, నీ పాపములు క్షమింపబడి యున్నవి, నీ విశ్వాసము నిన్ను రక్షించెను, సమాధానము గల దానవై వెళ్ళుమని చెప్పెను"

రక్షణ పొందుటకు ఆమె ఏమి చేసెను ? ఆమె మేడి చెట్టు ఎక్కలేదు. గాని ఆమె తన విశ్వాసమును ప్రదర్శించెను.

## పక్ష వాయువుగల మనుష్యుడు - మార్కు 2:1_12.

### ( Palsied Man - Mark 2 : 1-12 )

కొందరు పక్షవాయువు గల యొక మనుష్యుని నలుగురి చేత మోయించుకొని ఆయన యొద్దకు తీసుకొని వచ్చిరి. చాల మంది కూడి యున్నందున వారాయన యొద్దకు చేర

లేక, ఆయన యున్న చోటికి పైగా ఇంటి కప్పు విప్పి, సందు చేసి పక్షవాయువు గల వానిని పరుపుతోనే దింపిరి.

"యేసు వారి విశ్వాసము చూచి - కుమారుడా, నీ పాపములు క్షమింపబడి యున్నవని" పక్షవాయువు గల వానితో చెప్పెను.

రక్షణ పొందుటకు అతడేమి చేసెను ? యేసు వారి విశ్వాసము చూచెనని నీవు గమనించితివా ? మేము రక్షింపబడునట్లు మాకొరకు నీవు విశ్వాస ముంచుమని నేడు మనము ఎవరితోనైనా చెప్పుదుమా ? ఈరోగి మేడిచెట్టు ఎక్కలేదు. అదియుగాక అతనిలో విశ్వాసమున్నట్టు కూడ చెప్పబడలేదు.

## సిలువపై నున్న దొంగ - లూకా 23 : 43

**( Thief on the Cross - Luke 23 : 43)**

యేసు సిలువపై మరణమునకు అతి చేరువలోనున్నాడనునది స్పష్టమే, అయినను ఆయన ఆఖరి వీలునామా లేక నిబంధన ఇంకను అమలులోనికి రాలేదు. దీనిభావమేమనగా, ఆయన రక్షణను తన ఇష్టమగు షరతుల ప్రకారము ఇవ్వగలడు.

దొంగలలో ఒకడు నన్ను నీ రాజ్యములో జ్ఞాపకము చేసుకొనుమని యేసును అభ్యర్థించెను. అందుకాయన

వానితో - "నేడు నీవు నాతో కూడ పరదైసులో ఉందువని" నిశ్చయముగా నీతో చెప్పుచున్నా ననెను.

రక్షణ పొందుటకు అతడేమి చేసెను? బాప్తిస్మము పొందుడి అను ఆజ్ఞ నుండి తప్పించుకొను వారు అనేక పర్యాయములు సిలువపై నున్న దొంగ దృష్టాంతమును మనకు మాదిరిగా చూపుదురు. అయితే ఈ మనుష్యుడు పాత నిబంధన క్రింద జీవించుట వలన నేడు క్రొత్త నిబంధన ద్వారా రక్షింపబడి దాని క్రిందనే జీవించుచున్న మనకు ఈతని మాదిరి సరిపోదు. పైగా ఇతడు దేవుని నుండి తప్పిపోయిన యూదుడై యుండ వచ్చును. ఆ సమయమందు అతడు రక్షింప బడుట తప్పిపోయిన దేవుని పిల్లలు రక్షింప బడుటతో సమాన మగును. అంతే గాని ఇతని స్థితి అన్యుని వంటిది కాకపో వచ్చును.

## ధనవంతుడైన యౌవన అధికారి

## మత్తయి 19 : 16_22

( Rich Young Ruler - Matthew 19 : 16-22 )

"నిత్య జీవము పొందుటకు నేనేమి చేయవలెను? అను స్పష్టమగు ప్రశ్నతో ఈ యౌవనస్థుడు యేసును సమీపించెను. ఆజ్ఞలు గైకొనుమని యేసు అతనికి చెప్పెను. అవన్నిటిని గైకొనుచున్నాను; ఇకను నాకు కొదువ ఏమని అతడు యేసును అడిగెను.

"అందుకు యేసు - నీవు పరిపూర్ణుడ వగుటకు కోరిన యెడల, పోయి నీ ఆస్తిని అమ్మి బీదల కిమ్ము, అప్పుడు పరలోక మందు నీకు ధనము కలుగును; నీవు వచ్చి నన్ను వెంబడించు మని అతనితో చెప్పెను".

"ఈ ధనవంతుడైన యౌవనస్థుని వలె నేను కూడ రక్షింపబడ కోరుచున్నానని చెప్పు ప్రజలను నీవు ఎందుకు విని యుండ లేదు? సిలువపై నున్న దొంగ జీవించిన చట్టము క్రిందనే ఇతడు జీవించెను. నీవు బాప్తిస్మము పొందుమని యేసు అతనితో చెప్పలేదు. వేరొక ధనవంతునికి చెప్పినది నీవు కూడ చేయుమని కనీసము యేసు ఇతనికి చెప్పలేదు. జక్కయ్య ధనవంతుడు (లూకా 19:2). అయినను నీకు కలిగిన యావత్తు అమ్మి దానిని బీదల కిమ్మని యేసు అతనికి చెప్పలేదు. వీరిరువురికి గల తేడా ఏమనగా ఈ యౌవనస్థుడు యేసును వెంబడించు టకు అతని ఐశ్వర్యము ఆటంకముగా ఉండెను. మనము యేసును వెంబడించుటకు ఆటంకముగా నున్న వాటన్నిటిని త్యజించవలెను. ఈ యౌవనస్థుడు వాటిని వదలు కొనుటకు ఇష్టపడ నందున వ్యసన పడుచు వెళ్ళిపోయెను. జక్కయ్య విషయములో ఇట్లు జరుగ లేదు.

## సిలువ తరువాత

## (After the Cross)

పెంతెకొస్తు అను పండుగ దినమున అపొస్తలులు రక్షణ

అను బహుమానము పొందుటకు వలయు షరతులను మొద టిగా ప్రకటించిన నాటి నుండి యేసు వీలునామా యగు క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చెను.

అపొస్తలులు అట్టి ప్రకటన చేయుటకు దారి తీసిన పరిస్థితులన్నిటిని గూర్చి అ. కా. 2 అధ్యాయములు చదువ గలము. అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందుట వలన సువార్తను సంపూర్ణముగాను ఖచ్చితముగాను ప్రక టింప గలిగిరి. అపొస్తలులను మానవ తీర్పులకు వదలి వేసినచో వారు ప్రకటించిన సువార్త సంపూర్ణమైనదను నమ్మకము మనకు ఉండదు.

పేతురు తన ప్రసంగమందు యేసు వేలు, దావీదు ప్రవ చనములు, క్రీస్తు అద్భుతములను గూర్చి ప్రస్తావించెను. ఈ అంశములు యేసు దేవుని కుమారుడని రుజువు చేసినవి. దానిని బట్టి కలుగు ఫలితము సహజము. అదేమనగా వారు ఈమాట విని హృదయములో నొచ్చుకొని-సహోదరులారా మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడిగిరి ?"

ఈ ప్రజలు మత సంబంధమగు పండుగను ఆచరించు టకు యెరుషలేమునందు కూడి యుండుటను బట్టి రక్షణ పట్ల వీరికి గల ఆసక్తి వెల్లడగుచున్నది. "యేసే ప్రభువు,

క్రీస్తు" అను పేతురు ప్రసంగము యొక్క ముగింపును వారు విన్నప్పుడు, రక్షింపబడుటకు మేమేమి చేయవలెనని వారు ప్రశ్నించిరి ? పేతురు పరిశుద్ధాత్మతో నడిపింపబడిన వాడై వారికి ఈ క్రింది జవాబు నిచ్చెను.

"పేతురు మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అ. కా. 2 : 38).

మీకు కలిగియున్న సమస్తమును అమ్మి దానిని బీదల కిమ్మని వారితో పేతురు ఏల చెప్పలేదు ! ఒకానొక సందర్భములో యేసు అట్లు చెప్పెను. మీ విశ్వాసము మిమ్ములను రక్షించెనని పేతురు వారితో ఎందుకు చెప్పలేదు? అయితే యేసు ఒక సందర్భములో అట్లు చెప్పెను. ఇది రెండు నిబంధనలలో గల తేడా. యేసు జీవించియుండగా ధనవంతుడైన యౌవన అధికారి జీవించి యుండెను. ఇప్పుడయితే పేతురు క్రీస్తు మరణము తరువాత బోధించుచున్నాడు.

ఇది చాలా సూక్ష్మమయిన విషయము. క్రీస్తు దేవుని కుమారుడని నమ్మినవారు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడిరి. నేడు లోకమునకు యీ ప్రకటన ఇంకను అవసరము.

యేసు తన కిష్టమైన షరతులతో తక్షణమే రక్షణ నొసగుటకు ఆయన భౌతికముగా మన మధ్య లేడు. కావున ఇట్టి ప్రణాళిక స్పష్టముగా తెలుపబడి, ప్రకటింప బడుట చేత ఆ షరతులకు లోబడు వారి కందరికి ఈ బహుమానము అందు బాటులో గలదు.

కొన్ని షరతులు గలవు: రక్షణ పొందుటకు షరతులు లేని యెడల లోకములో నున్న వారందరు రక్షింపబడుదురు. అట్టి బోధ బైబిలు ప్రకారమైనది కాదు (మత్తయి 25:46). కేవలము రక్షణ షరతులను పాటించినంత మాత్రాన మనకు రక్షణ లభించునని భావించ వలదు. నోవహు ఓడను నిర్మించుట "విశ్వాసపు క్రియగా" ఉన్నది (హెబ్రీ 11 : 7). అట్లే విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు, బాప్తిస్మము అనునవి కూడ విశ్వాసపు క్రియలై యున్నవి. అదే విధముగా అబ్రాహాము దేవునికి లోబడి స్వదేశమును విడిచిపెట్టుట గూడ విశ్వాసపు క్రియ (హెబ్రీ 11 : 8).

రక్షణ పొందుటకు అవసరమగు బాప్తిస్మమను క్రియను కొందరు త్రోసివుచ్చి కేవలము విశ్వాసమువలన రక్షణ కలుగునని బోధింతురు. మతశాఖల వారు తమ పురాతన విశ్వాస ప్రమాణ గ్రంథములలో యిట్లు వ్రాసి కొనిరి. "ఎందుకనగా విశ్వాసము ద్వారానే నీతిమంతులముగా తీర్చబడుదుమను సిద్ధాంతము మిక్కిలి హితకర

మైనదిగాను పూర్తి ఆదరణ కలుగజేయు సిద్ధాంతముగాను ఉన్నది." బైబిలుతో విభేధించు బోధనలు ఆదరణ నెట్లు కలిగించును? "మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రము గాక క్రియల మూలముననుు నీతిమంతుడని యెంచబడునని మీరు దీనివలన గ్రహించితిరి" (యాకోబు 2 : 24).

నిజానికి, విశ్వాసము ఒక క్రియ యైయున్నది. "యేసు-ఆయన పంపినవానియందు మీరు విశ్వాస ముంచుటయే దేవుని క్రియయని వారితో చెప్పెను" (యోహాను 6 : 29). గనుక విశ్వాసము దేవుని క్రియయై యున్నది. అంతేగాని అది మానవుని క్రియగాదు. ఇది మానవులు చేయు క్రియ యైనను అది దేవుని ఆజ్ఞయైయున్నది. అదే విధముగా మారుమనస్సు, ఒప్పుకోలు, బాప్తిస్మము కూడ దేవుని క్రియలు. ఈ క్రియలను గూర్చి మనము అతిశయపడ వీలులేదు (ఎఫెసి 2 : 8, 9). ఎందుకనగా మనము కేవలము దేవునికి లోబడుచున్నాము. దేవుడే ఆ క్రియలను గూర్చి ఆజ్ఞాపించి నందున అవి దేవుని క్రియలు.

## సిలువ తరువాత గల ఇతర ఉదాహరణలు

## ( Other Examples after the Cross )

1) సీమోను నమ్మెను మరియు బాప్తిస్మము పొందెను (అ. కా. 8 : 13).

2) సమరయులు నమ్మిరి బాప్తిస్మము పొందిరి (అ.కా. 8:12).

3) ఐతియొపీయుడైన నపుంసకుడు యేసును గూర్చి విని బాప్తిస్మము పొందగోరెను. నమ్మినచో నీవు బాప్తిస్మము పొందవచ్చునని ఫిలిప్పు అతనికి చెప్పెను. "యేసు క్రీస్తు దేవుని కుమారుడని నమ్ముచున్నానని" ఫిలిప్పుతో అతడు చెప్పెను. అంతట అతడు రథమును నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్ళలోనుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను. (అ. కా. 8 : 26-40).

4) "ప్రభువా నేనేమి చేయవలెను ?" అని అడుగుట ద్వారా సౌలు తన విశ్వాసమును ఒప్పుకొనెను. మూడు దినములు అన్నపానీయములు త్యజించుట ద్వారా అతడు తన మారుమనస్సును కనబరచెను. "నీవు లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని అతనికి చెప్పబడెను" (అ.కా. 22:16). అతడు బాప్తిస్మము పొందెను (అ. కా. 9 : 18).

5) కొర్నేలి మార్పు నొందుటను గూర్చి లిఖించబడినది (అ. కా. 10 : 11). అతడు నమ్మెను (అ. కా. 10 : 43);

మారుమనస్సు పొందెను (అ. కా. 11 : 18); మరియు బాప్తిస్మము పొందెను (అ. కా. 10 : 47-48).

6) లూదియ సువార్తను వినెను, దానిని నమ్మెను, మరియు బాప్తిస్మము పొందెను (అ. కా. 16 : 14-15).

7) "రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను?" అని చెరసాల నాయకుడు ప్రశ్నించెను. నమ్మవలెనని పౌలు అతనికి బోధించెను. మరియు అతడు బాప్తిస్మము పొందెను (అ. కా. 16 : 25-34).

8) క్రిస్పు నమ్మెను (అ.కా. 18 : 8); మరియు బాప్తిస్మము పొందెను (1 కొరింధి 1 : 14).

9) కొరింధీయులు నమ్మిరి మరియు బాప్తిస్మము పొందిరి (అ. కా. 18 : 8).

రక్షింపబడుటకు మన మేమి చేయ్యవలెనో తెలుసుకొనుటకు యీ ఉదాహరణలు మనకు సహాయ పడును పెంతెకొస్తు నాడు క్రొత్త నిబంధన అమలు లోనికి వచ్చిన తరువాత ఇవన్నియు సంభవించినవి. ప్రతి వ్యక్తి యీ ఉదాహరణలను జాగ్రత్తగా పరిశీలించి తాను రక్షణ షరతులను అనుసరించు చున్నానా యని చూచుకొన వలెను. మనము ఈ లోకములో ఒకసారి మాత్రమే జీవించుదుము, గనుక పొరబాటు కుండగ లోబడుటకు అశ్రద్ధ చూపకుండుట అత్యావసరము. పొరబాటు కుండగ ఉండుట తప్పనిసరి.

# దేవుని క్రియ

## ( The Operation of God )

రక్షణ దేవుని క్రియయై యున్నది. మారుమనస్సు మానవుని అంతరంగ మందు పుట్టును, కాగా దేవుని మనసు నందు క్షమాపణ పుట్టును. మానవుడు తాను రక్షించుకొన లేడు అయితే దేవునికి విధేయత చూపినచో ఆయనే వానిని రక్షించును. ఈ క్రియ అంతటికి బాప్తిస్మము కీలకమైన అంశము. ఇది ఒకనిని వెలుపల నుండి లోపలికి ప్రవేశ పెట్టు ఆఖరి మెట్టు. క్రొత్త నిబంధనలో మార్పు నొందిన ప్రతి వారు బాప్తిస్మము పొందుటతో, తమ విధిని నెరవేర్చు కొన్నారు.

బాప్తిస్మము, రక్షణలను బైబిలు ఎట్లు కలిపిందో నీవు గమనించితివా? (మార్కు 16 : 16; అ.కా. 2 : 38; 22 : 16; 1 పేతురు 3 : 21 చూడుము). నీటిలో యేదో అద్భుత శక్తి గలదని దీని భావమా? అట్టి బోధను చేయు వానిని నేనెరుగను. అయితే బాప్తిస్మము రక్షించునను సత్యము నిలిచి యున్నది.

బాప్తిస్మము ఎట్లు రక్షించునో యీ ప్రకారము విపులీకరించబడినది: "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీ రెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మన

మును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" (రోమా 6 : 3-4).

మనము బాప్తిస్మము పొందినప్పుడు ఆయన 'మరణములోనికి' పొందితిమి. ఇది చాలా ముఖ్యమైన మాట. మనము క్రీస్తు మరణములో తప్పని సరిగా పాలు పొందవలెను. యేసు సిలువపై నుండగా ఏమి జరిగెనో నీకు గుర్తున్నదా ? యూదుల పండుగనాటికి ఎవరును సిలువపై నుండకుండ వారిని త్వరగా చంపుటకు వారి కాళ్ళను విరుగగొట్టవలెనని రోమా సైనికులు సిలువపైనున్న వారి యొద్దకు వచ్చిరి. యేసు అప్పటికే చనిపోయి యుండుట వారు చూచినపుడు ఆయన ఎముకలలో ఒక ఎముకయైనను విరవబడదను లేఖనము నెరవేరునట్లు ఆయన కాళ్ళను వారు విరుగగొట్టలేదు.

"సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్ళును కారెను" (యోహాను 19 : 34). యేసు బ్రతికి యుండగా మరణములో రక్తమును చిందించెను. ఆయన రక్తము ద్వారా రక్షింపబడవలెనన్న ఆయన మరణములో మనము పాలు పొందవలసి యున్నది. ఏలయనగా మన కొరకు ఆయన రక్తము మరణములోనే చిందించ బడెను. ఆయన మరణము లోనికి బాప్తిస్మము

పొందుట ద్వారా మనము దీనిని నెరవేర్చగలము. ఆయన రక్తము లోనికి మనము ప్రవేశించినపుడు మనకు పాప క్షమాపణ కలుగును. మనము నూతన జీవము పొందునట్లు ఆయనతో కూడ లేపబడితిమని పౌలు ఇందు వలననే చెప్పెను.

బాప్తిస్మము రక్షించునా? నిశ్చయముగా రక్షించును. పాప క్షమాపణ అనుగ్రహించుటకు నీటిలో శక్తి గలదా ? లేదు, గాని రక్తములో క్షమా శక్తి గలదు. బాప్తిస్మము మనలను క్రీస్తు మరణము లోనికి ప్రవేశ పెట్టును. ఆయన మరణములో చిందింప బడిన రక్తము ద్వారా మనకు క్షమాపణ కలుగు చున్నది. ఈ విధముగా బాప్తిస్మము రక్షించును.

## కొలస్సయులకు 2:11–13

### ( Colossians 2 : 11-13 )

"మీరును, క్రీస్తు సున్నతి యందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయన యందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు బాప్తిస్మ మందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావ మందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి".

చేతులతో చేయబడని సున్నతిని గూర్చి పౌలు వివరించు చున్నాడు. వైద్యుడు శరీరము నకు చేతులతో చేయు సున్నతిని

గూర్చి మన నెరుగుదుము. యూద పురుషులు సున్నతి పొందవలెనని పాత నిబంధన ఆజ్ఞాపించినది. అయితే ఇక్కడ చేతులతో చేయబడని అంతరంగ సున్నతి మాత్రమే పాపములను తీసివేయు చున్నది. ఇది దేవుని యొక్క క్రియ. ఇదెప్పుడు సంభవించును ?

మనము క్రీస్తు మరణము లోనికి బాప్తిస్మము ద్వారా పాతిపెట్టబడి నప్పుడు దేవుని క్రియ మనలో పని చేయుట ఆరంభ మగును. ఆయన మరణములో చిందించిన రక్తమును మనము తాకినపుడు దేవుడు మన పాపములను తీసివేయును. మనము క్షమాపణ పొందుదుము. నూతన సృష్టిగా మనము నీటిలో నుండి లేపబడుదుము (II కొరింధి 5 : 17).

ఇది దేవుడు తన క్రియను నెరవేర్చుటకు ఏర్పచు కొనిన మార్గము. రక్షింప బడుటకు మనము ఆయన కుమారుని రక్తమును చేరవలెనని దేవుడు కోరుచున్నాడు. ఈ సంగతిని అనేక లేఖనములు బోధించు చున్నవి (1 యోహాను 1 : 7; ప్రకటన 1 : 5; 1 పేతురు 1 : 18-20).

దేవుని క్రియ మాత్రమే క్షమాపణ నివ్వగలదు. క్రీస్తు రక్తమును చేరుటకు ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందుట ద్వారా దేవుని క్రియలో పాలు పొందినట్లు క్రొత్త నిబంధనలో పాపక్షమాపణ పొందిన వారి

దృష్టాంతములు మనకు రుజువు చేయుచున్నవి. దేవుని క్రియలో పాలు పొందని వాడెవడు పాపక్షమాపణ పొందినట్లు చెప్పుకొనలేడు. ఇది కేవలము ఒక భావము మాత్రము కాదు, గాని దేవుని చిత్తమునకు విధేయతతో కూడిన ప్రేమ పూర్వకమగు ఒక క్రియ !

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 11

1. రెండు నిబంధనల గూర్చిన బోధను పునర్విమర్శ చేయుము. హెబ్రి 9 : 16-17.
2. సిలువ ముందు యేసు రక్షించిన ఉదాహరణలను ఐదింటిని పఠించుము.
3. అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయమందు మొదటి సారిగా ఆరంభమైన "క్రొత్తనిబంధన రక్షణను" పరిశీలించుము. ఈ రక్షణకును "సిలువ ముందు రక్షణ"కును గల భేదమును గమనించుము.
4. అపొస్తలుల కార్యములందు రక్షణ పొందిన 9 ఇతర ఉదాహరణలను పైనున్న ఉదాహరణలతో పోల్చి చూడుము.
5. కొలస్స 2 : 11-13 లో గల దేవుని క్రియను గూర్చి వివరించుము.
6. బాప్తిస్మము ఎట్లు రక్షించును ? మనము క్రీస్తు రక్తము వలన రక్షింపబడితిమా ?

—o—

# అధ్యాయము 12

# క్రీస్తు రెండవ రాకడ

## ( The Second Coming of Christ )

"క్రీస్తు రెండవ రాకడ" అను పదము క్రొత్త నిబంధనలో కనబడక పోయినను దాని భావము మట్టుకు అనేక పర్యాయములు వ్యక్తపర్చ బడెను. ఈ భావమును హెబ్రీ 9 : 28 స్పష్టముగా చెప్పుటను బట్టి మనము ఆ పదమును ఉపయోగించ వచ్చును. "ఆలాగుననే క్రీస్తు కూడ అనేక పాపములను భరించుటకు ఒక్క సారే అర్పింపబడి తన కొరకు కనిపెట్టుకొని యుండు వారి రక్షణ నిమిత్తము పాపము లేకుండా రెండవ సారి ప్రత్యక్ష మగును".

ఈ ప్రముఖమైన అంశము మీద అనేక అబద్ధ బోధలు ప్రచారములో ఉన్నవి. అందు వలన మనము విశాల హృదయముతో బైబిలును తెరచి దీనిని చదువుట అవసరము.

### రూఢిగా

### ( Certainity )

ఆయన రాకడను గూర్చి అనేక వాగ్దానము లున్నవి. మొదటి థెస్సలొనీకయ పత్రికలోని ప్రతి అధ్యాయము ముగింపు భాగమందు ఆయన రాకడను గూర్చి ఏదో ఒక

విషయము చెప్పుట జరిగెను. యేసు రాకడ సంభవించు సమయానికి థెస్సలోనీకయ సహోదరులలో కొందరు బ్రతికి యుండనిచో వారు గాని, వారి ఆప్తులు గాని ఆయన రాకడ వలన కలుగు ఆశీర్వాదములు పొంద లేరు అనెడి తప్పుడు అభిప్రాయమును కొందరు సహోదరులు కలిగి యుండిరి. ఈ అభిప్రాయములను మొదటి థెస్సలోనీకయ పత్రిక యందలి బోధ సరిదిద్ద లేదు. కావున పౌలు వారికి రెండవ పత్రికను వ్రాయ వలసి వచ్చెను. అతడు వారినిట్లు హెచ్చరించెను, "మీరు త్వరపడి చంచల మనస్కులు కాకుండ వలెననియు, బెదర కుండవలెననియు మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడను బట్టియు, మనము ఆయన యొద్ద కూడుకొనుటను బట్టియు మిమ్మును వేడుకొనుచున్నాము" (II థెస్స 2 : 2). క్రీస్తు రాకడకు మునుపు భ్రష్టత్వము కలుగునని యీ క్రింది వచనములు తెల్పుచున్నవి.

మన ప్రభువు తిరిగి వచ్చెదనని స్పష్టముగా వాగ్దానము చేసెను. "నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరిచిన మెదల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరలా వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోదును" (యోహా 14 : 3). బైబిలును నమ్ము జనులలో యేసు రాకడ విషయంలో ఏకాభిప్రాయము గలదు. కాని "రాక

డను" గూర్చిన యితర అంశములలో వారియందు లోతైన భేదాభిప్రాయములు గలవు.

## ఆయన తిరిగి వచ్చు సమయము

## ( Time of his Return )

"అయితే ఆ దినము గూర్చియు ఘడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని యే మనుష్యుడైనను ఎరుగరు" (మత్త 24 : 36). ఆయన రాకడ సమయమును గూర్చి యీ వాక్యము విశదముగా ఉన్నది. దానిని అంతటితో సరిపెట్టుటకు బదులు క్రీస్తు రాకడ సంభవించు దినమును నిర్ణయించి, చెప్పుచున్న వారు నేటికింకను గలరు.

ఏసు రాకడ 1843 లో సంభవించునని విలియమ్ మిల్లర్ తన అనుచరులను భ్రమింప జేసెను. వారు తెల్లని అంగీలను ధరించి, కొండ యెక్కి, ఆయన రాకడ కొరకు కనిపెట్టిరి. అయితే ఆయన రాలేదు. తన లెక్కలు తప్పినవి, ఇప్పుడయితే ఆయన 1844 సంవత్సరములో తప్పక వచ్చునని మిల్లర్ మరల చెప్పెను. ఇంతకు ముందువలె వారు ఇప్పుడును కనిపెట్టుట కొరకు కొండ ఎక్కిరి, ఈసారి కూడా మిల్లర్ అబద్ధ ప్రవక్తని నిరూపించబడెను. ఎలెన్ జి. వైట్ అను నామె అతని అనుచరులను చేరదీసి అతని బోధనకు తన "సబ్బాతు" అను అబద్ధ సిద్ధాంతమును కలిపెను.

ఆమె తన దర్శనమందు పది ఆజ్ఞలను చూచితి ననియు, అందు నాల్గవ ఆజ్ఞ ("సబ్బాతును పరిశుద్ధ దినముగా ఆచరించుటకు జ్ఞాపక ముంచుకొనుము") ప్రకాశవంతముగా కన బడెననియు చెప్పెను. అట్లు, వైట్ తన "సబ్బాతు" దిన అభిప్రాయమును మిల్లర్ యొక్క "ఎడ్వెంటిస్టు" అభిప్రాయ ముకు జోడించుట మూలమున "సెవెంత్ డే ఎడ్వెంటిస్టు సంఘము" ఏర్పడెను.

"యెహోవా సాక్షులు" క్రీస్తు రాకడ దినమును తరుచుగా నిర్ణయించు చుందురు. కాని, అందరి వలె వారు కూడా అబద్ధ సాక్షులుగానే మిగిలి పోవుచున్నారు. క్రీస్తు రాకడ సమయమును అట్టి రీతిగా నిర్ణయించు వారిని నేటి కాలపరిణామములు సంగతి ఏమిటి యేసు ఎప్పుడు తిరిగి వచ్చును అనునవి మీ కెట్లు తెలియును అని ప్రశ్నించగా వారు దానియేలు, యెహెజ్కేలు మరియు ప్రకటనల గ్రంథ ముల నుండి తెలిసికొంటిమని చెప్పుదురు. మరియు అవన్నియు ఆ గ్రంధాలలో విశదముగా వ్రాయ బడెననియు అందురు.

ఇది మిక్కిలి విడ్డూరమైన సంగతి. యేసు దానియేలు, యెహెజ్కేలు గ్రంధములు కలిగియుండుట మాత్రమే కాదు గాని, యోహానుతో చెప్పి, అతనిచే వ్రాయించిన ప్రకటనల గ్రంథము కూడా ఆయన యొద్ద ఉండెను. మరియు ఆయన ఆ గ్రంథములను చదివెను, వాటిని అర్థము చేసికొనెను.

ఆ గ్రంథము లందలి జ్ఞానమును మాత్రమే గాక బైబిలు నందలి మిగిలిన గ్రంథముల జ్ఞాన మంతయు ఆయన కలిగినవాడై ఇట్లు చెప్పెను, "నా రాకడ గూర్చి తండ్రికి తప్ప యెవనికిని తెలియదు". ఈ రోజుల్లో యేసు కంటె తెలివైన వారుండుట సాధ్యమా ? వారయితే రాకడ సమయమును నిర్ణయింప గలరేమో గాని అది క్రీస్తుకు మాత్రము సాధ్యము కాదు.

## ఆయన రాకడ విధానము

## ( Manner of his Coming )

### 1. స్వయముగా (Personally)

యేసు పరలోకమునకు ఆరోహణుడై నప్పుడు దూతలు, అపొస్తలులకు కనబడి ఆయన రాకడను గూర్చి వాగ్దాన మిచ్చిరి. "గలిలయ మనుష్యులారా మీరెందుకు నిలిచి అకాశము వైపు చూచుచున్నారు? మీ యొద్ద నుండి పర లోకమునకు చేర్చుకొన బడిన యీ యేసే ఏ రీతిగా పరలోక మునకు వెళ్ళుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పెను" (అ.కా. 1:11). యేసుక్రీస్తు తానే తిరిగి వచ్చును, ఆయనకు బదులు వేరొకనిని ఆయన పంపడు.

2. వినుచుండగా (Audibly)

"దీనికి ఆశ్చర్య పడకుడి, ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని, మేలు చేసిన వారు జీవ పునరుత్థానము నకును, కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానము నకును బయటికి వచ్చెదరు" (యోహా 5 : 28, 29).

ఆయన స్వరములో నున్న ప్రభావము ఏమిటి? మృతుడైన లాజరును ఆయన లేపి, "లాజరు! బయటికి రమ్ము" అని చెప్పెను. "లాజరు రమ్ము" అని ఒక్కనినే ఆయన పిలిచెను గాని లేనిచో మృతు లందరు బయటికి వచ్చేవారు. యేసు మరలా వచ్చినపుడు, మనము ఆయన స్వరము వినగలుగుదుము.

3. చూచు చుండగా (Visibly)

"ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు. ప్రతి నేత్రమును ఆయనను చూచును. ఆయనను పొడిచిన వారు చూచెదరు. భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు" (ప్రక 1 : 7).

ఏసు 1914 సంవత్సరములో తిరిగి వచ్చి 1918 సం॥రములో దేవుని రాజ్యములోనికి ప్రవేశించెనని యెహోవా సాక్షుల కధనము ఆల్బర్ట్ గార్డనర్ అను యీ గ్రంధకర్త "క్రీస్తు రాకడను" మీరు చూచితిరా? అని 1914 సంవత్స

తములో కొందరిని ప్రశ్నించగా, వారు "చూడలేదు" అని జవాబు నిచ్చిరి. అనగా క్రీస్తు తిరిగి రాలేదని అర్థమగు చున్నది. అయితే భౌతిక నేత్రముతో గాక భావనా నేత్రముతోనే (Eye of Understanding ఆయన అగపడునని వారు చెప్పుదురు. అదియు యథార్థము కాదు; ఏలయనగా "ప్రతీ నేత్రము ఆయనను చూచునని" పై వచనము చెప్పుచున్నది. ప్రతి మనుష్యునికి భావనా నేత్రము సహజముగా ఉండును. కావున ఆయన వచ్చి యుండినచో ప్రతి మనుష్యుడు ఆయనను చూచి యుండవలెను. ఆ నేత్రము ఏదయినను ప్రతి మనుష్యునికి అది ఉండును; ప్రతి నేత్రము ఆయనను చూచును.

4. అనుకొనని ఘడియలో (Un Announced)

"అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో గతించి పోవును. పంచ భూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమై పోవును" (2 పేతురు 3 : 10).

"రాత్రి వేళ దొంగ యేలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును" (1 థెస్స 5 : 2). ఒక దొంగ ఎట్లు వచ్చును ? ఇది నా స్వానుభవము. ఒక రాత్రి దొంగ నా ఇంటిలో ప్రవేశించి, ప్రతి గదిని, గదిలోని సొరుగులను తెరచి, అతనికి కావలసిన

దానిని చేత పట్టుకొని పోయెను. దొంగతనము జరుగు సమయమున పత్రిక గల సంఘ ఆరాధనలో మేము పాల్గొనుచుంటిమి. దొంగలు పడుదురని మేము ఎరిగినచో, ఆ రాత్రి మేము గృహమందే ఉండు వారము. అతడు మా తలుపు తట్టి రాత్రి వేళ 8 నుండి 10 గంటల మధ్య వచ్చెదనని మాకు తెలుపలేదు. అతని రాకడ సంపూర్తిగా అనుకొనని ఘడియలో సంభవించినది.

రాత్రి వేళ దొంగ వచ్చినట్లు యేసు వచ్చును. ఆయన రాకడకు సూచనలు లేవు. మత్తయి 24 వ అధ్యాయములో గల సూచనలు యెరూషలేము నాశనము గూర్చి ఇవ్వబడినవి. అవి ఆ తరములోనే సంభవించినవి (34 వ).

ఒక దినమున గొప్ప శబ్దము వినబడును. మేఘముల మధ్య ఆ యేసునే మనము చూతుము, మరియు శక్తివంతమైన ఆయన స్వరమును విందుము. విశ్రాంతి నొంద పని లేదు. పొరబాటు లనునవి జరుగవు. ఎవరు ఆలస్యమగుట గానీ, హాజరు కాకుండుట గాని జరుగదు.

## ఆయన రాకడ ఉద్దేశ్యము

## (Purpose of His Coming)

యేసు ఎప్పుడు తిరిగి వచ్చునో మనకు తెలియ

కున్నను, ఆయన ఎందుకు తిరిగి వచ్చునది బైబిలు కొన్ని సంగతుల ద్వారా బయలు పరిచినది. ఆయన రాకడలో గల మూడు ప్రతికూల కారణములు మూడు అనుకూల కారణములు గమనింతము :

### 1. ఆయన పాపమునకు బలియగుటకు వచ్చుట లేదు (He is not Coming as a Sacrifice for Sin)

"ఆలాగుననే క్రీస్తు కూడా అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి తనకొరకు కనిపెట్టుకొని యుండు వారి రక్షణ నిమిత్తము పాపము లేకుండా రెండవ సారి ప్రత్యక్షమగును" (హెబ్రి 9 : 28). పాపము లేకుండా ప్రత్యక్ష మగును అనగా పాపమునకు బలి అగుట కొరకు వచ్చుట లేదు, ఆయన మొదటి సారి వచ్చినప్పుడు పాప ముతో వచ్చెనని కాదుగాని, పాపమునకు బలి యగుట కొరకు వచ్చెను.

"ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి యగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (II కొరింథి 5 : 21). యేసును పాపముగా చేసెను అనగా ఇతరుల నిమిత్తము ఆయన బలి అర్పణముగా చేయ బడెను. అయితే ఆయన మరలా వచ్చినప్పుడు బలి అగుటకు కాదు, ఏలయనగా మొదటి బలి సంపూర్ణమైనది. సరిపోయినది.

అది "ఒక్కసారే" అర్పింపబడెను (హెబ్రి 10 : 10).

2. ఆయన రాజుగా అగుటకు వచ్చుట లేదు ( He is not Coming to Become a King )

ఆయన ఇదివరకే రాజుగా ఉండెను. ఆయన దేవుని కుడి పార్శ్వమున కూర్చుండుటకు లేప బడెను. అయన అక్కడ ఉండి ఇప్పుడు పాలన చేయుచున్నాడు. "శ్రీమంతుడును, అద్వితీయుడును అగు సర్వాధిపతి యుక్త కాలములందు ఆ ప్రత్యక్షతను కనుపరచును. ఆ సర్వాధిపతి రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునై యున్నాడు" (1 తిమోతి 6 : 15).

మన రాజు నామకార్థము వాడు కాడు. అయనకు ఒక రాజ్యము కలదు. ఆయనకు ప్రజలు కలరు, చట్టము కలదు, అధికారము కలదు. "పరలోక మందును, భూమి మీదను ఆయనకు సర్వాధికారముకలదు" (మత్త 28 : 18). ఆయన ఇప్పుడు రాజుగా ఉన్నాడు.

3. ఆయన రాజ్యమును స్థాపించుటకు వచ్చుట లేదు (He is Not Coming to Establish A Kingdom)

ఆరవ అధ్యాయ మందు రాజ్యమును గూర్చి, అది ఏర్పడిన సమయమును గూర్చి వివరములు ఇచ్చి యుంటిమి. వానిని ఇక్కడ తిరిగి చెప్ప అవసరము లేదు. రాజ్యము, శక్తి, పరిశుద్ధాత్ముడు కూడి కలసి వచ్చినవి. పరిశుద్ధాత్మ

పెంతెకోస్తు దినమున వచ్చియున్నందున, రాజ్యము ఆ దినముననే వచ్చెనని మనము గ్రహించవలెను (మార్కు 9:1, అ.కా. 1 : 8, 2 : 1-4 చదువుము).

క్రీస్తు రాకడకు గల మూడు అనుకూల కారణములను చూతము :

1. ఆయన రాజ్యమును దేవునికి అప్పగించుటకు రాబోవుచున్నాడు.

(He is coming to deliver the Kingdom to God)

"అటు తరువాత ఆయన సమస్తమైన ఆధిపత్యమును సమస్తమైన అధికారమును, బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యము అప్పగించును, అప్పుడు అంతము వచ్చును" (1 కొరింథి 15 : 24). ఆయన రాజ్యము స్థాపించుటకు రావటం లేదు. మొదట వచ్చినప్పుడు ఆయన స్థాపించిన రాజ్యమును తండ్రికి అప్పగించుటకు రాబోవుచున్నాడు. గమనించుము: ఆయన పాలనను, అధికారమును చేపట్టుటకు కాదు గాని దానిని అంత మొందించుటకు వచ్చుచున్నాడు.

రక్షణ రాజ్యము నందు లభించును గావున, అట్టి రాజ్యములో మనము ఉండు గొప్ప తరుణమును గమనించవలెను. అదియు గాక "క్రొత్త జన్మ" యొక్క ప్రాముఖ్యతను, దాని అవసరతను కూడ యిది తెలుపుచున్నది.

ఏలయనగా క్రొత్త జన్మ లేకుండా మనము రాజ్యము లోనికి ప్రవేశింప నేరము.

2. ఆయన లోకమునకు తీర్పు చెప్పుటకు వచ్చుచున్నాడు.

(He is coming to Judge the World)

"తెలియ బడని దేవుడు" అని పౌలు చేసిన ప్రసంగములో, అతడు మారుమనస్సు, న్యాయ విమర్శలు రెండింటిని కలిపి చెప్పెను. "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను. ఇప్పుడైతే అంతట అందరు మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి ఒక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీనిని నమ్ముటకు అందరికి ఆధారము కలుగ జేసియున్నాడు" (అ. కా. 17 : 30, 31). మనము తీర్పును ఎదుర్కొందుము కావున నీతిగా బ్రతుక వలెను. లెక్క అప్పగించ వలసిన ఒక దినమున్నది. మన జీవితాల గురించి మనము లెక్క అప్పగించవలెను. ఆ సంగతిని ఎరిగిన వారమై మనము నీతిగా జీవించ వలెను. మనము పాపము చేసినచో, దాని నుండి మారుమనస్సు నొందవలెను.

యేసు తిరిగి వచ్చును, ఆయన రాజుగా గాక తీర్పరిగా

(న్యాయాధిపతి) వచ్చును. "ఇక మీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడి యున్నది. ఆ దినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే గాకుండా తన ప్రత్యక్షతను అపేక్షించు వారి కందరికి అనుగ్రహించును" (2 తిమో 4 : 8). ఆయన నీతిమంతుడైన న్యాయాధిపతి. ఆయన న్యాయమును జరిగించును. ఆయన సమస్త సత్యములు ఎరిగినవాడు.

"తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపర్చునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు" (యోహా 5 : 22). ఒకడు నీతిగల వాడయితే, అతడు "భళా మంచి నమ్మకమైన దాసుడా, ప్రభువు యొక్క నిత్య సంతోషము లోనికి ప్రవేశించుమని" యేసు చెప్పిన మాటను వినగలడు.

### 3. ఆయన ప్రతిఫలమిచ్చుటకు, శిక్షించుటకు వచ్చుచున్నాడు :

### ( He is Coming to Reward and Punish )

దండించుట అనునది ప్రముఖ సిద్ధాంతము కానేకాదు, అయినను, దుష్టులకు నిత్యదండన, విధేయులగు వారికి నిత్యజీవము అని ప్రభువు స్పష్టముగా బోధించెను. "వీరు నిత్య

శిక్షకు, నీతిమంతులు నిత్యజీవమునకు పోవుదురు" (మత్త 25 : 46). వారిరువురి కాలపరిమితి ఒక్కటే.

మన గమ్యము పరలోకము లేక నరకమై యున్నది. మూడవ స్థానము లేదు. మనము జీవించు జీవిత విధానము మన మెక్కడికి వెళ్ళునది నిర్ధారించును. "దీనికి ఆశ్చర్య పడకుడి, ఒక కాలము వచ్చుచున్నది. ఆ కాలమున సమాధు లలో ఉన్న వారందరు ఆయన శబ్దము విని మేలు చేసిన వారు జీవ పునరుత్థానమునకును, కీడు చేసిన వారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహా 5 : 28, 29). తీర్పరిగా ఉన్న యేసు, ప్రవేశించుము లేదా వెడలి పొమ్ము అని చెప్పును. ఆ సమయాన ఆయన మనకేమి నిర్ధారించి చెప్పునది, మనమిప్పుడు జీవించు జీవితమై యున్నది. లోకము యొక్క తుది తీర్పును ఎరిగిన వారమై మనమెట్లు జీవించుచున్నామో పరిశీలించి, వెలుగులో నడచుకొనునట్లు చూచుకొన వలెను.

"రాత్రి వేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును. లోకులు నెమ్మదిగా ఉన్నది, భయ మేమియు లేదని చెప్పుకొను చుండగా, గర్భిణీ స్త్రీకి ప్రసవ వేదన వచ్చునట్లు వారికి అకస్మికముగా నాశనము తటస్థించును. గనుక వారెంత మాత్రమును తప్పించుకొనలేరు. సహోదరులారా, ఆ

దినము దొంగ వలె మీ మీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారు కారు. మీ రందరు వెలుగు సంబంధులు, పగటి సంబంధులై యున్నారు. మనము రాత్రి వారము కాము, చీకటి వారము కాము. కావున ఇతరుల వలె నిద్ర పోక మెలకువగా ఉండి మత్తులము కాక యుందము" (1 థెస్స 5 : 2-6).

న్యాయ విమర్శను క్రీస్తు రాకడ లోని ఉద్దేశ ములను మనము ఎరిగిన వారమై, ఆయన రాజ్యము లోనికి ప్రవేశించుటకు వేగిర పడి, నమ్మకమైన వారిగా ఉండ వలెను (కొలస్స 1 : 13, ప్రక 2 : 10). ఆయన ఎప్పుడు వచ్చునో మనకు తెలియదు, గాని ఆయన వచ్చునని మాత్రము మన మెరుగుదుము. ఆయన వచ్చి నప్పుడు సిద్ధముగా ఉండుటకు మనము అనుదినము నీతి, ప్రేమ, విధే యతలు గల వారమై జీవించుచుండ వలెను.

## చర్చించుటకు ప్రశ్నలు – అధ్యాయము 12

1. విలియమ్ మిల్లర్ గూర్చిన సంఘటనను వ్రాయుము.
2. ఒకడు దానియేలు, యెహెజ్కేలు, ప్రకటనల గ్రంథ ములనుండి "ప్రభువు రాకడ దినమును" తెలిసికొన గలడా ?

3. యేసు స్వయముగా, వినుచుండగా, చూచు చుండగా, వచ్చునని చెప్పుచున్న వాక్యములను చర్చించుము.

4. యేసు రాకడ లోని మూడు అనుకూల ఉద్దేశములు పేర్కొనుము :

5. యేసు రాకడ లోని మూడు ప్రతికూల ఉద్దేశములు పేర్కొనుము :

6. ఆయన రాకడను గూర్చియు, న్యాయ విమర్శను గూర్చియు ఎరిగిన వారమై మన మేమి చేయవలెనని తెలియు చున్నది ?

—o—

# అధ్యాయము 13

## పరదైసును తిరిగి పొందెను

## ( Paradise Regained )

దేవుడు తన ప్రణాళికను వెల్లడి పరచనిచో ఏదేను వనము ఆవలి వైపున ఉన్న మానవాళి, నిరీక్షణ లేనివారుగా నిరాశతో మృతినొంది, "ధనవంతునివలె" నరకములో బాధ నొందెడి వారు "ఏలయనగా మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా రక్షణ పొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రత పాలగుటకు నియమింపలేదు" (1 థెస్స 5 : 9). పాపము ప్రవేశింపక మునుపు దేవునికి, ఆదాము, హవ్వలకు మధ్య సంపూర్ణ సహవాస ముండెను. అట్టి సహవాసమును మనము ఆశించినను, అది అర్థము చేసి కొనుట మనకు కష్టమగును. వారిలో గల ఆ సహవాస సంబంధమును పాపము తుంచి వేసెను. ఇప్పుడు వారు వేరు పర్చబడిరి. ఆదాము, హవ్వలు దోషులైరి. వారు దేవుని ఆజ్ఞను అతిక్రమించి, పాపము చేసిన వారిలో మొదటివారైరి.

అపొస్తలుడైన యోహాను పాపమనగా ఏమిటో చెప్పెను. "పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును. ఆజ్ఞాతిక్రమమే పాపము" (1 యోహా 3:4). అట్టి

అజ్ఞాతిక్రమమును ఆదాము, హవ్వలు చేసిరి. మనమును దానిని చేయుచున్నాము. యేసు మాత్రము ఈ జాబితా లోనికి రాడు. "అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవు చున్నారు" (రోమా 3 : 23). పాపము చేయని దెవరు, నియమము తప్పని దెవరు? అశుద్ధ అనెడి పాపము నుండి ఎవరును తప్పించుకొన లేరు (యాకోబు4:17).

మన సమస్య ఆదాము నుండి సంతరించు కొన్నది కాదు. ఆదాము పాపము వలన మనము దేవుని నుండి దూరము కాలేదు. మన పాపము వలనే మనము ఆయన నుండి వేరైతిమి. "మీ పాపములు ఆయన ముఖమును మీకు వేరు పరచెను. గనుక ఆయన ఆలకింప కున్నాడు" (యెషయ 59 : 2). మనము ఇతరులపై అబద్ధముగా నేరము మోపి వారిని నిందింతుము, అయినను అందలి తప్పు మనదై యుండును. దేవుని ప్రేమ, కృప కనికరములను బట్టి శిక్ష నుండి మనము తప్పించ బడితిమి. దేవుని యొక్క నిత్య సంకల్పములో ఆయన కుమారుడైన యేసుక్రీస్తు సిలువపై మరణించుట, సంఘము కొరకు క్రీస్తు స్వరక్త మిచ్చి దానిని కొనుట అంతిమ భాగములై యున్నవి. "నా ఘడియ ఇంకను రాలేదు" అని క్రీస్తు అనేక సార్లు చెప్పెను. ఆయన పని ముగిసిన తరువాత, యూదా ఆయనను ముద్దు పెట్టి దుష్టులకు అప్పగించుటకు వచ్చినప్పుడు, యేసు ఇట్లనెను, "మీరు బందిపోటు దొంగ

మీదికి వచ్చినట్టు కత్తులతోను, గుదియలతోను బయలుదేరి వచ్చితిరా ? నేను అనుదినము మీ చెంత దేవాలయములో ఉన్నప్పుడు మీరు నన్ను పట్టుకొనలేదు. అయితే ఇది మీ ఘడియయు, అంధకార సంబంధమైన అధికారమును అనెను" (లూకా 22 : 52, 53). దేవుని కుమారుడు శాపముగా సిలువ వేయబడినప్పుడు యీ లోకము మునుపెన్నడు ఎరుగనట్టి మిక్కిలి అంధకార గడియలను చూచెను. అయినను అవి మిక్కిలి ప్రకాశ వంతమైన గడియలై యున్నవి. ఏలయనగా ఆయన మరణము ద్వారా పరలోకమునకు నూతనమును, జీవమునై యున్న మార్గము ఏర్పడెను.

మనము పొందవలసిన స్థానమును, ఆయన పొందెనని దీని అర్థము. మన పాపమును బట్టి ఆయనకు బదులు మనమే ఆ స్థానమునందు ఉండవలెను. ఆయనే పాపముగా ఆయెను, అనగా మనకొరకు బల్యర్పణముగా ఆయెను. "ఎందుకనగా మన మాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకోసము పాపముగా చేసెను" (2 కొరింథి 5:21). ఆయన మొదటిసారి వచ్చినప్పుడు అందరి కొరకు ఒక్కసారే బల్యర్పణముగా తన్ను తాను అప్పగించుకొనెను" (హెబ్రీ 10 : 10). ఇప్పుడింకొక బలికి తావులేదు. గనుక ఆయన రెండవ సారి వచ్చినప్పుడు "పాపము కొరకు కాదుగాని రక్షణ నిచ్చుట కొరకు" వచ్చును.

# పరలోకము ఒక స్థలము

## ( Heaven is a Place )

ఇది మనస్సులోని ఒక భావన కాదు. మనస్సు యొక్క వట్టి పరిస్థితి కాదు. ఇది నిజముగా గల ఒక స్థలము. నేను ఒక స్థలము నకు వెళ్ళు చున్నానని యేసు రెండు పర్యాయ ములు యోహాను 14:1-3 నందు చెప్పెను. (నరకము కూడా నిజముగా ఉండిన ఒక స్థలము. ధనవంతుడు వెళ్ళిన స్థలము నకు తన సోదరులు రాకూడదని అతడు కోరుకొనెను. లూకా 16 : 28). యేసు చెప్పిన స్థలమందు నిండైన ఆనందము, నిత్య సంతోషము, నిరంతర ప్రేమలు నిలిచి యుండును. ఇందు పవిత్రత, సహవాస, మాధుర్యములు చోటు చేసి కొనును. దానిలోనికి పాపమేమియు ప్రవేశింపదు (ప్రక 21 : 27).

ఇది సామాన్య మానవులు వెళ్ళిన నిజమైన స్థలము, యేసు క్రీస్తు ఎంత నిజమో, పరలోకము కూడా అంతే నిజమై యున్నది. ఏలయనగా, "నేను మీకు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను" అని యేసు చెప్పెను. ఏలియా కూడా సామాన్య మానవుడు, "అతడు సుడిగాలి చేత ఆకాశమునకు ఆరోహణుడాయెను" (2 రాజులు 2 : 11). హానోకు దేవునిని సంతోష పెట్టెను, కావున అతనిని పరలోకమునకు ఆయన తీసికొని పోయెను (హెబ్రి 11 : 5). లూకా 16 అధ్యాయ

మందు గల "ధనవంతుడు, లాజరు" ఉపమానమును బట్టి లాజరు అబ్రాహాము నివసించిన నిజమైన స్థలమునకు వెళ్ళెనని చూడ గల్గుటకు సహాయపడుచున్నది.

## మూడవ ఆకాశము

## ( The Third Heaven )

బైబిలు మూడు ఆకాశముల గూర్చి చెప్పుచున్నది. ఒకటి పక్షులు ఎగురు ఆకాశము. మరొకటి గ్రహము లుండు ఆకాశము. మూడవ ఆకాశము, దేవుడు నివసించు స్థలము; పౌలు అతని దర్శనముల గూర్చి వ్రాయుచు, "మూడవ ఆకాశమునకు కొనిపో బడెను" (2 కొరింథి 12 : 2) అని చెప్పెను. అదే "పరదైసు" అని ఆతడు మూడవ వచనమునందు చెప్పెను. పరలోకమునకు వెళ్ళవలె ననెడి మన ఆశ్లను గూర్చి మాట్లాడినప్పుడు అది దేవుడు నివసించు ఆ స్థలమును సూచించుచున్నది. మనమైతే దేవుని పరదైసును గూర్చి ఎదురు చూచుచున్నాము. "జయించువానికి దేవుని పరదైసులో ఉన్న జీవ వృక్ష ఫలములను భుజింపనిత్తును" (ప్రకటన 2 : 7). ఒకడు పరలోకము గూర్చిన నిరీక్షణ లేకుండా జీవించి, మృతి నొందినచో అతడు పుట్టకుండుటయే మేలగును. ఏల యనగా అతడు తన జీవితంలో సంపూర్తిగా అపజయ మొందుటగును.

# పరలోకము నకు ఎవరు వెళ్లుదురు

## ( Who will go to Heaven )

ఏదేను వనమందు గల జీవ వృక్ష ఫలమును భుజించు హక్కును ఆదాము పాపము చేసినందున కోల్పోయెను. పరలోకమందు గల జీవ వృక్ష ఫలమును మనమైతే రెండవ ఆదామగు క్రీస్తు మూలముగా భుజింప గల్గుదుము. "జీవ వృక్షము నకు హక్కు గలవారై గుమ్మముల గుండా ఆ పట్టణము లోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకు కొను వారు ధన్యులు" (ప్రక 22 : 14).

పరలోకము నకు ఎవరు వెళ్ళగలరో పైనున్న వాక్యమును బట్టి మనము తెలిసికొన వచ్చును. అందరు అక్కడకు పోలేరు. "ఆయన ఆజ్ఞలు పాటించు వారు" మాత్రమే పోగలరు. భక్తి పరు లందరు రక్షింప బడుదురను ఒక ప్రఖ్యాత భావన కలదు. కాని, ఆయన ఆజ్ఞలను పాటించు వారు మాత్రమే రక్షింప బడుదురని యోహాను చెప్పెను. ఇదే సత్యమును మత్తయి 7 : 21 నందు యేసు ఇట్లు బోధించెను, "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోక రాజ్యములో ప్రవేశింపడు గాని పరలోక మందున్న నా తండ్రి చిత్త ప్రకారము జరిగించు వాడు ప్రవేశించును".

ఒకనిని రక్షించుటకు భక్తి, విశ్వాసములు సరిపోయి

నచో, సంఘమును హింసించుచున్న హింసకునిగా ఉన్న పౌలు అను సౌలు రక్షింప బడెడి వాడు. అతని గతకాల జీవితమును గూర్చి పౌలు ఇట్లు చెప్పెను, "నేను నేటివరకు మంచి మనస్సాక్షి గలవాడనై దేవుని యెదుట నడచుకొను చుంటిని" (అ. కా. 23:1). అతడు సంఘమునకు వ్యతిరేకముగా పోరాటము సలిపినప్పుడు రక్షింప బడలేదు. ఏలయనగా అది క్రీస్తుకు వ్యతిరేకమైన పోరాటము (అ. కా. 9:1, 4). ఒకని తప్పు మార్గములను అతని భక్తి, విశ్వాసములు తుడిచి వేయనేరవు. ఒకడు భక్తి విశ్వాసములు కలిగియుండుట అవసరము, అట్లే అతడు సత్య మార్గములో ఉండుటయు అవసరము. యేసు నందును, ఆయన కృప యందును నమ్మిక ముంచుచు ఆయన ఆజ్ఞల ప్రకారము జరిగించుట సత్యమార్గమందుండుట యగును.

ప్రజలు రక్షింపబడుటకు అనుసరింప వలసిన పద్ధతులను అపొస్తలుల కార్యముల గ్రంథము తెలియ పరచినది. ఎవడైనను పరలోకమునకు వెళ్ళ వలెననెడి ఆశను కలిగియుండినచో, అతడు యీ పద్ధతులను లోతుగా చదువుకొనవలెను. మరియు వారు సువార్తకు లోబడిన ప్రకారము అతడును చేయవలెను. యేసు పరలోకమునకు తిరిగి వెళ్ళక మునుపు, 'మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడని' అపొస్తలులతో చెప్పెను. "నమ్మి బాప్తిస్మము

పొందిన వాడు రక్షింప బడును నమ్మని వానికి శిక్ష విధించ బడును" (మార్కు 16 : 16). రక్షింప బడుటకు క్రొత్తనిబంధనలో గల పద్ధతులన్నియు యీ బోధను తెల్పుచున్నవి.

పరలోకము నకు ఎవరు వెళ్లుదురు ? నమ్మకముగా ఉండు వారు మాత్రము. అనగా పవిత్రముగా ఉండుట అని అర్థము కాదు. ఏబది సంవత్సరముల పాటు వివాహ వ్యవస్థలో జీవించిన దంపతులను వారి పాలి భాగస్తులు పవిత్రముగా ఉన్నారా అని ప్రశ్నించి నప్పుడు, వారు లేదు అని జవాబిచ్చుదురు. అయితే ఇంత కాలము పాటు ప్రేమ ఒండొరులకు విశ్వాసముగా ఉన్నామని దృఢపర్చుదురు. దేవునికి మనము విశ్వాస పాత్రులముగా ఉండి పాపములో పడ్డప్పుడు దేవుడు మన యెడల కృప జూపుటకు అవకాశ ముండును. మనము క్రైస్తవుల మైనను, ఎంత శ్రేష్ఠమైన వారుగా జీవించినను పాపములను చేయుదుము. ఆ పాపము విషయమై మనము మారుమనస్సు నొంది నప్పుడు దేవుడు క్షమించును. ఆయన మనలను నమ్మకమైన వారుగా ఎంచును గాని పవిత్రులుగా ఎంచడు.

## పరలోకము దేనిని సూచించు చున్నది

### ( What Heaven Implies )

1. దేవుడు ఉన్నాడు : దేవుడు లేకుంటే, సమస్తము దానికదే వచ్చి పడినచో, పరలోక మున్నదని చెప్పనవసరము లేదు.

2. యేసు రక్షకుడు : ఆయన ప్రేమ, రక్తము, పాపరహిత జీవితము లేకుండా మనము పరలోకమునకు పోలేము. ఏలయనగా మనంతట మనము రక్షించుకొన లేము.

3. బైబిలు గ్రంథము సత్యము : బైబిలు సత్యము కానిచో, అది పరలోకము గూర్చి చెప్పుచున్న సంగతులను మనము నమ్మ లేము.

4. దయ్యము దాని శక్తియు నిజము: పాపము లేనిచో మనకు పరలోకము అవసరము ఉండదు. ఏదేను వనమందు మనము పోగొట్టుకొన్న జీవవృక్ష ఫలమును బట్టి మనకు పరలోకము అవసరము.

5. పరిశుద్ధాత్ముడు సత్యము చెప్పెను : ఆయన దేవుని గురించి, మానవుని పాప లక్షణమును గురించి, రక్షణ మార్గము మరియు పరలోకమును గురించి సత్యమును చెప్పెను.

6. మానవుని స్వతంత్ర శక్తి : లోకమంతా రక్షింపబడునని బైబిలు బోధించుటలేదు. మంచి, చెడుగులు ఎన్నుకొనెడి స్వేచ్ఛ మనకు కలదు. అట్టిది లేకుండా మనము నశించినచో తప్పు దేవుని దగును.

7. సువార్త యొక్క శక్తి : మనము పరలోకములో ప్రవేశించి రక్షింపబడుటకు, మన శక్తి మనకు చాలదు. కాబట్టి సువార్త శక్తి అవసరము.

8. పరలోకము కానిచో నరకమున్నది : మంచి, చెడుగులు ఎన్నుకొను అవకాశము లేనిచో అందరు రక్షింపబడుదురు అను విషయమును బైబిలు బోధించుట లేదు.

## పరలోకము యొక్క వర్ణన
## ( A Description of Heaven )

పరలోకము యొక్క పరిమాణము, అందులో ఉండిన సామాగ్రి మున్నగు వాని యొక్క వివరణను యోహాను తగిన గుర్తులతో సూచించెను. పరలోక సౌందర్యమును మన పరిమిత జ్ఞానముతో ఊహించలేము. కాబట్టి మనము పరలోకమును అర్థము చేసికొనుటకు కొన్ని సంగతులను యోహాను గుర్తులతో ఉదహరించెను: వానిని బట్టి పరలోక సౌందర్యమును అర్థము చేసికొనుటకు అవకాశము కలిగెను. ప్రకటనలు 21, 22 అధ్యాయము లందు పరలోకము పండ్రెండు పునాదులు, ప్రశస్తమైన రాళ్ళతో పొదగబడిన పండ్రెండు గుమ్మములు గల పట్టణముగా అతడు చెప్పెను. ఆ పట్టణము అద్దమువలె మేలిమి బంగారముతో చేయబడెను. అందులో దేవాలయము, సూర్యుడు, చంద్రుడు లేరు. అక్కడ రాత్రి అనునది ఉండదు గనుక గుమ్మములు అసలు మూయబడవు. దేవుని సింహాసనము నుండి జీవ జలమగు పరిశుద్ధమైన నీరు ప్రవహించు చున్నది. వీధి మధ్యలో జీవ వృక్షము గలదు.

మేలిమి బంగారముతో నిర్మింపబడిన పట్టణము ఎంత విలువ ఉండునో నేనూహించలేను. ఏలయనగా అది కల్తీ కాని బంగారమైతే, మెత్తనిదై అధిక విలువ కలిగి ఉండును. బంగారము విలువ మనందరకు తెలియును. ఇట్టి బంగారముతో ఆ పట్టణమును పోల్చుట ద్వారా పరలోకము యొక్క విలువను మనము గ్రహించుకొనాలని యోహాను కోరుచున్నాడు. ఆ పట్టణము గూర్చిన సమస్తము బంగారము కంటె శ్రేష్ఠమైనది. పరలోకము నిజమైన బంగారముతో చేయబడునని నేను తలంచుదును. ఈ ఉపమాలంకారము నాకు తెలియని దానిని తెలిసిన దానితో పోల్చి వివరించుచున్నది. నరకము అగ్ని గుండమని మనకు చెప్పబడెను. దానిని బట్టి మండుచున్న ఏ పదార్థము కంటె నరకము మిక్కిలి భయంకరమైనదని మనము భావించుకొనవలెను. అట్లే పరలోకము కూడా బంగారు వీధులు గల ఏ పట్టణము కంటెను మిక్కిలి సౌందర్యమైనదని గమనింప గల్గుదుము. మన జ్ఞానము కేవలము పరిమితమైనది. "మీరింకను బలహీనులై యున్నారు" (1 కొరింథి 3 : 2) అని పౌలు వ్రాసెను. కావున సువార్తను గూర్చిన లోతైన విషయములను గాక తేలికవి మాత్రమే వ్రాయుచున్నావని అతడు చెప్పెను.

పరలోకము అనెడి స్థలము కొరకు ఎదురుచూచు

నట్లుగా చేయు ఒక వచనము ప్రకటనలు 21:4 నందు న్నది. "ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును. మరణము ఇక ఉండదు. దుఃఖమైనను, ఏడ్పయినను, వేదన యైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించి పోయెను." ఇట్టి హృదయ వేదనలను ఎదుర్కొనని వాడెవడు. అట్టి వానినుండి విడుదల పొందగోరని వాడెవడు ?

కన్నీటి బిందువు లోలుకు యీ భూమిపై మనము నివసించు చున్నాము. అనేక కారణముల వలన మనము దుఃఖపడుదుము, అయినను బాధ, బాధగానే మిగిలిపోవును. మరణము మన జ్ఞాతులకు, మిత్రులకును కల్గును. దీనిని నీవు, నేను కూడా పొందుదుమని ఎరుగుదుము. అయినను ఎవరును మరణచ్ఛాయ లోయగుండా వెళ్లుటకు ఇష్టపడరు. అనేకములైన విచారముల చేత జీవితము నింపబడినవి. అయితే అవన్నియు మటు మాయమై పోవునప్పటి దినము అద్భుతమైనది. అట్టి స్థలము పరలోకము, అది ఇంకను మహా అద్భుత మైనది. యథార్థముగా ఆలోచించని వాడు మాత్రమే అట్టి దానిని పోగొట్టు కొనును.

## పరలోకము మేలయినది

### ( Heaven is Better )

మానవుడు పరలోకము నకు ఎందుకు వెళ్ళగోరును ?

పరలోకములో ప్రవేశించుటకు క్రైస్తవ జీవితము మనలను స్వభావము, గుణము, ప్రవర్తన లందు సిద్ధము చేయును. ఆ అర్హతలు లేనివారు పరలోక పట్టణ మందు ప్రవేశింప అర్హులు కారు (Misfits). అక్కడ కోపముగు వారు ఉండరు, అసంతృప్తి గల వారు ఉండరు, అందరు సంతోషముగా నుందురు.

అయితే, అక్కడ ఒకడు ఏమి చూడ గోరును ? అక్కడ దేవుడు ఉండును, యేసు ఉండును. అన్ని కాలము లందును దేవునికి నమ్మకముగా ఉండిన ప్రజలును ఉందురు. అక్కడ ప్రేమ, సహవాసము, ఆరాధన మరియు సేవించుటయు ఉండును. ఇక్కడ భూలోకమందు గల సంఘములో పై వానిని నేను ఇష్టపడనిచో, అవి నిత్యము ఉండు పరలోకము లోనికి నేనేల వెళ్ళగోర వలెను? పరలోకము నకు సిద్ధపరచెడు దేవుని మార్గమను సంఘ మందు వానిని మనము నేర్చుకొని, ఎదిగి, అభివృద్ధి నొందుదుము.

పరలోకము శ్రేష్ఠమైన స్థలమని పౌలు చెప్పుచున్నాడు. "ఏలయనగా ఈ రెంటి మధ్యను ఇరుకున బడియున్నాను. నేను వెడలి పోయి క్రీస్తుతో కూడా నుండ వలెనని నాకు ఆశ యున్నది. అది నాకు మరి మేలు" (ఫిలిప్పి 1 : 23).

యేసును ముఖా ముఖిగా చూడ నపేక్షించు చున్నాము. ఆయన మనలను ప్రేమించెను, కాపాడెను. ఈ జీవితంలో

మనలను సంరక్షించెను. కావున పరలోకము మేలుగా ఉండును.

ఈ జీవితములో మనము పాపము చేయుదుము. అయితే పరలోకములో దేవాలయము లేదు (ప్రకటనలు 21 : 22). దేవాలయము పాపమును, బలిని సూచించుచున్నది. దేవాలయము వానికి విరుగుడు. పరలోక మందు పాపము లేదు. బలి అవసరము లేదు. క్రీస్తు రక్తము ఇక్కడ పాపమునకు విరుగుడు. అయితే అక్కడికి ఏ పాపమును ప్రవేశింపదు, కావున ఏ దేవాలము అవసరము లేదు. అక్కడ మేలయినది ఉండును.

మనము గుమ్మములగుండా పట్టణము లోనికి ప్రవేశించి, జీవ వృక్ష ఫలమును భుజించుదుము. మన కంటె ముందుగా వెళ్ళిన స్నేహితులతోను, ప్రియులతోను యేసును ముఖా ముఖిగా కలిసి కొందుము. మనము దేవుని యొక్క శక్తి, ప్రభావము లను కన్నులారా చూచి నప్పుడు అక్కడ సంపూర్ణ ఆనందము, సమాధానము పొందుదుము. లెక్కింపలేనన్ని స్తోత్రములను మనము దేవుని కర్పింప గలుగుదుము. పరదైసును తిరిగి పొందెను! పరదైసును తిరిగి పొందెను! పరదైసును తిరిగి పొందెను!

## చర్చించుటకు ప్రశ్నలు — అధ్యాయము 13

1. 1 థెస్స 5 : 9లో మన కొరకు దేవుడు దేనిని నియమించెను?
2. పరలోకము ఒక స్థలమని లేఖనముల నుండి చూపించ గలవా ?
3. మూడవ ఆకాశ మనగా నేమి ?
4. పరలోకమునకు ఎవరు వెళ్లుదురు ?
5. పరలోకము సూచించుచున్న ఎనిమిదింటిని పేర్కొని, చర్చించుము.
6. పరలోకము ఎట్లు మేలయినదో కొన్నింటిని పేర్కొనుము.
7. పరలోకమును నీవు వర్ణించ గలవా ?
8. క్రైస్తవ జీవితము మనలను పరలోకమునకు ఎట్లు సిద్ధము చేయును ?

—o—

5,000 Copies : Razan Electric Press, Kakinada.

1991